**తిరుమల,ఆగస్ట్ 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనమ్ తరువాత అంతటి పవిత్రమైన లడ్డూ ప్రసాదాలను మరింత నాణ్యతగా, రుచిగా తయారుచేసేందుకు కర్నాటక "నందిని" నెయ్యి వినియోగించాలని టిటిడి అధికారులు నిర్ణయించారు. దీంతో రానున్న ఏడునెలల కాలానికి లడ్డూప్రసాదాలకు అవసరమైన నెయ్యి సరఫరా టెండర్లను 2024-25కుగాను 350 టన్నుల నెయ్యి సరఫరా చేసేందుకు కర్నాటక మిల్క్‌ఫెడరేషన్ (కెఎంఎఫ్)తో టిటిడి ఒప్పందం కుదుర్చుకుంది. పైగా నాణ్యతతోకూడిన నెయ్యి కిలో 470రూపాయలు లెక్కన కొనుగోలు చేయనుంది. కెఎంఎఫ్‌తో గతంలోనూ టిటిడి ఎన్నోఏళ్ళుగా ఒప్పందం ఉన్నా నాణ్యతలేదనే ఆరోపణలపై గత టిటిడి ధర్మకర్తలమండలి, టిటిడి ఉన్నతాధికారి రద్దుచేసిన విషయం విదితమే. ఇప్పుడు మళ్ళీ భక్తుల నుండి అందిన ఫిర్యాదులతో నాణ్యతతో లడ్డూల తయారీకి నాణ్యత నెయ్యి వినియోగం తప్పనిసరి అని పోటుకార్మికులు తెలిపారు. దీంతో టిటిడి అధికారులు కెఎంఎఫ్‌తో టెండరు ఖరారుచేసి రెండు ట్యాంకర్ల నెయ్యిని బుధవారం రాత్రి తిరుమలకు చేరుకునేలా చూశారు. తిరుమలలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి నివేదించే నైవేద్యప్రసాదాల తయారీ, లడ్డూప్రసాదాల తయారీకి రోజుకు 10వేల కిలోల నెయ్యి టిటిడి వినియోగిస్తోంది. లడ్డూప్రసాదాలను భక్తులకు రుచిగా, నాణ్యతతో విక్రయించడానికి నందిని నెయ్యి శరణ్యమని భావించారు. ఇప్పటికే తిరుమలేశుని లడ్డూప్రసాదం నాణ్యతతో తయారీచేయడంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నతాధికారులు ఇఒ జె.శ్యామల రావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి కార్యాచరణ రూపొందించారు. ఇందుకు ప్రయోగాత్మకంగా నంబర్‌వన్ క్వాలిటీ ఉన్న నెయ్యి తెప్పించుకుని లడ్డూలు తయారుచేసి, వాటి నాణ్యత పరీక్షించారు. భక్తులకు విక్రయిస్తున్న లడ్డూల నాణ్యత తీసికట్టుగా తయారైందని, లడ్డూప్రసాదంలో జీడిపప్పు, ఎండుద్రాక్ష, కుంకుమపువ్వు మిశ్రమం అస్సలు కనిపించడం లేదని, చక్కెరశాతం ఎక్కువగా ఉందని అధికశాతంమంది భక్తులు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. దేవుని దర్శనం తరువాత అంతేప్రీతిపాత్రంగా తమతో బాటు పట్టుకెళ్ళే లడ్డూప్రసాదాల ధర ఒక్కో లడ్డూ 50 రూపాయలు వెచ్చిస్తున్నా రుచికరంగా, నాణ్యత లేకపోతోందనేది భక్తుల ఆరోపణలు.

30-8Pg6exHMNWJQE.qxd:30-8Pg6exHMNWJQE.qxd 1/1/02 6:43 AM Page 1



# సీఎం చంద్రబాబుకు కాణిపాకం బ్రహ్మోత్సవాల ఆహ్వానం

## - ముఖ్యమంత్రి చేతుల మీదుగా గోడపత్రికలు, బ్రోచర్ల ఆవిష్కరణ



చంద్రబాబునాయుడుకు స్వామివారి స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్, కమీషనర్ సత్యనారాయణ, ఇఒ వాణి

**కాణిపాకం, ఆగస్టు 29 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకసా ్వమివారి దేవస్థానంలో జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబునాయుడును ఆహ్వానిస్తూ గురువారం దేవస్థానం తరపున ఆహ్వానపత్రాలను అందజేశారు. దేవస్థానంలో సెప్టెంబర్ 7 నుండి 27 వరకు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు 21 రోజుల పాటు జరుగనున్నాయి. అమరావతిలోని సచివాలయంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, దేవాదాయశాఖ కమీషనర్ సత్యనారాయణ, కాణిపాకం ఆలయ ఈఓ కె.వాణిలు స్థానిక టీడీపీ నాయకులతో కలసి చంద్రబాబును కలసి బ్రహ్మోత్సవాలకు సీఎంను ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా బ్రహ్మోత్సవాల ప్రచారంలో భాగంగా దేవస్థానం ముద్రించిన గోడపత్రికలు, బ్రోచర్లను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం దేవస్థానం తరపున అర్చకులు, వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటాన్ని, శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచ్ మధుసూధన్‌రావు, ఐరాల మండల టీడీపీ అధ్యక్షుడు గిరధర్‌బాబు, నాయకులు హేమాద్రినాయుడు, నరసింహులునాయుడు, హరిబాబునాయుడు, తెల్లగుండ్లపల్లె మోహన్‌నాయుడులతో పాటు ఆలయ అర్చకులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

# జంపింగ్‌ల ఎఫెక్ట్.. జగన్ బ్రిటన్ పర్యటన రద్దు?

**ఒంగోలు, ప్రభాతవార్త:** వైసీపీ అధినేత జగన్ వచ్చే నెలలో తన కుమార్తె పుట్టిన రోజును పురస్కరించుకుని బ్రిటన్ పర్యటన పెట్టుకున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ పర్యటనను రద్దు చేసుకునే దిశగా ఆయన ఆలోచన చేస్తున్నారని సమాచారం. అనూహ్యంగా బుధ, గురువారాల్లో ఉరుములు లేని పిడుగులు పడినట్లుగా పార్టీ పరిస్థితి మారిపోయింది. నిన్నగాక మొన్న తనతో కలిసి నెల్లూరు జైలుకు వచ్చి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ పోతుల సునీత వంటి నమ్మకస్తురాలు అయిన నాయకురాలు పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన సంఘటన తెలిసిందే. ఎంతో నెత్తిన పెట్టుకుని అన్ని పదవులకు ఎంపిక చేసిన మోపిదేవి వెంకటరమణ కూడా గురువారం నాడు ఢిల్లీలో ఎంపీ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఇక రేపో మాపో తెలుగుదేశం తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. మరో వ్యక్తి తెలుగుదేశం నుంచి వైసీపీలో చేరిన రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్‌రావు కూడా మోపిదేవి బాటలో రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామ చేశారు. ఆయన ఏ పార్టీలో చేరేది స్పష్టత లేదు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇప్పుడు బ్రిటన్‌కు వెళ్తే పార్టీపై మరింత ప్రభావం పడే అవకాశం ఉంటుందని జగన్ మదిలో ఉన్నట్లు తెలిసింది. నిజానికి వచ్చే నెలలో 20 రోజుల పాటు ఆయన బ్రిటన్‌లో ఉండేందుకు సిద్ధమయ్యారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. సీబీఐ కోర్టు నుంచి అనుమతి కూడా లభించింది. కుమార్తెలతో కలిసి అక్కడ కొన్ని రోజులు ప్రశాంతంగా ఉండాలని నిర్ణయించుకున్న తరువాత అనూహ్యంగా చోటుచేసుకున్న పరిణామాలతో జగన్ ఒక్కసారిగా ఆలోచనలో పడ్డారు. అయితే జగన్‌కు ఇలాంటి పరిస్థితులు కొత్త కావని పలువురు విశ్లేషకులు అంటున్నారు. గతంలోనూ అనేక మంది నాయకులు వచ్చారు వెళ్లారు, కానీ ఇప్పుడు పార్టీ బలంగా ఉంది కాని ఇప్పుడు ప్రజల్లోనే పార్టీ బలంగా లేదు. ప్రత్యర్థి పార్టీలు చేస్తున్న ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో జగన్ ఇప్పుడు స్థానికంగా ఉండాల్సి ఉంది. అందుకే ఆయన బ్రిటన్ పర్యటనను రద్దు చేసుకునే దిశగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఏమి జరిగినా ఎదిరించాలంటే ఆయన ఇక్కడే ఉండటం మంచిదని కొందరు సీనియర్లు కూడా భావిస్తున్నారు. అవసరమైతే కొందరిని బుజ్జగించాలని కూడా భావిస్తున్నారు. నిజానికి ఇది మనస్తత్వానికి వ్యతిరేకం అయినా ఇప్పుడు తప్పనిసరి పరిస్థితి ఏర్పడిందని చెప్తున్నారు. మొత్తానికి పార్టీలో ఏర్పడిన కల్లోలం కారణంగా జగన్ విదేశీ పర్యటన క్యాన్సిల్ కావొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని మీడియా సంస్థల్లో రాజ్యసభ సభ్యులు 8 మంది పోతున్నారు పార్టీ వీడి అని ప్రచారం జోరందుకుంది. మోపిదేవి వెంట గొల్లా బాబురావు పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తుంది. గొల్ల పరిస్థితి కూడా సేమ్‌టూసేమ్‌గా ఉంది. ఇక్కడ పరిస్థితి ఏంటంటే వీరి వ్యవహార శైలి కళ్లముందు కనిపిస్తూనే ఉంది. అధిష్టానం ఎంత ప్రేమగా చూసినా వారు అక్కడ ఉండలేదు. మరి ఇలాంటి వారిని తీసుకుని చంద్రబాబు సాధించేది ఏమిటి. మోపిదేవిని జగన్ చూసుకున్నట్లుగా ఇంకెవ్వరూ చూడలేదు. మంత్రి పదవి ఇచ్చారు. ఓడిపోయినా ఎమ్మెల్సీని చేశారు. తరువాత రాజ్యసభకు పంపించారు. కేబినెట్ హోదా కల్పించారు. అయిన ఆయన పార్టీకి రామ్ రామ్ చెప్పేశారు. ఇక బీదా కూడా టీడీపీ నుంచి వచ్చాకా 2019లో ఆయనకు రాజ్యసభ సీటును ఆఫర్ చేశారు. వ్యాపారాలకు కూడా అనుమతి ఇచ్చారు. ఎక్కడా ఇబ్బంది పెట్టలేదు. గొల్ల బాబురావు అయితే మరీ విడ్డూరం. ఈ ఏడాది ఎన్నికల ముందు రాజ్యసభ సీటు తెచ్చుకుని తృటిలో బ్రతికిపోయారు. లేకపోయిఉంటే ఆయన కూడా పాయకరావుపేట నుంచి పోటీ చేసి ఓడిపోయేవారు. ఇంత చేసిన జగన్‌పై వారికి ఏ మాత్రం అభిమానం లేదు. మరి ఇలాంటి నాయకులను తీసుకుంటే చంద్రబాబుకు అవమానం కాదా. రేపు అవసరం తీరాకా చంద్రబాబును మాత్రం వారు ఉపేక్షిస్తారా అనేది ప్రశ్న. ఏది ఏమైనా ఈ విషయంలో ఆచితూచి అడుగులు వేయకపోతే చంద్రబాబుకు నష్టసంభవిస్తుందని పలువురు పరిశీలకులు అంటున్నారు.

# బిఎల్‌ఒ విధులు నిర్వహించిన విఆర్‌ఒలకు తక్షణమే గౌరవవేతనమివ్వాలి

**విజయవాడ, ఆగస్టు 29, ప్రభాత'వార్త' :** ఇంటింటికి తిరిగి ఓటర్‌లిస్టులు తయారు చేసిన రాష్ట్ర వ్యాప్తంగా బిఎల్‌ఓలుగా 34వేల 651 మంది విఆర్‌ఓలు, సచివాలయ సిబ్బంది కి గత నాలుగు సంవత్సరాలుగా చెల్లించాల్సిన గౌరవవేతనం ఇవ్వకపోడంతో తాము ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని వాటిని వెంటనే చెల్లించాలని ఏపి విఆర్‌వో అసోసియేషన్ అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని కోరారు. ఇప్పుడు మరలా కేంద్ర ఎన్నికల అదికారి స్పెషల్ క్యాంపింగ్ డేస్‌లో పాల్గొనాలని, డోర్‌టుడోర్ వెరిఫికేషన్ చెయ్యాలని ఆదేశాలిచ్చారన్నారు. కావున వెంటనే బిఎల్‌వో విధులు నిర్వర్తించాలంటే ముందుగా పాతబకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు.

# సమన్వయంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం

## - జిల్లాయంత్రాంగంతో టిటిడి అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,ఆగస్ట్ 29ప్రభాతవార ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి అక్టోబర్‌లో జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలను అన్ని విభాగాలు కలసి సమన్వయంతో విజయవంతం చేద్దామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కోరారు. బ్రహ్మోత్సవాల భద్రత, యాత్రికులకు సదుపాయాలు, వాహనాల పార్కింగ్ , పారిశుధ్యం తదితర అంశాలపై గురువారం సాయంత్రం తిరుమల అన్నమయ్య భవనంలో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్‌ఒ ఎస్.శ్రీధర్, అదనపు ఎస్పీ వెంకట్రావు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒలు భాస్కర్,లోకనాథం, విఎస్‌ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, అల్లం సురేంద్రతో కలసి సమీక్షించారు. గత బ్రహ్మోత్సవాల అనుభవాలు, తప్పిదాలను పునరాలోచన చేసి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలన్నారు.

తొమ్మిదిరోజులు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించుకుని సమన్వయంతో సేవలందించాలన్నారు.

# ఆచార్య సుధాకర్‌బాబుకు తెలుగు వెలుగు జాతీయ నంది పురస్కారం



**అనంతపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం విశ్రాంత రసాయన శాస్త్ర విభాగపు ఆచార్యులు, మాజీ కుల సచివులు, మాజీ పాలక మండలి సభ్యులు ఆచార్య సుధాకర్‌బాబుకు తెలుగు వెలుగు నంది జాతీయ పురస్కారం లభించింది. రసాయన శాస్త్ర బోధన, పరిశోధనలో దాదాపు 25 సంవత్సరాలు విస్తృత సేవలందించి, వివిధ స్థాయిల్లో జాతీయ స్థాయి అవార్డులు అందుకొని, సంగీత సాహిత్యవేత్తగా, గాయకుడిగా, సామాజిక సేవారంగానికి విశేష కృషి చేస్తూ, సాంస్కృతిక కళారంగ అభివృద్ధికి కృషి చేసి సేవలకు గుర్తింపుగా తెలుగు వెలుగు నంది జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మండలి లక్ష్మణబాబు ప్రకటించినట్లుగా ఆచార్య కె.సుధాకర్‌బాబు తెలియజేశారు. కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డులు, తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి పంతులు జయంతి, తెలుగు భాష దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 15వ తేదిన విజయవాడ బాలోత్సవ్ భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. వివిధ సాంస్కృతిక కళా రంగాల్లో గౌరవ సభ్యుడిగా సేవలందిస్తూ, రచయితగా, గాయకుడిగా, విద్యా రంగంతోపాటు సాహితీ సామాజిక సేవా రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు జాతీయ నంది పురస్కారం అందిస్తున్నట్లు తెలిపారు.

# క్రికెట్ అభిమానులకు అనంతలో ధనాధన్ విందు

## - 31న ఆర్డీటి స్పోర్ట్స్ సెంటర్‌లో పాస్‌ల జారీ

## - ఎసిఎ త్రిమెన్ కమిటీ మెంబర్ మాంచో ఫెర్రర్



**అనంతపురం క్లాక్‌టవర్,ఆగస్టు29,ప్రభాతవార్త:** దేశీయ క్రికెట్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ వచ్చే నెల 5 నుంచి 22వ తేది వరకు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) త్రీమెన్ కమిటీ మెంబర్ ఆర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంటో ఫెర్రర్ వెల్లడించారు. దులీప్ కమిటీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కె.ఎస్.సాబుద్దీన్, ఏడీసీఏ కార్యదర్శి కె.మదు ఆచారి, కమిటీ సభ్యులు పగడాల మల్లికార్జున, జోన్న జయప్రకాష్‌లతో కలసి గురువారం అనంతపురం స్పోర్ట్స్ విలేజ్‌లో మాంచో ఫెర్రర్ మీడియాతో మాట్లాడారు. అనంతపురంలో మొత్తం 5 మ్యాచ్‌లు నిర్వహిస్తున్న తెలిపారు. ఇందుకోసం చక చక ఏర్పాట్లు జరుగుతున్నాయి. అదేవిధంగా భారి భద్రత కల్పించే విశయమై పోలీసులు దృష్టి సారించారు. మ్యాచ్ తిలకించేందురు ప్రతి రోజు 4 వేల పాలస్‌లను జారి చేస్తామన్నారు. ఒక్కరికి ఒక్క పాసన మాత్రమే ఆస్తామన్నారు. మ్యాచ్ రోజు ఉదయం 8.30 గంటల నుండి 10.30 గంటల వరకు మాత్రమే పాస్లఉ ఉన్న వారిని పంపిస్తామన్నారు. అనంతపురం క్రికెట్ చరిత్రలో తొలిసారిగా దులీప్ ట్రోఫి క్రికెట్ టోర్నమెంట్‌ను స్టార్ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది. క్రికెట్ చూసేందుకు వచ్చే అభిమానుల వాహానాల కోసం ప్రత్యేకంగా పార్గింగ్‌ను ఏర్పాటుచేస్తున్నాము. క్యాంపస్‌లో స్నాక్స్ కౌంటర్ కూడా అందుబాటులో ఉంటుంది.

మ్యాచ్‌ల షెడ్యూల్ సెప్టంబర్ 5 నుంచి 8 వరకు (టీమ్ సి- టీమ్ డి) ఆర్డీటీ స్టేడియం-ఏ గ్రౌండ్ సెప్టంబర్ 12 నుంచి 15 వరకు (టీమ్ ఏ - టీమ్ డి) ఆర్డీటీ స్టేడియం-ఏ గ్రౌండ్ సెప్టంబర్ 12 నుంచి 15 వరకు (టీమ్ బి - టీమ్ సి) ఆర్డీటీ స్టేడియం-బీ గ్రౌండ్ సెప్టంబర్ 19 నుంచి 22 వరకు (టీమ్ ఏ - టీమ్ సి) ఆర్డీటీ స్టేడియం-ఏ గ్రౌండ్ సెప్టంబర్ 19 నుంచి 22 వరకు (టీమ్ బి - టీమ్ డీ) ఆర్డీటీ స్టేడియం-బీ గ్రౌండ్ టీమ్ ఏ : శుభమన్ గిల్,మయాంక్ ఆగర్వాల్,రియాన్ పరాగ్,ధ్రువ్ జురేల్,కేఎల్ రాహుల్,తిలక్ వర్మ,శివమ్ దూబే,తనుష్ కోట,కుల్దీప్ యాదవ్, ఆకాష్ దిప్,ప్రశిద్ద్ కృష్ణ,ఖలీల్ అహమ్మద్, అవేష్ ఖాన్,విద్వాద్ కావరప్ప,కుమారన కుశగ్రా,శాశ్వత్ రావత్ టీమ్ బీ : అభిమన్యూ ఈశ్వరన్,యశస్వి జైస్వాల్, సర్పరాజ్ ఖాన్,రిషబ్ పంత్,ముషీర్ ఖాన్,నితీష్ కుమార్‌రెడ్డి,వాసింగ్టన్ సుందర్, నవదీప్ సైనీ,యశ్.దయాల్,ముఖేష్ కుమార్, రాహుల్ చాహర్,సాయి కిషోర్,మెహిత్ అవస్తి,జగదీశన్ టీమ్ సీ : రుతురాజ్ గైక్వార్డ్,సాయి సుధర్శన్,రజత్ పతిదార్,అభిషేక్ పోరెల్,సుర్య కుమార్ యాదవ్,ఇంద్రజిత్,హృతిక్ షోకిన్,మానవ్ సుతార్,గౌరవ్ యాదవ్,వైశాక్ విజయ్ కుమార్,అన్షుల్ ఖాంబోజ్,హిమాన్స్ చౌహాన్,మయాంక్ మార్కెండే,ఆకాష్ సేన్‌గుప్తా, సందీప్ వారియర్‌పటేల్,అర్షదీప్ సింగ్,అదిత్య థాకరే,హర్షిత్ రాణా,తుషార్ దేవ్‌పాండే.



# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**ముద్దనూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:** తెలుగు భాష దినోత్సవం సంధర్భంగా తెలుగు తొలి శాసనం లభ్యమైన యర్రగుంట్ల మండలం కలమళ్ల గ్రామం నందు గురువారం నాడు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఉప రాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకటయ్యనాయుడు, జమ్మలమడుగు శాసన సభ్యులు ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అదితీ సింగ్, కమళాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పుత్త నరసింహారెడ్డిలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అసలు తెలుగు భాష దినోత్సవం ఎందుకు జరుపుకుంటున్నామంటే తెలుగు భాష పదంలోనే ఎంతో మాధుర్యం ఉంది కదా తేనెలొలుగు బాష మన తెలుగుభాష అమ్మదనం నిండిన కమ్మనైన భాష మన తెలుగు బాష ఆగస్టు 29వ తేదిన ఒక ప్రత్యేకత ఉంది. వ్యవహారిక బాష ఉద్యమకర్త అయిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారి పుట్టినరోజు ఈ రోజు గ్రాంధిక భాషలో ఉండే పాఠ్యాంశాలను వాడుక భాషలలోకి మార్చాలని ఎంతగానో కృషి చేసిన వారు గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారు. తెలుగు భాషకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయం ప్రతి విద్యార్థికి సులువైన పద్ధతిలో పాఠ్యాంశాలు ఉండాలని ఆలోచించి మన ఇంట్లో మాట్లాడే బాష బడిలో మాట్లాడే భాష వేరువేరుగా ఎందుకు ఉండాలి అని అనుకొని వాడుక భాషలోనే పాఠ్యాంశాలు ఉండాలి అని ఉద్యమం చేశాడు. ఈయన చేసిన కృషిని గుర్తించి ఈయన పుట్టినరోజు అనగా ఆగస్టు 29న తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకుంటారు. మనిషి పుట్టిన తర్వాత మొట్టమొదటగా భాష నేర్చుకునేది అమ్మ ఒడిలోనే అదే మన మాతృభాష ఈ సృష్టిలో 84లక్షల జీవరాశులు ఉన్నాయి, కానీ అందులో ఒక మానవునికి మాత్రమే తమ మనస్సులోని భావోద్వేగాలను బయట పెట్టడానికి భాష అని ఆయుధం తోడపడుతుంది. ఈ భాష ద్వారా బావాలను వ్యక్తపరిచగలం ఎన్ని భాషలు ఉన్నాయి. మన మాతృభాష యొక్క గొప్పదనం గురించి వేరే చెప్పనవసరం లేదు. మన తెలుగు భాషలోని పద్యాలు కవితలు, గేయాలు, చంధస్సు మొదలగునవి వాటికి అవే సాటి వాటికి లేవు పోటీ అందుకే అన్నారు శ్రీ కృష్ణదేవరాయలు దేశభాషలందు తెలుగు లెస్స అన్నారన్నారు.

# పుస్తక రచనల్లో వ్యావహారిక భాషా వినియోగం అధికంగా ఉండాలి

## - ఎన్టీఆర్ సాహిత్య,అంతర్జాల మండలి అధ్యక్షుడు టిడి జనార్దన్



తెలుగుభాషా దినోత్సవంలో ఎన్టీఆర్ సాహిత్య,అంతర్జాల మండలి అధ్యక్షుడు టిడీ జనార్దన్,నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ,గిడుగు వారసురాలు కాంతికృష్ణ,బిక్కికృష్ణ

**విజయవాడ, ఆగస్టు29, ప్రభాతవార్తప్రతినిధి:** పుస్తక రచనల్లో వ్యవహారిక భాషా వినియోగం అధికంగా ఉండాలని ఎన్టీఆర్ సాహిత్య, అంతర్జాల మండలి అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ నిర్ణయ నిర్వాహక సంస్థ సభ్యుడు తొండెపు దశరథ్ జనార్దన్ వ్యాఖ్యా నించారు. విజయవాడ ఠాగూర్ గ్రంథాలయ సమావేశ ప్రాంగణంలో నవ్యాంధ్ర రచయితల సంఘం,గిడుగు రామ్మూర్తి పంతులు సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో జనార్దన్ మాట్లాడుతూ ప్రజలు ఏ భాషనైతే నిత్యజీవితంలో వ్యవహారంలో వాడతామో, రచనల్లోను అదే భాష ఉండాలన్నారు. ఇందువలన ప్రతి విజ్ఞానంశం ప్రజలకు దగ్గరవుతుందన్నారు. అమరావతి తెలుగు అభ్యున్నతి దృష్ట్యా కళాభవన్,తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు జరుగాల్సి ఉందన్నారు. సీఎం చంద్రబాబు గతంలో మాదిరిగా తిరిగి కళారత్న,ఉగాది పురస్కారాలు అందించే దిశలో చర్యలు తీసుకుంటున్నారన్నారు. గతంలో కవులు, సాహితీవేత్తలను సత్కరించేందుకు చంద్రబాబు ఈ పురస్కారాలను అందించా రన్నారు. గత ప్రభుత్వం వీటిని నిర్వీర్యం చేసిందన్నారు. నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమికొండ సాంబశివరావు(కలిమిశ్రీ) మాట్లాడుతూ గిడుగు భాషా సంస్కర్తనే కాదు,సామాజిక విప్లవకారుడన్నారు. నవరులు, హరిజనులను విస్మృతులుగా చూస్తున్న తరుణంలో ఆయన ఆ వర్గాలకు చెందిన విద్యార్థులకు తన ఇంట ఆశ్రయం కల్పించి,అక్షరజ్ఞానం నేర్పారన్నారు. సవర భాషాభ్యున్నతికి కృషి చేసారు. బిక్కి కృష్ణ అధ్యక్షోపన్యాసంలో తెలుగు భాష సరళతను, స్వీయ ప్రతిభా ప్రజ్ఞను గురించి వివరించారు. జరిగిన

ఈ కార్యక్రమంలో రాజధాని ఫైల్స్ నిర్మాత కంఠంనేని రవిశంకర్, సాహితీవేత్త జల్లి విద్యాధరరావు,అధికార భాషా సంఘమ పూర్వపు సంచాలకుడు,ఉపాధ్యాయుడు కత్తివెంకటేశ్వర రావు, అభ్యుదయ రచయిత శ్రీనివాస్ గౌడ్,గిడుగు వారసురాలు కాంతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ రాష్ట్రాల మధ్య తిరిగే అరవై రైళ్లు డిసెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 29 ప్రభాతవార్త** రైల్వే శాఖ ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ రాష్ట్రాల/ప్రాంతాల మధ్య నడుపుతున్న అరవై ప్రత్యేక రైలు సర్వీసులను నవంబర్, డిసెంబర్ వరకు పొడిగించినట్లురైల్వే వర్గాలు తెలిపాయి. రానున్న గణేష్ చతుర్థి, దసరా, దీపావళి, చాట్ పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రజల సౌకర్యార్థం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుంచి తమిళనాడు, కేరళ,త్రిపుర, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, రాష్ట్రాల మధ్య ప్రస్తుతం తిరుగుతున్న అరవై ప్రత్యేక రైలు సర్వీసులను నవంబర్, డిసెంబర్ చివరి వరకు నడుపుతున్నట్లు తెలిపారు.

# పంచాయతీ ఎన్నికల ఓటరు జాబితాపై ఎస్ఇసి సమీక్ష

**విజయవాడ ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** పంచాయతీ ఎన్నికలకు ఓటరు జాబితా తయారీపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారధి జిల్లాల అధికారులతో సమావేశం నిర్వహించారు. సెప్టెంబరు 6 నాటకి ఓటరు జాబితా ముసాయిదా తయారు చేయాలని ఆదేశించారు. సెప్టెంబరు 21న తుది ఓటరు జాబితా ప్రచురించాలని సూచించారు. ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదుల స్వీకరణ కోసం గ్రీన్ మాడ్యుల్‌ను ఎస్ఈసీ ప్రారంభించారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డివిజన్ పంచాయతీ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# తెలుగుభాషను పరిరక్షించుకుందాం : రాష్ట్ర బిసి, ఇడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత, జౌళి మంత్రి ఎస్.సవిత



తెలుగుతల్లి,గిడుగువారి చిత్రపటాలకు నివాళిని అర్పిస్తున్న మంత్రి సవిత

**విజయవాడ ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** మాతృభాషతోనే మానవ జాతీ మనుగడ సాధ్యమవుతుందని, తెలుగు భాషను తెలుగు ప్రజలంతా ఐక్యంగా పరిరక్షించుకుందామని రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖా మాత్యులు ఎస్.సవిత పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తో కలిసి గురువారం తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి తెలుగుభాషాదినోత్సవం జరుపుకున్నారు. తెలుగు భాషోద్యమ నాయకుడు గిడుగు వెంకటరామ్మూర్తి జయంతి సంరద్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన గిడుగు వెంకట రామ్మూర్తి సేవలను గౌరవిస్తూ ఆయన జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుటున్నా మన్నారు. వీరేశలింగం పంతులుగారు, గురజాడ అప్పారావు గారుకూడా తెలుగు భాష అభివృద్ధికి విశేష కృషి చేశారు. దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయులు అంటే ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ గా తెలుగు భాషను ఐరోపా దేశీయులు కొనియాడుతుంటారన్నారు. ఎంతో విశిష్టత కలిగిన తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. భావ వ్యక్తీకరణ మాతృభాషతోనే సాధ్యమని, కష్టాన్ని, దుఃఖాన్ని ఆనందాన్ని అమ్మ భాషలోనే పంచుకుంటేనే తీవ్రత తెలుస్తుందన్నారు. తెలుగు భాష కనుమరుగైపోకుండా చూడాల్సిన బాద్యత ప్రతి తెలుగువాడిపైనా ఉందని, చెయ్యేతి జై కొట్టు తెలుగోడా గతమెంతో ఘనకీర్తి గలవోడా అని నివదించిన వేములపల్లి శ్రీకృష్ణ బాటలో నడుద్దామని మంత్రి పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హుండీ లెక్కింపుల్లో రూ.2కోట్ల 76లక్షలు

## - అమ్మవారికి హారతుల్లో ఆహ్లాదపరచిన తెలుగు పద్యాలు



తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి శ్రీసుధ దంపతులకు దుర్గమ్మవారి వేదాశీర్వచనమందిస్తున్న దృశ్యం



హుండీ లెక్కింపులు జరుపుతున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 29, ప్రభాత'వార్త' :** దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమర్పించుకున్న కానుకలను గురువారం డిప్యూటి ఇఒ లీలాకుమార్ సమక్షంలో లెక్కించగా రు.2,76,66,261లు నగదుతో పాటు బంగారం 523 గ్రాములు, వెండి 7కెజిల 30 గ్రాములు, విదేశీకరెన్సీ 327 అమెరికన్ డాలర్లు, 35 ఆస్ట్రేలియన్ డాలర్లు, 10 ఇంగ్లాండ్ పౌండ్లు, 5 కెనడా డాలర్లు, 2 కువైట్ దీనార్లు, 25 యూరోలు, 5 సౌదీ రియాల్స్, 10 సింగపూర్ డాలర్లు, 98 కతార్ రియాల్స్ లభించినట్లు ఇఒ తెలిపారు. కార్యక్రమంలో దేవదాయ శాఖాధికారులు, ఏఇఒలు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్, 1టౌన్ పోలీస్, అమ్మవారి సేవాదారులు పాల్గొన్నారు.

దుర్గమ్మవారికి జరుగుతున్న పంచహారతుల్లో భాగంగా గురువారం నుండి హారతులు నిర్వహిస్తుండగా జరిగే వేదస్వస్తితో పాటు జరుగుతున్న పురాణ శ్రవణంలో తెలుగు పద్యాలను వినిపించి భక్తులను ఆహ్లాదపరచారు. తెలుగు భక్తి వాగ్గేయకారులు అయిన పోతనామాత్యులవారు, నన్నయభారతం తదితర పద్యసంపుటిని ఇకపై పురాణశ్రవణంతో పాటు జరుగుతాయని ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి శ్రీసుధ దంపతులు దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే శాశ్వత అన్నదాన పథకానికి విజయవాడకు చెందిన ఎశ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యులతో కలిసి రు.1లక్ష విరాళాన్ని గురువారం అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

30-8pg5.qxd:30-8pg5.qxd 1/1/02 5:54 AM Page 1



# సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలను ముంచేస్తున్న వర్షాలు

## విశ్వామిత్రి నది పొంగడంతో వీధుల్లోకి వచ్చిన మొసళ్లు



**అమ్మదాబాద్, ఆగస్టు 29:** గుజరాత్‌లో ఉప్పొంగిన వరదలకు గాను ఇప్పటివరకూ 26 మంది ప్రాణాలు కోల్పోయారు. గడచిన మూడు రోజులుగా గుజరాత్‌లో సౌరాష్ట్ర, కచ్ జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లోకూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వరద పీడిత ప్రాంతాలనుంచి మూడురోజుల్లోను 18 వేలమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భారీ ఎత్తున ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు రాష్ట్రాన్ని ముంచెత్తుతున్నాయి. ట్రాక్టర్‌ట్రాలీ ఒకటి కొట్టుకుపోయిన సంఘటనలో ఏడుగురి మృతదేహాలు ఇప్పటికీ లభించలేదు. వడోదరలో కూడా భారీఎత్తున వర్షాలుకురిసి లోతట్టుప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. విశ్వామిత్రి నది గట్లు తెగిపోవడంతో నివాసిత ప్రాంతాలు, రోడ్లను ముంచెత్తింది. దీనితో వాహనాలు కూడా కొన్ని కొట్టుకునిపోయాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం రంగంలోకి దిగి సహాయక కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఒక్క వడోదర నుంచే ఐదువేల మందిని సురక్షితప్రాంతాలకు తరలించారు. సౌరాష్ట్ర ప్రాంతంలో దేవ్‌భూమి ద్వారక, జామ్‌నగర్, రాజ్‌కోట్, పోర్బందర్ జిల్లాలు 50 మిల్లీమీటర్లనుంచి 200 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసినట్లు వాతావరణశాఖ ప్రకటించింది. భనవాడ్ తాలూకాలో అత్యధిక వర్షపాతం అంటే 185 మిల్లీమీటర్లు కురిసిందని తేలింది. 120కిపైగా ఉన్న రిజర్వాయర్లు పూర్తిస్థాయి నీటిమట్టంతో నడుస్తున్నాయి. 24 నదులు ప్రమాదకరస్థాయినిమించి ప్రవహిస్తున్నాయి. ట్రాఫిక్, రైలు సర్వీసులకు తీవ్ర విఘాతం కలిగింది. గురువారంకూడా సౌరాష్ట్రప్రాంతంలో వర్షాలు కురిసాయి. సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లో మరింతగా వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా హెచ్చరికలుచేసింది. ప్రస్తుతం గుజరాత్‌కు 105శాతం సగటు వార్షికవర్షపాతం నమోదయింది. మరింతగా వర్షాలు కురిస్తే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే భారీ వర్షాలకు విశ్వామిత్రి నది పొంగిప్రవహిస్తుండటంతో నదిలో ఉన్న మొసళ్లు అన్నీ బయటకు వచ్చేసాయి. వడోదరలో పెద్దసంఖ్యలో మొసళ్లు రోడ్లపైకి రావడంతో స్థానికులు, ఆప్రాంత వాసులు భీతిల్లిపోయారు. స్థానికులు ఒక 15 అడుగులమొసలిని పట్టుకుని అటవీశాఖకు అప్పగిస్తే ఆమొసలిని తిరిగి నదిలో వదిలివేసారు. అకోటా స్టేడియం ప్రాంతంలో ఈ భారీ మొసలి రోడ్డుపైకి వచ్చింది. ఇదే ప్రాంతంలో ఒక మొసలి వీధి శునకాన్ని తన పళ్లబిగువున పట్టుకుని నీటిలో కదులుతుండటం కనిపించింది. విశ్వామిత్రి నది పొంగి ప్రవహించడమే ఇందుకు కారణమని చెపుతున్నారు.

## త్వరలో భారత్ మొత్తం దోజోయాత్ర! -రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** కాంగ్రెస్ నాయకుడు ఎంపి రాహుల్‌గాంధీ త్వరలోనే భారత్‌జోడో యాత్ర తరహాలో భారత్ డోజోయాత్రను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తన సోషల్‌మీడియా హ్యాండిల్ ఎక్స్ ఖాతాలో ఈ అంశాన్ని తెలియజేసారు. మార్షల్ ఆర్ట్స్‌కు స్కూలుగా ఈ డోజో యాత్ర పనిచేస్తుందని అన్నారు. గతంలో నిర్వహించిన భారత్ జోడో న్యాయ్ యాత్రలో కూడా జియు-జిట్సు అభ్యాసాలను చేసారు. జర్మనీ వ్యాయామ క్రీడను తన జోడోయాత్రలో తానుచేయడంతోపాటు ఔత్సాహికులతో కూడా చేయించారు. రెండునెలలపాటునిర్వహించిన భారత్‌జోడో న్యాయ్‌యాత్ర మణిపూర్‌నుంచి ముంబయి వరకూ సాగింది. భారత్ జోడో యాత్ర నిర్వహించిన ఏడాది తర్వాత భారత్‌జోడో న్యాయ్‌యాత్ర నిర్వహించారు. జోడో యాత్రను 2022 సెప్టెంబరునుంచి 2023 జనవరి వరకూ నిర్వహించారు. సోషల్‌మీడియా ఎక్స్ ఖాతాలో విడుదలచేసిన ఎనిమిది నిమిషాల విడియోలో చిన్నారులకు వివిధ మెళుకువలను నేర్పుతూ కనిపించారు. ఐయికిడోలో తనకు బ్లాక్ బెల్ట్‌రాగా జియు-జిట్సు క్రీడలో ఆయనకు బ్లూబెల్ట్ లభించినట్లు తేలింది. మెడిటేషన్‌కు అత్యంత వీలుగా ఉంటే జియు జిట్సు, ఐయికిడో కళను భావితరానికి చేరువచేసేందుకు కొన్నిమెళుకువలు వారికి అలవడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మీ అందరితో ఉన్న అనుభవాన్ని షేర్‌చేసుకోవాలనే డోజో యాత్రగురించి వివరించినట్లు రాహుల్ తెలిపారు. ఆయనవిడుదలచేసినవిడియోకు భారత్‌డోజో యాత్ర సత్వరమే వస్తోంది అన్న శీర్షికను జతచేసారు.

## పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు

### ముగ్గురు మహిళా నక్సల్స్ మృతదేహాలు లభ్యం

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా, కాంకేర్ సరిహద్దులోని మాద్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశమయ్యారన్న సమాచారంతో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, బీఎస్ఎఫ్ సంయుక్త బృందాలు యాంటీ నక్సల్ పెట్రోలింగ్ శోధనకు బయలుదేరగా గురువారం ఉదయం సుమారు 8 గంటల ప్రాంతంలో మావోయిస్టులు తారసపడడంతో బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయని నారాయణపూర్ జిల్లా ఎస్పీ ప్రభాత్‌కుమార్ నిర్ధారించారు. కాల్పుల అనంతరం సంఘటన స్థలంలో శోధించగా ముగ్గురు మహిళా నక్సలేట్ మృతదేహాలు లభ్యమయ్యాయని వెల్లడించారు. అదేవిధంగా పెద్ద ఎత్తున ఆయుధాలతో సహా నక్సల్స్‌కు సంబంధించిన సామాగ్రిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. సైనికులదరూ సురక్షితంగా ఉన్నారని, శోధన ఆపరేషన్ జరుగుతోందని, ప్రచారం పూర్తయిన తరువాత వివరణాత్మక సమాచారం విడుదల చేయబడుతుందని ఎస్పీ వెల్లడించారు.

# బంగ్లాదేశ్‌లో ఆర్థిక సంక్షోభం..

## ప్రపంచ బ్యాంకు సాయానికి వినతి



**ఢాకా, ఆగస్టు 29:** రిజర్వేషన్ల అంశం బంగ్లాదేశ్‌లో బీభత్సం సృష్టించింది. అల్లర్ల కారణంగా దేశానికి ఎంతో నష్టం జరిగింది. ప్రస్తుతం బంగ్లా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. తాత్కాలిక ప్రభుత్వం.. ఆర్థిక మద్దతు కోసం ప్రపంచ బ్యాంకు సాయం కోరినట్లు స్థానిక మీడియా కథనాలు ప్రచురించాయి. ఆర్థికవేత్త, నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. తమకు ఆర్థిక మద్దతు అందించాలని ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్, ఎడిబిలను సాయం కోరింది. 8 బిలియన్ డాలర్లను సమకూర్చాలని విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం ఈ దేశానికి 100 బిలియన్ డాలర్లకుపైగా విదేశీ అప్పు ఉంది. ఈ రుణాలు చెల్లించడానికి ఐఎంఎఫ్ నుంచి 300 బిలియన్ డాలర్లు, పునరావాస కార్యక్రమాలకు మరో 300 డాలర్లు కావాల్సి ఉంది.

ఈ నేపథ్యంలోనే తాత్కాలిక ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు ఐఎంఎఫ్ బృందం వచ్చే నెల ఢాకాకు వెళ్లనున్నట్లు సమాచారం. గతేడాది షేక్ హసీనా ప్రభుత్వం రుణ కార్యక్రమం కింద ఐఎంఎఫ్ నుంచి 4.7 బిలియన్ డాలర్లకు గాను ఇప్పటివరకు 2.3 బిలియన్ డాలర్లను పొందింది. ప్రస్తుతం బంగ్లాలో ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. ఆహార ఉత్పత్తుల ధరలు 14 శాతానికి పైగా పెరిగింది. 13 యేళ్లలో ఇదే అత్యధికం. ఇలాంటి పరిస్థితుల్లో బ్యాంకింగ్ రంగంలో ఒత్తిడిని అధిగమించేందుకు యూనస్ ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్‌ను సాయం కోరినట్లు తెలుస్తోంది.

కాగా.. రిజర్వేషన్లకు స్వస్తిపలికి ప్రతిభ ఉన్నవారికి పట్టం కట్టాలనే డిమాండ్.. షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూల్చేసింది. దీంతో ఆమె ప్రధాని పదవితోపాటు దేశాన్ని వీడారు. ఆ తర్వాత ఏర్పాటైన తాత్కాలిక ప్రభుత్వం పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా యత్నించింది. రాజకీయ అనిశ్చితితో తీవ్ర పరిణామాలు ఎదుర్కొన్న బంగ్లాదేశ్‌లో పరిస్థితులు సద్దు మణిగినట్లు ప్రభుత్వం తాజాగా వెల్లడించింది.

## తెలుగుభాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మోడీ

### తెలుగులోనే ట్వీట్ చేసిన ప్రధాని



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** భాషా జ్ఞాని గిడుగురామ్మూర్తి పంతులు జయంతిరోజున తెలుగుభాషా దినోత్సవం అమలవుతున్న సంగతి తెలిసిందే. గురువారం తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా ప్రధానిమోడీ శుభాకాంక్షలు తెలియజేసారు. తెలుగుభాషాభివృద్ధికి పాటుపడుతున్న అందరికీ, ముఖ్యంగా యువతకి నా ధన్యవాదాలు అంటూ మోడీ తెలుగులోనే ట్వీట్‌చేయడం విశేషం. తన సాహిత్యంతో తన సాంఘిక సంస్కరణా ధృక్పథంతో ఎన్నో తరాలపై చెరగని ముద్రవేసిన గిడుగు వెంకట రామ్మూర్తికి ఈరోజు నివాళులు అర్పిస్తున్నాను అంటూ మోడీ తన ట్వీట్‌లో వెల్లడించారు. నేడు విద్యార్థులతో జరిగిన ఒక విడియోకాన్ఫరెన్స్‌లో మోడీ ఆసక్తికర వ్యాఖ్యలుచేసారు. టోనీ అనే తెలుగు విద్యార్థితోమాట్లాడుతూ తనకు తెలుగు బాగా వచ్చునని చమత్కరించారు. టోనీ తెలుగులో మాట్లాడిన కొన్ని మాటలు విని చూడు నాకెంత బాగా అర్థం అయిందో అంటూ నవ్వేసారు.

## హర్యానా మాజీ సిఎం ఆస్తులు జప్తుచేసిన ఇడి

**చండీగఢ్, ఆగస్టు 29:** హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపేంద్రసింగ్ హుడాకేసు విషయంలో ఇడి కీలక చర్యలు తీసుకుంది. ఎంజిఎఫ్ డెవలెప్‌మెంట్ లిమిటెడ్‌తోసహా హుడా ఎమ్మార్ ఇతర నిందితులపై మనీలాండరింగ్‌కేసులో రూ.834 కోట్ల విలువైన ఆస్తులను దర్యాప్తు సంస్థ అటాచ్‌చేసింది. ఈ ఆస్తులు గురుగ్రామ్ ఢిల్లీలోని 20 గ్రామాల్లో ఉన్నాయి. ఎమ్మార్ ఎంజిఎఫ్, హుడా, డైరెక్టర్ డిటిసిపి త్రిలోక్‌చంద్ గుప్తాతో కలిసి చౌకధరలకు భూమిని లాక్కున్నారనే ఆరోపణలున్నాయి. దీనితోప్రజలకే కాకుండా ప్రభుత్వానికి కూడా నష్టం వాటిల్లిందని అధికారులు చెపుతున్నారు. సిబిఐ నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి దర్యాప్తుచేస్తోంది. ఈ ఎఫ్ఐఆర్‌లో అప్పటి హర్యానా సిఎం భూపేంద్రసింగ్ హుడా అప్పటి డిటిసిపి డైరెక్టర్‌త్రిలోక్‌చంద్ గుప్తా ఎంఎస్ ఎమ్మార్‌ఎంజిఎఫ్ ల్యాండ్ లిమిటెడ్, 14 వలసదారుల కంపెనీలపై చర్యలుచేపట్టారు. ఎమ్మార్ ఇండియాకు చెందిన 501.13 కోట్లు, ఎంజిఎఫ్ డెవలప్‌మెంట్స్ లిమిటెడ్‌కు చెందిన 332.69 కోట్ల విలువైన 401.654 ఎకరాల్లో విస్తరించిన స్థిరాస్తులను ఈడీ జప్తుచేసింది. ఈ ఆస్తులు హర్యానా, ఢిల్లీలోని 20 గ్రామాల్లో ఉన్నాయి.

## బిజెపిచీఫ్ నడ్డాను కలిసిన ఎంపి కంగనా రనౌత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** రైతుల నిరసన ప్రదర్శనలపై వివాదాస్పద వ్యాఖ్యలుచేసి హైకమాండ్ మందలింపులకు గురయిన బాలివుడ్‌నటి ఎంపి కంగనా రనౌత్ పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డాను ఆయన నివాసంలో కలిసారు. ఈవారంలో రైతులపట్లచేసిన వ్యాఖ్యలపై తీవ్ర నిరసనలు వ్యక్తం అయిన తర్వాత కంగనా రెండోసారి బిజెపి అధ్యక్షుడిని కలిసారు. రైతులు వివాదాస్పద మూడు రైతు చట్టాలను రద్దుచేయాలని, కనీస మద్దతుధరకు చట్టబద్ధత కల్పించాలంటూ రైతులు సుదీర్ఘకాలంగా ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. రైతు అందోళనలు బంగ్లాదేశ్ తరహా అందోళనను తలపిస్తున్నాయని, అయితే దేశంలో పటిష్టమైన నాయకత్వం ఉందని కంగనా వ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల్లో చైనా, అమెరికాల కుట్ర కూడా ఉండి ఉంటుందని చేసిన వ్యాఖ్యలపై విపక్షాల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తం అయ్యాయి.

పార్టీపరంగా బిజెపి వెంటనే స్పందించింది. పార్టీకి సంబంధంలేదని ఆమె వ్యక్తిగత వ్యాఖ్యలని, పార్టీకి ఆమె వైఖరికి ఎలాంటిసంబంధం లేదని వివరించింది. అంతేకాకుండా ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయవద్దంటూ పార్టీ హైకమాండ్ ఆమెను సున్నితంగా మందలించింది. బిజెపి ముందునుంచి సబ్‌కాసాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్,సబ్‌కా ప్రయాస్, సామాజిక సామరస్యం కూడా పాటిస్తుందని ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలకుతావులేదని వ్యాఖ్యానించింది.

# వెస్ట్‌బ్యాంక్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

## 9 మంది పాలస్తీనియన్ల మృతి



**జెరూసలెం, ఆగస్టు 29:** ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌పై ఇజ్రాయెల్ భారీ స్థాయిలో విరుచుకుపడింది. జెనిన్ సహా పలు నగరాల్లో సోదాలు నిర్వహించింది. డ్రోన్లు, ప్రత్యేక దళాలతో ఉగ్రవాదుల కోసం జల్లెడ పట్టింది. బుల్‌డోజర్లను రంగంలోకి దించింది. ఈ సందర్భంగా జరిగిన కాల్పుల్లో తొమ్మిది మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. అక్టోబరు 7న హమాస్ చేసిన దాడి తర్వాత గాజాపైనే కాదు వెస్ట్‌బ్యాంక్‌లోని పలు నగరాలపై తరచుగా ఇజ్రాయెల్ దాడులు చేస్తూనే ఉంది.

తుల్కరెమ్ నగరంలోపాటు, అల్ ఫరా శరణార్థి శిబిరాన్ని కూడా ఇజ్రాయెల్ దళాలు లక్ష్యంగా చేసుకున్నాయి. హమాస్, పాలస్తీనా, ఇస్లామిక్ జిహాదీ సంస్థలకు చెందిన మిలిటెంట్లు కూడా కాల్పులు జరిపారు. అల్ ఫరా శరణార్థి శిబిరానికి వెళ్లే రహదారులన్నింటిని ఇజ్రాయెల్ దిగ్బంధించింది. గత 20 ఏళ్లలో వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయెల్ చేపట్టిన అతి పెద్ద ఆపరేషన్ ఇదేనని రక్షణ రంగ విశ్లేషకులు పేర్కొంటున్నారు. గాజాలోని ఉగ్రవాద మౌలిక వసతులను నాశనం చేస్తున్న తరహాలోనే వెస్ట్‌బ్యాంక్‌లోను దాడులు చేయాల్సిన అవసరం ఉందని ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కాంట్జ్ పేర్కొన్నారు. గత 10 నెలలుగా ఇజ్రాయెల్ దాడుల్లో వెస్ట్‌బ్యాంక్‌లో 652 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. మరోవైపు ఇజ్రాయెల్, హెచ్‌బొల్లా మధ్య జరుగుతున్న దాడులు, ప్రతిదాడులపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని 15 దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. ఇరు పక్షాలు సంయమనం పాటించాలని కోరాయి. ఉద్రిక్తతలు పెరిగితే సంఘర్షణ విస్తృతమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించాయి.

## భారత్‌కు రెండో అణుజలాంతర్గామి సిద్ధం

### పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతోనే ఐఎన్ఎస్ అరిఘాత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** దేశ నావికాదళంలోకి మరో కొత్త నౌక వచ్చిచేరింది. అణుసంపత్తిని మెండుగా కలిగి ఉన్న ఐఎన్ఎస్ అరిఘాత్ నౌక తాజాగా పరీక్షల అనంతరం వాడుకలోనికి తెచ్చేందుకు సముద్రజలాల్లోకి వదిలారు. విశాఖపట్టణంలోని షిప్ బిల్డింగ్ సెంటర్ రూపొందించిన ఈ అరిఘాత్ జలాంతర్గామి గంటకు 44 కిలోమీటర్లవేగంతో ప్రయాణిస్తుంది. అలాగే గంటకు 2228 కిలోమీటర్ల వేగంతో జలాల అంతర్భాగంలోకి వెళ్లిపోతుందని నేవీ అధికారులు ప్రకటించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, భారతీయ వ్యూహాత్మక కమాండ్ వైస్ అడ్మిరల్ సూరజ్ బెర్రి, చీఫ్ ఆఫ్‌నేవల్ స్టాఫ్ దినేశ్ త్రిపాఠిలు ఇతర డిఆర్‌డిఒ అధికారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. శత్రువులను నిర్మూలించే శక్తిగా అరిహాంత్‌ను సంస్కృతంలో భావిస్తారు. అన్నివర్గాలనుంచి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే మొదటి అణుజలాంతర్గామికి అరిహాంత్ అని పేరుపెట్టారు. ఇపుడు అరిహాంత్‌కు అప్‌గ్రేడెడ్ వెర్షన్‌గా ఐఎన్ఎస్ అరిఘాత్‌ను వైజాగ్‌లోని షిప్‌బిల్డింగ్‌సెంటర్ నిర్మించింది. కొత్త అణు జలాంతర్గామి 83 మెగావాట్ల ఒత్తిడితోకూడిన జల రియాక్టర్ల సాయంతో పనిచేస్తుంది. ఎక్కువ కాలం సముద్రం అడుగున నిలిచి ఉండే సామర్థ్యంతో ఉంటుంది. దీర్ఘకాలిక రక్షణరంగ ప్రయోజనాల నిమిత్తం ఐఎన్ఎస్ అరిఘాత్‌ను రూపొందించినట్లురక్షణ శాఖ ఒక ప్రకటనను విడుదలచేసింది.

## బెంగాల్‌లో బిజెపి అరాచకం

### ఆర్జేడి నేత తేజస్వియాదవ్

**పాట్నా, ఆగస్టు 29:** పశ్చిమబెంగాల్‌లో బిజెపి అరాచకం సృష్టిస్తోందని బీహార్‌లో విపక్ష ఆర్జేడి నేత తేజస్వియాదవ్ ఆరోపించారు. బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ప్రకటనపై తేజస్వి గురువారం స్పందించారు. మార్కెట్లలో దుకాణాలను కాషాయ శ్రేణులు లూటీచేస్తున్నారని ఆరోపించారు. శాంతియువత వాతావరణాన్ని భగ్నంచేయాలని బిజెపి కోరుతోందని మండిపడ్డారు. వారు ప్రజలను నిరంతరం రెచ్చగొడుతూ అలజడులకు ప్రేరేపిస్తున్నారని దుయ్యబట్టారు. ఇక లైంగిక దాడుల పరంగాచూస్తే యూపి సహా బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే అధికంగా వెలుగు చూస్తున్నట్లు తెలిపారు.

బీహార్‌లోను లైంగిక దాడుల ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయనిఅన్నారు. వీటిపై వారు ఎందుకు మౌనంగా ఉంటున్నారని తేజస్వియాదవ్ నిలదీసారు. బిజెపి ప్రతిచోటా భయానక వాతావరణం సృష్టించాలని కోరుకున్నా అలాచేయడంలో ఆపార్టీ ఎప్పుడూ ఫలప్రదం కాలేదని అన్నారు. కాగా కోల్‌కత్తాలోని రాధాగోవింద్‌కర్ వైద్య కళాశాల ఆసుపత్రిలోట్రైనీ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా పెనుదుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ బిజెపి ఇచ్చిన బెంగాల్ బంద్ హింసాత్మకంగా మారింది.

# జపాన్‌లో జనాభాకు టోక్యోనే అడ్డంకి

## పల్లెకు వెళ్లి పెళ్లి చేసుకుంటేనే ప్రభుత్వ సాయం!

**టోక్యో, ఆగస్టు 29:** జపాన్‌లో వేగంగా తగ్గిపోతున్న జనాభా సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం వినూత్న పథకాన్ని సిద్ధం చేసింది. టోక్యోలోని ఒంటరి యువతులు పల్లెటూళ్లకు వెళ్లి పెళ్లి చేసుకుంటే ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించింది. 2025 ఆర్థిక సంవత్సరం నుంచి ఈ నిర్ణయాన్ని అమలుచేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక మహిళ టోక్యో నుంచి గ్రామీణప్రాంతాలకు వెళ్లి పెళ్లి సంబంధాలను చూసుకోవడానికి అవసరమైన ఖర్చులను ప్రభుత్వం భరించనుంది. అదే ఆ మహిళలు పూర్తిగా గ్రామీణ ప్రాంతాలకే తమ మకాం మారిస్తే మరింత నగదును సాయం రూపంలో అందించాలని నిర్ణయించింది. ఇటీవల కాలంలో గ్రేటర్ టోక్యోకు భారీ సంఖ్యలో యువతులు విద్యా, ఉద్యోగాలు, ఇతర ఉపాధి అవకాశాల కోసం వలస వచ్చినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

వీరి సంఖ్య పురుషులతో పోలిస్తే అధికంగా ఉంది. సదరుమహిళలు తిరిగి తమ ప్రాంతాలకు వెళ్లకుండా టోక్యోలోనే స్థిరపడుతున్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీ, పురుష నిష్పత్తి గణనీయంగా పడిపోయింది. జపాన్‌లోని మొత్తం 47 ప్రిఫెక్చర్స్‌లో టోక్యోను మినహాయిస్తే 46 చోట్ల 15,49 ఏళ్ల మధ్య మహిళల సంఖ్య 91 లక్షలు. అదే ప్రాంతాల్లో పురుషుల సంఖ్య 1.11 కోట్లుగా ఉంది. కొన్ని ప్రిఫెక్చర్స్‌లో స్త్రీ పురుషుల సంఖ్య మధ్య తేడా 2:30 శాతాన్ని మించిపోయింది. జపాన్‌లో తగ్గిపోతున్న జనాభా సంఖ్యను అడ్డు కోవడానికి గ్రామీణ ప్రాంతాల్లో స్థిరపడాలనే యువతులను ప్రోత్సహించడం ప్రధాన కర్తవ్యంగా భావిస్తోంది. ప్రస్తుతం జపాన్‌లో అతి తక్కువగా 7,27,277 జననాలు మాత్రమే నమోదయ్యాయి. ప్రస్తుత జనాభా సంఖ్య కొనసాగాలంటే ఇది 2.1గా ఉండాల్సిన అవసరం ఉంది.

# జీతాలు వద్దనుకున్న సిఎం, మంత్రులు..



**సిమ్లా,ఆగస్టు29:** ప్రకృతి విపత్తుతో అల్లకల్లోలమైన రాష్ట్రానికి అండగా నిలిచేందుకు సిఎం, మంత్రులు కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు నెలల పాటు జీతభత్యాలు తీసుకోకూడదని నిర్ణయించుకున్నారు. అందులో చీఫ్ పార్లమెంటరీ సెక్రటరీలు, ఇతర ఉన్నతాధికారులు భాగం కానున్నారు. ఈ ప్రకటన చేసింది హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు. గురువారం అసెంబ్లీలో ఈ మేరకు ఆయన ప్రకటన చేశారు. అధికార, విపక్ష ఎమ్మెల్యేలు కూడా ఈ దిశగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. హిమాచల్‌ప్రదేశ్ భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడడటంతో అల్లకల్లోలమైంది. ఆగస్టు నెలలో కులు, మండి, శిమ్లా జిల్లాల్లో కురిసన వర్షాల కారణంగా సంభవించిన వరదల్లో సుమారు 30 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురి ఆచూకీ గల్లతయింది. జూన్ 27 నుంచి ఆగస్టు 9 మధ్యలో 100 మంది మృతి చెందారు. బ్రిడ్జ్‌లు, రోడ్లు, పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి. దాంతో రోజువారీ కార్యకపలాపాలతో పాటు పర్యాటకంపై ప్రభావం పడింది. గత ఆగస్టులో కూడా హిమాచల్‌ప్రదేశ్‌కు ఇదే పరిస్థితి ఎదురైంది. రూ.10 వేల కోట్ల ఆస్తినష్టం సంభవించిందని అప్పట్లో సిఎం వెల్లడించారు. ఈ విలయంతో ఉక్కిరిబిక్కిరి అయిన రాష్ట్రానికి గత ఏడాది, ఈసారి కేంద్రం ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. విపత్తు అనంతరం పునర్నిర్మాణంకింత రూ.9వేలు కోట్లు అవసరమవుతాయని ఈ రోజు అసెంబ్లీలో సుఖు వెల్లడించారు. కేంద్రం ఇంకా నిధులు విడుదల చేయలేదని చెప్పారు. 68 సభ్యుల అసెంబ్లీలో కాంగ్రెస్ 40, బిజెపికి 28 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.

## ఎమ్మెల్యే ఇంటిముందే పార్టీ కార్యకర్త ఆత్మాహుతియత్నం



**చెన్నై, ఆగస్టు 29:** తమిళనాడులోని డిఎంకె కార్యకర్త ఒకరు మదురై ఎమ్మెల్యే జి తలపతి ఇంటివద్ద సజీవదహనానికి పాల్పడ్డాడు. తీవ్రంగా కాలిన గాయాలతో ఆసుపత్రిలో చేరాడు. గణేశన్ అనే వ్యక్తి సుదీర్ఘకాలంపాటు పార్టీకి సేవలు అందిస్తున్నాడు. గురువారం హటాత్తుగా పార్టీ డిఎంకె ఎమ్మెల్యే ఇంటివద్దకు ఉదయం ఎనిమిది గంటల సమయంలో వచ్చి తనకుతానుగా సజీవదహనానికి ప్రయత్నించాడు. అంతేకాకఉండా తళపతికి వ్యతిరేకంగా నినాదాలు కూడాచేసాడు.

పలువురు జోక్యంచేసకునే ముందే తనకుతానుగా కాల్చుకుని చనిపోవాలని ప్రయత్నించాడు. వెంటనే ఆతడిని తిరుపరకుంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఐసియులో చేరి చికిత్సపొందుతున్నాడు. పార్టీలో తన హోదాను తగ్గించడంలో ఎమ్మెల్యే గణేశన్ పాత్ర ఎంతో ఉందని అందువల్లనే ఆత్మాహుతికి పాల్పడినట్లు చెపుతున్నారు. పోలీసులు ఈ సంఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తును ప్రారంభించారు.

## ఘనంగా మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి



విశాఖపట్నం, ప్రభాతవార్త

సుప్రసిద్ధ భారతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ప్రారంభించిన కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్, విశాఖ పశ్చిమ శాసనసభ్యులు పిజివిఆర్ నాయుడు ఉన్నారు.

## సర్కులర్ ఎకానమీ పాలసీ టు ఇంప్లిమెంటేషన్ జాతీయ వర్క్‌షాప్ ప్రారంభం



విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

సర్కులర్ ఎకానమీ పాలసీ టు ఇంప్లిమెంటేషన్ పేరుతో స్థానిక నోవోటెల్‌లో జాతీయ స్థాయి వర్క్‌షాప్ గురువారం ప్రారంభమయ్యింది. వర్క్‌షాప్‌లో వివిధ రంగాల నిపుణులు సంస్థల ప్రతినిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికా రులు భాగస్వామ్యం అయ్యారు. మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ కార్యదర్శి లీనా నందన్, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ అదనపు కార్యదర్శి నరేష్ పాల్ గంగ్వార్, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (పర్యావరణం అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ) అనంత రాము, జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

## త్వరలో విశాఖపట్నం, విజయవాడలో మెట్రోలు



విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

ఏపీలో విశాఖ, విజయవాడలలో మెట్రో ప్రాజెక్టులు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తెలిపారు. విజయవాడ మెట్రో ఫేజ్-1, రెండు ఫేజ్‌లలో 11వేల కోట్లు అవసరం అని చెప్పారు. విశాఖ మెట్రో ఫేజ్-1 కొమ్మాది జంక్షన్ నుంచి స్టీల్‌ప్లాంట్ వరకు ఫేజ్-2 కొమ్మాది జంక్షన్ నుంచి భోగా పురం, విమానాశ్రయం వరకు ఉంటాయని ఇందుకోసం ఆయన రూ.17,100కోట్లు అవసరం అని వివరించారు.

## ప్రజాకోర్టులో తీర్పువచ్చింది.. ఇక విశాఖ కోర్టులోనే తీర్పు రావాలి

7వ పేజీ తరువాయి..

లీగల్ నోటీసులు పంపించడం జరిగింది. బిల్డులు జనరేట్ అయిన 26రోజుల్లో నేను ఒక్క రోజు విశాఖలో ఉన్నానని స్పష్టంగా చెప్పడం జరిగింది. ప్రీ మేగజైన్ తన తప్పును కథనంపై రిజాయిండర్ వేశారు. క్షమించమని కోరారు. విశాఖ దినపత్రిక మాత్రం ఒప్పుకోలేదు. దీంతో రూ.75లక్షలకు ఆ పత్రికపై పరువునష్టం దావా వేశాను. టీడీపీ అధికారం కొత్త కాదు ప్రజాధనం దుర్వినియోగం చేయవద్దని మా నాయకుడు చంద్ర బాబునాయుడు పదే పదే చెబుతారు అని అన్నారు.

**విశాఖ కోర్టుకు నా సొంత ఖర్చులతోనే వచ్చాను**

గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు కూడా నా సొంత వాహనాలనే వినియోగించాను. వాటర్ బీ ఖర్చుకు కూడా నేను డబ్బులు చెల్లించాను. ఇప్పుడు మంత్రి అయిన తర్వాత ఈ రోజు నా సొంత వాహనంలోనే వచ్చాను. డీజిల్ ఖర్చు కూడా నా జేబు నుంచే పెట్టుకున్నాను విమానానికి కూడా నా సొంత డబ్బులే ఖర్చు పెట్టాను. ఒక కప్పు కాఫీ తాగను ఒక బాటిల్ నీళ్ళు కూడా ప్రభుత్వం నుంచి ఏనాడూ తీసుకోలేదు. నా తల్లిదండ్రులు నాకు నేర్పిన విలువలు అవి. బుధవారం రాత్రి కూడా విశాఖ పార్టీ కార్యాలయంలో నా సొంత బస్సులోనే నిద్రించాను జగన్‌రెడ్డి మాదిరిగా ఫైవ్ స్టార్ హోటళ్లు మేం వినియోగించం నిర్ణయించుకున్నాం ఇప్పుడు కూడా ప్రము ఖ దినపత్రిక తరపున వచ్చిన న్యాయవాదులు వాదనలు వినిపించడం చాలా బాధాకరం చిన్నబాబు చిరుతిండి రూ.25లక్షలంటూ కథనంలో నా పేరు ప్రస్తావించారు. సొంత బాబాయిని జగనే లేపేసి నారా సుర రక్తచరిత్ర అంటూ సాక్షి పత్రికలో అసత్య కథనం ప్రచురించారు. దీనికి ఫుల్ స్టాప్ పడాలనే డిఫమేషన్ సూట్ వేశాను.

**జగన్‌రెడ్డి లాగా నాకు ప్రజాధనం లూటీ చేయడం రాదు..**

జగన్‌రెడ్డిలాగా నాకు ప్రజాధనం లూటీ చేయడం రాదు దాదాపు రూ.700కోట్లు ఖర్చు పెట్టి రుషికొండలో విలాసవంతమైన ప్యాలెస్ పెట్టారు. సర్వే రాళ్ళపై జగన్మోహనరెడ్డి బొమ్మ కోసం సుమారు రూ.900కోట్లు దుర్వి నియోగం చేశారు. ఆడుదాంఆంధ్ర ప్రజాధనాన్ని లూటీ చేశారు. ఖర్చు నాకు నేను ఎప్పుడూ ఆ విధంగా చేయలేదని పార్టీత చేయదు. క్రమశిక్షణతో మేం మొదటి నుంచి పనిచేస్తున్నాం ప్రజల కోసం కష్టపడతాం అని అన్నారు.

**వైకాపా రాసలీలల్లో అధికారులు కూడా భాగస్వాములు అయ్యారు..**

చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులను వదిలిపెట్టను అని నేను స్పష్టంగా చెప్పా వైసీపీలో జరుగుతున్న రాస లీలల్లో అధికారులు కూడా ఇన్ వాల్వ్ అయ్యారని కథనాలు వచ్చాయి. వాటిపై ఎంక్వైరీ చేయాలి కదా రెడ్ బుక్ చూసి ఎందుకు భయపడుతున్నారు. నన్ను అడ్డుకునేందుకు గతంలో జీవో నెం.1 తీసుకువచ్చారు. మడిచి పెట్టుకోవాలని ఆనాడే చెప్పా, ఇవాళ రాష్ట్రంలో జగన్‌రెడ్డి స్వేచ్ఛగా తిరుగుతున్నారు. విశాఖ రుషికొండ ప్యాలెస్ ను ఏవిధంగా వినియోగించుకోవాలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం

**సంస్కరణలు ఏం తీసుకువచ్చినా పద్ధతి ప్రకారం చేస్తాం..**

గత ప్రభుత్వం నాడు నేడు పేరుతో రూ9వేల కోట్లు ఖర్చు చేశారు. పది లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గారు ఇదంతా జగన్‌రెడ్డి అసమర్థత వల్లే విద్యావ్యస్థను ప్రక్షళన చేస్తాం ఐదేళ్లలో ఏం చేస్తామో ప్రజలముందు పెడతాం పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మదింపు మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిసారిం చాం మన బడి మన భవిష్యత్ కార్యక్రమాన్ని కొనసాగిస్తాం... సీబీఎస్ఈ విధానంపై గత ప్రభుత్వం ఎలాంటి కసరత్తు చేయకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు.

**విశాఖను ఏఐ కేపిటల్‌గా తీర్చిదిద్దుతాం..**

చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచిపారిశ్రామిక వేత్తలు తరలివస్తున్నారు. పలువురు ఐటీ పారిశ్రామిక వేత్తలు నన్ను కలిశారు. పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. 2019లో ఆదానీతో ఒప్పందం కుదురు ్చకుని సోలార్ ఎనర్జీ, డేటా సెంటర్ తీసుకురావడం జరిగింది. ఆరోజు ఎగతాళి చేశారు. ఇవాళ మహారాష్ట్రాకు తెలంగాణకు తరలివెళ్లాయి. మళ్లీ చర్చించారు. విశాఖను ఏఐ కేపిటల్ గా తీర్చిదిద్దుతాం విశాఖలోనే కాకుండా రా ష్ట్రవ్యాప్తంగా జరిగిన భూఅక్రమాలపై విచారణ పూర్తిచేసి నివేదిక ను తదుపరి కేబినెట్ లో పెట్టడం జరుగుతుంది. అన్ని భూఅక్రమాలు బయటకు తీస్తాం. జగన్‌రెడ్డి మొదటి నిర్ణయమే ఏకపక్షంగా ప్రజావేదికను కూల్చారు. సింగపూర్ ప్రభుత్వంతో చర్చించకుండా ఏకపక్షంగా ఒప్పందాన్ని రద్దు చేశారు.లులూ ప్రాజెక్టును తరిమికొట్టారు అందరిని ఒప్పంచి పరిశ్రమలు తీసుకువస్తాం పెట్టుబడులు తీసుకురావడంతో పాటు ప్రజలకు సంక్షేమం కూడా అందిస్తాం...

**విశాఖ స్టీల్‌ను కాపాడుతాం..**

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపడతామని హామీ ఇవ్వడం జరిగింది. కేంద్రంతో ఇప్పటికే చర్చించాం దీనిపై సమీక్షించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం. విశాఖ ఉక్కువ ఆంధ్రుల హక్కు గత ప్రభుత్వం చేతగానితనం వల్ల పరిశ్రమకు కష్టాలు వచ్చాయి. గత ప్రభుత్వంలో మద్యం, ఇసుక మైనింగ్ కుంభకోణాలు జరిగాయి. అవన్నీ బయటకు తీస్తాం అక్రమ కట్టడాలు ఉంటే అధికారులు చర్యలు తీసుకుంటారు. ఐదేళ్లలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఇప్పటికే మెగ డీఎస్సీ ప్రకటించాం..

## శ్రీకన్యకాపరమేశ్వరీ దేవాలయంలో నేడు శ్రావణమాస కార్యక్రమాలు

జగదాంబ, ఆగస్టు 29, ప్రభాతవార్త

నగరంలోని వన్‌టౌన్ ప్రాంతంలో గల శ్రీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రావణమాసం నాల్గో శుక్రవారం ఉదయం 5 గంటల నుండి 6 గంటలవరకు అమ్మవారి మూలవిరాట్‌కు ప్రత్యేక క్షీరాభిషేకం, 8 గంటలకు అమ్మవారు సువర్ణవస్త్రాలంకరణలో దర్శనం, 108 బంగారు పుష్పాలతో ప్రత్యేక పూజలు 10 గంటకు మహి ళలచే సామూహిక లలితా సహస్ర నామ పారాయణం.10.30 గంటలకు 250 మంది మహిళలచే సామూహిక కుంకుమపూజలు, శుక్రవారం మధ్యాహ్నాం 12 గంటల నుంఇ నారాయణసేవ జరుగు తుందని తెలిపారు.

## క్రీడాభివృద్ధికి శతశాతం కృషిచేస్తాం



**క్రీడాకారులకు పూర్తి సహాయసహకారాలు అందిస్తాం : జిల్లాకలెక్టర్ ఎంఎస్ హరేంధిరప్రసాద్**

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

జిల్లాలో క్రీడాభివృద్ధికి శతశాతం చిత్తశుద్ధితో కృషిచేస్తామని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ పేర్కొ న్నారు. జిల్లా నుంచి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు తయారుకావాలని, ఆ దిశగా అన్ని చర్యలు చేపడ తామని క్రీడాకారులను ఉద్దేశించి అన్నారు. జిల్లా క్రీడా ప్రాధి కార సంస్థ, ఎయు ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు ఆంధ్రాయూనివర్శిటీలోని గోల్డెన్ జూబ్లీ గ్రౌండ్స్‌లో గురువారం ఉదయం జరిగాయి. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహానికి విశాఖపట్నం పశ్చిమ ఎమ్మెల్యే గణబాబుతో కలిసి కలెక్టర్ పూల మాలలను వేసి నివాళులర్పించారు. అనంతరం కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ న్యూ సెమినార్ హాల్‌లో నిర్వహించిన సమా వేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వ హించుకోవడం, తద్వారా క్రీడాకారులను ప్రోత్సహించుకోవడం ఆనందదాయకమని అన్నారు. జిల్లా యంత్రాం గం తరుపున క్రీడాభివృద్ధికి ఎంత సహకారం అందించగలమో అంతా తప్పనిసరిగా శతశాతం చిత్తశుద్ధితో కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రాధన్యత క్రమంలో క్రీడాభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు. జిల్లా నుండి క్రీడాకారిణి యర్రాజీ జ్యోతి ఒలింపిక్స్‌లో పాల్గొనడం గర్వకారణమని, అటువంటి క్రీడాకారులు చాల మంది తయారుకావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఆమెతో మాట్లాడినప్పుడు జిల్లాలో క్రీడాకారులకు సరైన సౌక ర్యాలు లేవని చెప్పారని, క్రీడా కారులను ప్రోత్సహించే దిశగా పూర్తి సహయాయ సహకారాలు అందిస్తామని అన్నారు. గతంలో మాదిరిగా పారిశ్రామికవేత్తల సిఎస్ఆర్ నిధులతో క్రీడల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం నుంచి కృషి చేస్తామని చెప్పారు. ఒక్కో కంపెనీ ఒక్కో క్రీడను దత్తత తీసుకునేలా పారిశ్రామికవేత్తల సిఎస్ఆర్ నిధులతో క్రీడల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం నుంచి కృషిచేస్తామని చెప్పారు. ఒక్కో కంపెనీ ఒక్కో క్రీడను దత్తత తీసుకునేలా పారిశ్రామిక వేత్తలతో చర్చిస్తామని పేర్కొన్నారు. మరో 15 రోజుల్లో క్రీడాకార సంఘాలు, ఛీఫ్‌కోచ్‌తో సమావేశంఏర్పాటు చేసి, రానున్న ఐదేళ్ళలో క్రీడాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ముందస్తు ప్రణా ళికలు సిద్దం చేస్తామని తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన అత్యుత్తమ క్రీడాకారులకు, వివిధ క్రీడాపోటీల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు గణబాబుతో కలిసి దుశ్శాలువ, జ్ఞాపికతో కలెక్టర్ ఘనంగా సత్కరించారు. విశాఖ పట్నం పశ్చిమ ఎమ్మెల్యే పిజివిఆర్ నాయుడు (గణబాబు) మాట్లాడుతూ ప్రపం చస్థాయి క్రీడల్లో పాల్గొనాలనేది ప్రతి క్రీడాకారుని లక్ష్యం అని అన్నారు. ఈ లక్ష్యంతో పక్కరాష్ట్రాలు, దేశాలతో జిల్లా క్రీడాకారులు పోటీ పడాని ఆయన ఆకాంక్షించారు. క్రీడల్లో అర్జున, ద్రోణాచార్య అవార్డులు దేశంలోనే అత్యుత్తమమైనవని, ఆ రెండు అవార్డులు సాధించున్న జిల్లా విశాఖపట్నం అని కొనియాడారు. వీటన్నింటికి మంచి మంచి క్రీడాసంఘాలు, క్రీడాకారులు కలిగిన జిల్లా అని అభివర్ణించరు. ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్‌లోనే జిల్లా కు మంచి పేరు ఉందని గుర్తుచేసారు.జిల్లా యంత్రాంగం తరుపున క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం ఇస్తే జాతీ య, అంతర్జాతీయ, క్రీడా కారులు తయారవుతారని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని జిల్లాకలెక్టర్‌ను కోరారు. జిల్లాక్రీడా భివృద్ధి అధికారి జూన్ గ్యాలియేట్, ఎయు డీన్ ఆఫ్ స్పోర్ట్స్ ప్రొఫెసర్ ఎన్.విజయ్‌మోహన్, బాక్సిం గ్‌లో ద్రోణాచార్య అవార్డుగ్రహీత ఐ.వెంకటేశ్వరరావు, అర్జున అవార్డుగ్రహీత సీరజయరాం, ఒలింపిక్ అసోసి యేషన్ అధ్యక్షుడు డి.ప్రసన్నకుమార్, జనరల్ సెక్రటరీ కంచరాన సూర్యనారాయణ, వెయిట్ లిఫ్టింగ్ ఒలింపి యన్ ఎం.వి.మాణిక్యాలు, ఆసియన్ మెడలిస్ట్ చింతా ప్రతాప్‌కుమార్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ జిల్లా క్రీడాప్రా ధికార సంస్థ క్రీడా శిక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నా వార్డు కార్యకర్తలకు రుణపడి ఉంటాను

జగదాంబ, ఆగస్టు 29, ప్రభాతవార్త

90వ వార్డు టిడిపి సీనియర్ కార్యకర్తల ఆధ్వర్యంలో 90వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్‌కమిటి సభ్యుడు బొమ్మిడి రమణ, వారి సతీమణి కనకమహాలక్ష్మి దంపతుల 25వ వివాహ వార్షికోత్స వ వేడుకలు వార్డు కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ బొమ్మిడిరమణ మాట్లాడుతూ వార్డులో ఉన్న కార్యకర్తలు ఇటు వంటి కార్యక్రమాలు చేపట్టడంవల్ల వారికి తాను రుణపడి ఉంటానన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులు నరవపైడిరాజు, సీనియర్ నాయకులు పిల్లల మాణిక్యం, కరునించి జ్యోతి, గాడు వెంకటలక్ష్మి, గుమ్మడి రాధా యలమంచిలి కిషోర్, బొమ్మిడిరాజు, పోతల సతీష్, దాలిపోయిన గోపి పాల్గొన్నారు.

## మెరుగైన ఐటి పాలసీతో ప్రఖ్యాత ఐటి పరిశ్రమలను ఏపికి రప్పిస్తాం

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

త్వరలో మెరుగైన ఐటి పాలసీని ప్రకటించి దేశంలోని ప్రఖ్యాత కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తామని రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారాలోకేష్ పేర్కొన్నారు. విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ఐటి అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి లోకేష్ గురువారం ముఖాముఖి సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్‌మాట్లాడుతూ ఐటి రంగంలో ఇప్పటికే అభివృద్ధి సాధించిన హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై లల్లో అమలు చేస్తున్న పాలసీలను అధ్యయనం చేసి మెరుగైన ఐటి పాలసీని తీసుకువస్తామని రాష్ట్రంలో అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న తమ ప్రభుత్వ లక్ష్యంలో ఐటి ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకపాత్ర పోషించబోతున్నాయని తెలిపారు. దేశంలో టాప్-10 ఐటి కంపెనీలతో చర్చలు జరుపుతున్నాం అని త్వరలో రాష్ట్ర ప్రజానీకం ఐటి పరిశ్రమ పెట్టుబడులపై శుభవార్త వింటారని తెలిపారు. ఎఐటి తరహాలో విశాఖలో ప్రపంచస్థాయి ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని ఏఐ హబ్‌గా కూడా విశాఖను తీర్చిదిద్దుతామని రోబోటిక్స్, హెల్త్ ఎడ్యుకేషన్ వంటి రంగాలలో అనుసంధానిచి ఐటిని వేగవంతంగా అభివృద్ధిచేస్తామని రాబోయే అయిదేళ్లలో ఎలక్ట్రానిక్స్‌లో 100 బిలియన్ డాలర్ల ఎకానమీ నగరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఐటి రంగంలో హైదరాబాద్ ను చంద్రబాబు నాయుడు ఏవిధంగా అభివృద్ధి చేశారో ఐటి కార్యక్రమాలను తెలుసు అని మహారాష్ట్ర కర్నాటక, తమిళనాడు వంటి రాష్ట్రాలతో పోటిపడి హైజాక్ చేసి హైదరాబాద్ కు రప్పించారని తెలిపారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు 4.0 వెర్షన్ ను చూడబోతున్నామని గతంలో ఈజీఆఫ్ డూయింగ్ బిజినెస్ లో రాష్ట్రాన్ని నెం.1 గా నిలిపినటాలు ,ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు తీయించబోతున్నారని చంద్రబాబు 1995నాటి సీఎం మాదిరిగా పనిచేస్తున్నామని అభివృద్ధి వికేంద్రీకరణకు మేం కట్టుబడి ఉన్నామని విశాఖను ఐటి క్యాపిటల్ గా అభివృద్ధి చేస్తామని రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన ప్రజాప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లలా బావిస్తూ ముందుకు సాగుతోందని తెలియజేసారు.

**గత ఐదు ఏళ్లలో పరిశ్రమ అష్టకష్టాలు....**

గత అయిదేళ్లలో పరిశ్రమదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని గత ముఖ్యమంత్రి విశాఖలో తన కోసం విలాసవంతమైన ప్యాలెస్ కట్టుకున్నారని కానీ ఒక్క చదరపు అడుగుకూడా ఐటి స్పేస్ అభివృద్ధి చేయలేదని అన్నారు. ఐటి పరిశ్రమలకు వెళ్లే రహదారుల్లో వీధిలైట్లు కూడా ఏర్పాటుచేయలేదని ఇన్సెంటివ్ పాలసీ రూపకల్పనకు పరిశ్రమ పెద్దలతో చర్చిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ పెండింగ్ పెట్టిన ఇన్సెంటివ్ బకాయిలన్నీ క్లియర్‌చేస్తాం స్పష్టం చేసారు. క్లౌడ్ వర్క్ స్పేస్ ఐటి పరిశ్రమల్లో 90శాతం విశాఖపట్నానికే రాబోతున్నాయని విశాఖలోనే ఐటి పరిశ్రమ అవసరాలను అనుగుణంగా ఆఫీస్ స్పేస్‌ను అభివృద్ధి చేస్తామని కేవలం ఐటిలో మాత్రమే కాకుండా ఫార్మా, ఎంఎస్ఎంఇ వంటి రంగాల్లో కూడా విశాఖ వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలియజేసారు.

**వలసవెళ్లిన వారిని రాష్ట్రానికి రప్పిస్తాం ....**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐటి రంగంలో తెలుగువారు అధికంగా ఉన్నారని గత ప్రభుత్వ హయాంలో పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయిన ఐటి నిపుణులను తిరిగి ఎపికి రప్పిస్తామని యువతలో నైపుణ్యాలను పెంచేందుకు స్కిల్ సెన్సస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్నామని విద్యారంగంలో కేజీటుపిజి వరకు ప్రక్షాళన చేస్తున్నామని ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్100 యూనివర్సిటీల్లో ఏపి విశ్వవిద్యాలయాలు ఉండాలన్నదే తమ లక్ష్యం అని చెప్పారు. కొత్తగా ఏర్పాటయ్యే ఐటి పరిశ్రమలు యువతకు ఎన్ని ఎక్కువ ఉద్యోగాలిస్తే అంత మెరుగైన ప్రోత్సాహకాలు అందిస్తామని ఐటి రంగంలో ఇన్నోవేషన్, ఇంక్యూబేషన్స్, కమ్యూనికేషన్స్ అభివృద్ధి చేస్తామని స్పష్టం చేసారు. రాష్ట్రంలో ప్రతి పాదించిన 6జి కనెక్టివిటీ అందుబాటులో ఉండాలన్న చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా కనెక్టివిటీ అభివృద్ధి చేస్తామని ఎయిర్ పోర్టు నుంచి అంతర్జాతీయ సర్వీసులను పెంచి ఎయిర్ కనెక్టివిటీ అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఐటి రంగంలో మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామని ఎలక్ట్రానిక్స్ రంగంలో 300 బిలియన్ డాలర్ల లక్ష్యం దిశగా భారత్ ముందుకు సాగుతోందని అందులో ఏపి కీలకపాత్ర వహించబోతోందని మంత్రి లోకేష్ చెప్పారు.

**ఐటిలో మహిళా పరిశ్రమవేత్తలను ప్రోత్సాహించండి.....**

మెరుగైన ఇన్సెంటివ్స్ ఇవ్వడం ద్వారా ఐటి రంగంలో మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని ఆంధ్రప్రదేశ్ ఐటి అసోసియేషన్ అధ్యక్షురాలు లక్ష్మీ ముఖర్జీకోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ విజన్‌తో తాము కూడా భాగస్వాములమవుతామని చెప్పారు. విశాఖ లో ఐటి స్పేస్ అభివృద్ధి ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై యువతకు శిక్షణ స్టార్టప్ పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా ఐటి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఐటి ముఖ్య కార్యదర్శి సౌరభ్ గౌర్ మాట్లాడుతూ ఐటి పరిశ్రమలకు రాష్ట్రంలో ఇప్పుడు కొత్త ఎనర్జీ కన్పిస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఐటి రంగంలో పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఎంప్లాయ్ మెంట్ ఏజెన్సీలు, పరిశ్రమ పెద్దలతో చర్చిస్తామని చెప్పారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక విశాఖ ఐటి పరిశ్రమలో నెల కన్న 50శాతం సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని తెలిపారు. విశాఖ ఎంపి శ్రీభరత్ మాట్లాడుతూ విశాఖ నగరానికి ఎయిర్ కనెక్టివిటీ పెంచాలని కోరారు. సోషల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కూడా అభివృద్ధి చేయాల్సి న అవసరం ఉందని ఐటి పరిశ్రమలకు సెక్యూరిటీ ట్రాన్స్ పోర్టు హైస్పీడ్ ఇంటర్నెట్ వంటివి కల్పించడం ద్వారా ఎకో సిస్టమ్ అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేసారు.

## జాతికి అంకితం చేసిన ఐఎన్ఎస్ అరిఘాత్ అణు జలంతర్గామి ?



**దేశంలో రెండో అణు జలంతర్గామిగా ఐఎన్ఎస్ అరిఘాత్ ...**

జ్ఞానాపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త

దేశ రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తూర్పు నౌకాదళాన్ని సందర్శించారు. గురువారం మధ్యాహ్నం 12.15 గంటలకు విశాఖ విమానాశ్రయం నుంచి నేరుగా తూర్పు నౌకాదళ ప్రధాన కార్యాల యానికి చేరుకుని అక్కడ భారత నేవీ చీఫ్, తూర్పు నౌకాదళ చీఫ్‌లతో పాటు నేవీ ఉన్నతాదికారులతో సమావేశమ య్యారు. నేవీ ఆధ్వర్యంలో నడుస్తున్న షిప్ బిల్డింగ్ కేంద్రం (ఎస్‌బిసి) నిర్మించిన రెండో న్యూక్లియర్ పవర్ జలాంతర్గామి (సబ్‌మెరైన్) ఐఎన్ఎస్ అరిఘాట్‌ను జాతికి అంకితం చేసే కార్య క్రమంలో పాల్గొన్నట్టు తెలుస్తుంది. వీటి వివరాలను నేవీ బయటకు వెల్లడించలేదు. మంత్రి రాకను కూడా నేవీ గోప్యంగానే ఉంచింది. కేంద్ర ప్రభుత్వం మంత్రిత్వశాఖలను కేటాయించిన తర్వాత రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విశాఖకు రావడం ఇది రెండవసారి. గురువారం నేవీ, జాతీయ సెక్యూరిటీ, మిలటరీ అధికారు లతో న్యూ క్లియర్ సబ్‌మెరైన్ ఆవిష్కరణకు రాజ్‌నాథ్ సింగ్ వచ్చినట్టు తెలుస్తుంది. ఐఎన్ఎస్ అరిఘాట్ సబ్‌మెరైన్ డిస్ట్రో యర్ ఆఫ్ ది ఎనిమీ ( శత్రు స్థావరాలను ధ్వంసం చేసే జలాంతర్గామి)ని రక్షణ మంత్రి పరిశీ లించిన అనంతరం సెర్‌మోనియల్ పేరేడ్ నిర్వహించినట్టు తెలుస్తుంది. నేవీ దీనిని పూర్తిగా కాదని చెప్పక పోయినా సెర్‌మోనియల్ కార్యక్రమానికి అంటూ మెలిక పెడుతోంది. ఐఎన్ఎస్ అరిఘాగ్ జలాంతర్గామి గతం లో ఎస్‌బిసి రూపొందించిన ఐఎన్ఎస్ అరిహాంత్ శ్రేణికి చెందిన రెండవ జలంతర్గామిగా రూపోందించారు. ఐఎన్ఎస్ అరిహాంత్ తయారీలో అనేక అవస్థలు ఎదుర్కోన్నప్పటికీ సిఎంఒ కార్యాలయం చొరవతో సముద్ర పరీక్షలు (సీ ట్రైయిల్స్) పూర్తి చేసు కుని నేవీకి అందుబాటులోకి వచ్చింది. అదే కోవలో రెండో అణు జలాం తర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్‌ను కూడా రూపొందించారు. ఇది కూడా సముద్ర పరీక్షలు పూర్తి చేసుకుని రక్షణ రంగానికి నిలిస్తే మన దేశం స్వయంగా రూపొందించిన రెండు అణు జలంతర్గాములు రక్షణ శాఖకు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. ఐఎన్ఎస్ అరిహాంత్ తొలి జలంతర్గామి 2016లో కమీషన్డ్ జరిగింది. ఐఎన్ఎస్ అరిఘాత్ జలంతర్గామి 112 మీటర్ల పొడవు, 6వేల టన్నుల బరువుతో రూపుదిద్దుకుంది. అరిహాంత్ కంటే మెరు గైన ఆదునిక సౌఖర్యాలు ఐఎన్ఎస్ అరిఘాత్‌కు ఉన్నట్టు నేవీ పేర్కొంది. అత్యాదునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఐఎన్ఎస్ అరిఘాట్ సబ్‌మెరైన్ తొలిసారిగా జాతికి అంకితం అయినప్పటికీ కీలకమైన పనులు ఇంకా మిగిలి ఉండటంతో నేవీ ఈ నౌకా కమీషన్డ్ అంశాన్ని బయట ప్రపంచానికి తెలియపర్చలేదని పలువురు నేవీ రిటైర్డ్ ఉద్యోగులు చెబుతు న్నారు.ఈ నబ్‌మెరైన్ పూర్తి స్థాయిలో సీ ట్రైయిల్స్ అయిన తర్వాత మరల అద నపు ఆకర్షణగా కమీషన్ నిర్వహణ అనం తరం నేవీ అణు జలంతార్గామిని దేశ రక్షణకు వినియోగించనున్నట్టు తెలుస్తుంది. ఈ అదికారికి కార్యక్రమం ముగిసిన వెంటనే మంత్రి ఐఎన్ఎస్ డేగాకు చేరుకుని అక్కడ నుంచి కేరళ తిరువనంతపురానికి వెళ్ళారు.

## ఉపాధి హామీ విఆర్పీ ఆత్మహత్యాయత్నం

**ఎమ్మెల్యే పేరుతో దందా -గత వైసిపి పాలనలో కూడా భారీగా వసూళ్ళు -ఇప్పుడు టిడిపిలో చేరి హవా -గతంలో వైసిపి నుండి బహిష్కరణ -కొత్త ప్రభుత్వం సాకుతో ఉపాధి హామి వీఆర్‌పిలపై వేటుకు కుట్ర**

అనకాపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త

టిడిపి ముసుగులో ఒక నాయకుని వేధింపులకు ఉపాధి హామీ పథకం విఈర్పీ ఒకరు ఆత్మహత్యాయత్నానికి పాల ్పడ్డారనే వార్త జిల్లాలో వైరల్‌గా మారింది. మాడుగుల నియోజకవర్గం, కె.కోటపాడు మండలంలో కొంతమంది నాయకుల ఆగడాలకు అంతులేకుండా పోతుంది. గత వైఎస్సార్సీపి ప్రభుత్వంలో ఉంటూ సాక్షాత్తూ మాజీ ఉప ముఖ్యమంరతి పంచాయతీరాజ్ శాఖామాత్యుల బూడి ముత్యాలనాయుడు పేరు వాడుకుని ఆయనకు తెలియకుండా ఎన్నో వసూళ్ళకు పాల్పడిన ఒక నాయకుడు ఇప్పుడు ఈ ప్రభుత్వంలో కూడా చక్రం తిప్పుతుండడం విశేషం. గతంలో బూడి ముత్యాలనాయుడు ఈ వసూల్‌రాజు గురించి తెల్సుకుని పార్టీ నుంచి బహిస్కరించారు. కానీ కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టిడిపిలోకి రీ ఎంట్రీ ఇచ్చాడు. రీ ఎంట్రీ ఇచ్చిన వెంటనే పంచాయతీలలో ఉపాధి హామి పథకంలో విధులు నిర్వర్తిస్తున్న గ్రామ విఆర్పీలు పై వేటుకు కుట్రలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొత్త విఆర్‌పిలను నియమిస్తాయమని నమ్మించి లక్షలలో వసూళ్ళకు పాల్పడుతూ పాత విఆర్‌పిలను తొలగించడానికి అనుకూల వర్గాలతో తప్పుడు సంతకాలు చేయిస్తున్నట్టు తెల్సింది. దీనిలో భాగంగా ప్రస్తుతం పనిచేస్తున్న విఆర్‌పిలకు నోటీసులు ఇస్తుండడంతో వీఆర్పీలు ఆందోళన చెందుతున్నారు. దీనిలో భాగంగా ఒక వీఆర్పీ ఆత్మహత్యాయత్నానికి పాల్పడాడు. సకాలంలో గ్రామస్తులు ఆయనను కాపాడగలిగారు. ఇదంగా స్థానిక ఎమ్మెల్యే బంగారు సత్యనారాయణ కు తెల్సి జరుగుతుందా? లేక మండలస్థాయి టిడిపి నాయకని ప్రోద్బలంతో ఇందతా జరుగుతుందా అన్నది తెలియాల్సి ఉంది. గత ప్రభుత్వాలు అండదండలతో వసూళ్ళు చేసి ఎదిగిన వాడు ఇప్పుడు కొత్త ప్రభుత్వంలో కొత్త నాయకుడిగా (వసూల్ రాజా) అవతారం ఎత్తి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువస్తున్నప్పటికి అధికార పార్టీలో చలనంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## వైసీపీలో జగన్ తప్ప ఎవరూ మిగలరు



**-పదవులకు రాజీనామా చేసి వస్తే స్వాగతిస్తాం : ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

పరిస్థితి చూస్తుంటే వైసీపీలో జగన్ ఎవరూ మిగిలేటట్లు లేదని మాజీ మంత్రి టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఆయన గురువారం పల్లా శ్రీనివాసరావు నివాసంలో విలేకరులతో మాట్లాడారు వైసీపీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ బీద మస్తాన్ రావు రాజీనామాలపై ఆయన స్పందిస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ దారుణంగా ఓడిపోయిందని ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారని గుర్తు చేశారు. వైసీపీ మునిగిపోయే నావ కాదని ఇప్పటికే మునిగిపోయిన నావ అని ఎద్దేవా చేశారు. పదవులకు రాజీనామా చేసి టీడీపీలో చేరతామంటే ఎవరినైనా స్వాగతిస్తామని చెప్పారు. ముందుముందు వైసీపీలో జగన్ తప్ప ఎవరూ మిగలరని అన్నారు.

## విద్యుత్ దీపాలు వెయ్యారూ.... చీకట్లో ఎంవీపీ సెక్టర్ 11

విశాఖపట్నం ఆగస్టు 29, ప్రభాతవార్త





చీకటి పడితే ఆవీధుల్లోకి వెళ్ళాలంటే భయమే.. ఎక్కడో అనుకుంటే పప్పులోకాలేసినట్టే నగరంలో ఎంవీపీ కాలనీ సెక్టర్ 11లోని శంకర్ కార్ షెడ్ దగ్గర ఈ పరిస్థితి. చీకటి పడితే ఆవీధుల్లో అందకారమే. ఎంత ఇబ్బంది పడిన ఇప్ప టి వరకు దేవుని దయవలన ఎటువంటి అసాంఘిక కార్య క్రమాలు జరగలేదని ఏమైన జరిగినా అడిగేవాల్లు లేకుం డా పోతున్నారని అక్కడ వారు ఆవేదన వ్యక్తం చేస్తూ న్నారు. ఎన్నోసార్లు అధికారులకు తెలియజేసామని ఎవరూ పట్టించుకోవడంలేదని వారు వాపోయారు. ఇప్పటికైనా విద్యుత్‌స్థంభాలకు విద్యుత్ దీపాలు వేయాలని వారు కోరుతున్నారు.

## కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కి మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్, పోలీస్ కమిషనర్



విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

విశాఖపట్నం వచ్చిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను గురువారం మధ్యాహ్నం ఐఎన్ఎస్ డేగాలో మర్యాద పూర్వకంగా విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.

## వస్తువుల పునర్వినియోగం, వ్యర్థాల నిర్వహణతో సుస్థిర అభివృద్ధి సాధ్యం

**సరికొత్త ఆర్థిక ఫలాలు లభిస్తాయి..యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి -జాతీయస్థాయి వర్క్‌షాప్‌లో మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ కార్యదర్శి లీనా నందన్**

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

వస్తువుల పునర్వినియోగం, వ్యర్థాల నిర్వహణతో సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని, సరికొత్త ఆర్థిక ఫలాలు చేకూరుతాయని మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ కార్యదర్శి లీనా నందన్ పేర్కొన్నారు. భవిష్యత్తులో యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఊతం ఇవ్వాలని, సహకారం అందించాలని విజ్ఞప్తి చేసారు. 4వ ఫాఫ్ సెక్రటరీస్ జాతీయ కాన్ఫరెన్స్‌లో భాగంగా గురువారం విశాఖపట్నంలోని నోవాటెల్‌లో నిర్వహించిన సర్క్యులర్ ఎకానమీ-పాలసీ టు ఇంప్లిమెంటేషన్ జాతీయ వర్క్ షాప్‌లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పారిశ్రామిక ప్రోత్సాహకాలు, ఔత్సాహికులకు చేయూత, ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి, డెమోగ్రాఫిక్ డివిడెంట్, వ్యర్థాల నిర్వహణ, వస్తువుల రీసైక్లింగ్ , పునర్వినియోగం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో దేశంలోని అన్ని కేంద్రపాలిత ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి అధికార ప్రతినిధులు వ్యర్థాల నిర్వహణకు సంబంధించి అవలంబిస్తున్న విధానాలపై సమగ్ర వివరాలను అందిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసారు.వర్క్‌షాప్‌లో భాగంగా లీనానందన్ వివిధ అంశాలపై మాట్లాడారు.భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యకలాపాలపై, తీసుకోవాల్సిన నిర్ణయాలపై దిశానిర్దేశం చేసారు. ఉత్పత్తుల వినియోగం, రీసైక్లింగ్, రీయూజ్ అనే కాన్సెప్ట్‌లపై అందరూ ప్రత్యేక దృష్టిసారించాలని హితవు పలికారు. ఈ మూడు అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ యూజ్‌ఫుల్ సిస్టమ్స్‌ని రూపొందించాలని, అనుసరించాలని చెప్పారు. వ్యర్థాల నిర్వహణకు సంబంధించి యువతకు శిక్షణ ఇవ్వాలని, సర్టిఫికేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్థానిక సంస్థలు భాగస్వామ్యం చేస్తూ వస్తువుల పునర్వినియోగం, వ్యర్థాల నిర్వహణ కొనసాగించాలని, వాటి ప్రయోజనాలను వివరిస్తూ అందరిలో అవగాహన కల్పించాలని , భవిష్యత్‌లో సరికొత్త ఆర్థిక ఫలాలు అందుకునేలా కార్యాచరణ రూపొందించాలని ఆమె పేర్కొన్నారు.ఎక్కడికక్కడ రీసైక్లింగ్ యూనిట్స్ ఏర్పాటు చేయాలని, క్రెడిట్‌సిస్టమ్‌ ఉత్తమ ఫలితాలు సాధించేలావ్యవస్థను ఏర్పాటుచేయాలన్నారు. వివిధ రాష్ట్రాల్లో ఇప్పటికే అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను గుర్తించాలని, అధ్యయనం చేసుకోవాలనిసూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వేస్ట్ మేనేజ్‌మెంట్ చేయాలని, తద్వారా ఉత్తమ ఆర్థిక ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. ప్రధానంగా ప్రజలను, స్థానిక సమస్యలను భాగస్వామ్యం చేయాలని చెప్పారు. సర్క్యులర్ ఎకానమీ అనే విధానంలో అనుసరించే ప్రక్రియలు, కార్యకలాపాలు వల్ల భవిష్యత్‌లో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆమె అన్నారు.

**రోడ్‌మ్యాప్ తయారుచేసుకుని ముందుకెళ్లాలి:నరేష్‌పాల్ గాంగ్వార్..**

మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ అదనపు కార్యదర్శి నరేష్‌పాల్ గాంగ్వార్ మాట్లాడుతూ భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యకలాపాలకు అమలుచేసే ప్రణాళికలు ఇంప్లిమెంటేషన్‌కు ఒక చక్కని రోడ్‌మ్యాప్ రూపొందించుకోవాలని , దానిని అనుసించి ఉత్తమ ఆర్థిక ప్రయోజనాలను పొందాలని పేర్కొన్నారు. ప్రస్తుత విధానాల్లో ఉన్న అంతరాలను గుర్తించి సరిదిద్దాలని, ఉత్తమ విధానాలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. ప్రతీ రాష్ట్రం ఒ ప్రత్యేకమైన ఛాలెంజ్‌ను తీసుకుని కొత్త విధానాలను అవలంబించాలని హితవు పలికారు. ఉత్పత్తుల పునర్వినియోగం, వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి వహించాలన్నారు. ఔత్సాహికులకు తగిన సహకారం అందిస్తూ..ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోత్సాహించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో వ్యర్థాల నిర్వహణ, నైపుణ్యాభివృద్ధికి అన్ని రకాల శక్తి వనరులు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్థిక సమతుల్యత సాధించేందుకు అందరూ తగిన విధంగా కృషిచేయాలని హితవు పలికారు.

**సన్‌రైజ్ సెక్టార్లకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకెళ్లాలి: అనంతరాము..**

వర్క్‌షాప్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి (పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ)అనంతరాము మాట్లాడారు. వివిధ అంశాలపై తన ఆలోచనలను పంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రంలో సన్‌రైజ్ సెక్టార్స్, అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా ఆశించిన ఫలితాలు సాధించాలని సూచిం చారు. ఆయా రాష్ట్రాల్లో ఉన్న వనరులను, శక్తి సామర్థ్యాలను గుర్తించి నూతన విధానాలను అవలంబించాలని చెప్పారు. ఉపాధి కల్పన దిశగా అడుగులు వేయాలని సూచించారు. రాతి యుగం నుంచి ఇప్పటి వరకు ఎన్నో అంశాలను చూశాం..నేడు గార్బేజ్ అనే కొత్త యుగాన్ని చూస్తున్నామని పేర్కొన్నారు. రిసైక్లింగ్ , రీయూజ్‌కు ప్రాధాన్యత ఇస్తూ ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. చాలెంజెస్‌ను ఎదుర్కొంటు ముందుకెళ్ళాలన్నారు. వ్యర్థాల నిర్వహణ, ఉపాధి కల్పన, కొత్త విధానాల అమలులో నిపుణులు, బ్యూరోకాటల సహకారం తీసుకావాలని, మేధాపరమైన సామర్థ్యాలను వినియోగించుకోవాలని సూచించార. వర్క్‌షాప్‌లో భాగంగా వివిధ రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం వహించిన అధికారులు సుమారు 51 అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేసారు. బ్యాటరీ, వాహన తుక్కు మైనింగ్ ప్లాస్టిక్స్, పత టైర్లు, ఎలక్ట్రానిక్ వేస్టు, వినియోగిచిన ఆయిల్, సోలార్ వేస్టు, లిక్విడ్ వేస్టు, నిర్మాణాల కూల్చివేత తదితర ప్రక్రియల్లో వచ్చే వ్యర్థాల నిర్వహణకు సంబంధించి సమగ్ర వివరాలను అందించారు. ఆయా రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలు, సాధిస్తున్న ఫలితాల గురించి వివరించారు.

**-సన్‌రైజ్ సెక్టార్లలో 2047 నాటికి ఎపి టాప్లో ఉంటుంది: జిల్లాకలెక్టర్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనుసరిస్తున్న విధానాలు, పారిశ్రామిక రంగ ప్రోత్సా హకాలు, ఇక్కడ యంత్రాంగంచేసే కృషికి ఫలితంగా సర్క్యులర్ ఎకానమీ కాన్సెప్ట్‌లో పేర్కొన్న విధానాలు, నిర్ధేశిత లక్ష్యాలకు అనుగుణంగా 2047 నాటికిటాప్ స్థానంలో నిలుస్తుందని విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ పేర్కొన్నారు. ఇలాంటి జాతీయస్థాయి సదస్సు విశాఖ వేదికగా నిర్వహించడం గర్వంగా ఉందన్నారు.

**-ఉత్తమ విధానాలు అవలంబిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాం:జివిఎంసి కమిషనర్**

విశాఖపట్నం గ్రేటర్ మున్సిపాలిటి పరిధిలో వ్యర్థాల నిర్వహణ, వస్తువులపునర్వినియోగంలో ఆధునిక పద్దతులను అవలంబిస్తున్నామని, ఉత్తమ ఆర్థిక ఫలితలు సాధిస్తున్నామనిజివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. జివిఎంసి నుంచి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఆయన స్థానికంగ అమలు చేస్తు న్న విధానాలను వివరించారు. పారిశుద్య ప్లాంట్ నిర్వహణ, తాగునీటిశుద్ది నిర్వహణ తదితరప్రాజెక్టుల వల్ల రాష్ట్రంఒ ఎక్కడా లేని విధంగా ఆదాయం పొందుతున్నామని పేర్కొన్నారు.న సర్క్యులర్ ఎకనామి విధానాలకు అనుగుణంగా భవిష్యత్‌లో మరిన్ని కొత్తపనులు, ప్రాజెక్టులు చేపడతామని తెలిపారు. ఈ సదస్సులో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్,వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఉన్నతాధికారులు వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తాం

**సూపరింటెండెంట్ డాక్టర్ భారతి**

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

రోగులకు మెరుగైన సేవలు అందిస్తామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భారతి తెలిపారు. బుధవారం ఆగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర ఆఫ్ సెంకడరీ హెల్త్ డాక్టర్ ఏ.సిరి పర్యటించార కొంతమంది రోగులకు నర్సింగ్ సిబ్బంది ల్యాబ్‌పై ఫిర్యాదు చేశారు. నేడు డాక్టర్ భారతి వారికి తగు సూచనలు చేసి రోగులకు మెరుగైన సేవలు అందించాలని లేనిపక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.


**వార్త VAARTHA CLASSIFIEDS** — **CLASSIFIEDS** — **వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, **BANDARU SREENIVAS** S/O BANDARU PRABHAKARA RAO, R/O 2-120/1 RAJU GARI STREET, PAYAKARAOPETA, ANAKAPALLI changing my name from BANDARU SREENIVAS to BANDARU SRINIVAS S/O BANDARU PRABHAKARA RAO henceforth being called as **BANDARU SRINIVAS** for all purposes. (Ro.No.21590)

★ I, **VELAGALA VENKAT RAMA REDDY** S/O VELAGALA SUBBI REDDY R/O 1-121, KAKI VARI VEEDHI, V. SAVARAM, RAYAVARAM, EAST GODAVARI, changing my name from VELAGALA VENKAT RAMA REDDY to VELAGALA VENKATA RAMA REDDY S/O VELAGALA SUBBI REDDY henceforth being called as **VELAGALA VENKATA RAMA REDDY** for all purposes. (Ro.No.21624)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

RACPC-2, 3వ అంతస్తు, ఎక్సోటికా, హేమాస్ ట్విన్ ట్విస్, డోర్ నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీ నగర్, విశాఖపట్నం - 530 007.

**ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం**

ఋణగ్రహీత(ల) పేరు : ఈర్నె నరసింహ మూర్తి

| రిజిస్ట్రేషన్ నెం. | కంపెనీ / ఫ్యూయల్ | మోడల్/కలర్ | కిలోమీటర్లు | కనీసపు ధర | ధరావత్తు |
|---|---|---|---|---|---|
| AP 31 DV 7777 | VERNA1.6 CRDI SX (O) BSIV/DIESEL | 2017/POLAR WHITE | 164761 | రూ.4,50,000/- | రూ.45,000/- |

ఇ-వేలం తేది మరియు సమయం : 03-10-2024 మ॥ 03.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 01-10-2024 సా॥ 04.00 గం॥లకు

బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.10,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) కారును "ఎక్కడ ఎలా వున్నది అక్కడ " మరియు " అక్కడ ఏమున్నదో అదే " అను పద్ధతిలో వేలం వేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 3) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 4) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 5) తేది.01-09-2024 నుండి 01-10-2024 వరకు బ్యాంక్ పనివేళలలో ప్లాట్ నెం.218, రోడ్డు నెం.5, శివ సాయి హైట్స్, గాజులరామారం, హైదరాబాద్ వద్ద తనిఖీ చేసుకోగలరు. వాహనము తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబరు: 95532 04444, 80966 61316. 6) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s PSB Alliance యొక్క వెబ్‌పోర్టల్:https://ebkray.in/eauction-psb/bidder-registration, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 8291220220ను సంప్రదించండి.

తేది : 29-08-2024, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, SBI, RACPC-2, విశాఖపట్నం



## దోస్త్ మేరా దోస్త్..

- లోకేష్‌ను కలిసిన చింతకాయల విజయ్

అనకాపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త

యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల విజయ్ గురువారం విశాఖలో మర్యాదపూర్వకంగా కలిసారు. విజయ్‌ను చూడగానే లోకేష్ ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని తన మెడలో వున్న ఎర్రని శాలువాను విజయ్ మెడలో వేసారు. అనంతరం కొద్దిసేపు ముచ్చటించుకున్నారు. ఇద్దరి మధ్య మంచి స్నేహం ఉంది. వైసీపీ ఐదేళ్ల పరిపాలనలో టిడిపిని కాపాడుకోవడంలో మంచి కృషిచేశారు. ప్రతిరోజూ అనుసరించాల్సిన వ్యూహాలపై గంటల తరబడి మాట్లాడుకోవడం వల్ల వీరి స్నేహం మరింత ధృడపడింది. అనకాపల్లి ఎంపీ స్థానానికి విజయ్‌ని లోకేష్ ప్రోత్సహించిన విషయం తెలిసిందే. అయితే పార్టీల సమీకరణాల వల్ల విజయ్‌కు పోటీ చేసే అవకాశం కుదరలేదు. వీరి స్నేహం చూసి విజయ్‌కు మంచి నామినేటెడ్ పదవి దక్కనుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# ప్రజాకోర్టులో తీర్పు వచ్చింది

- ఇక విశాఖ కోర్టులోనే తీర్పు రావాలి
- విశాఖ కోర్టుకు నా సొంత ఖర్చులతో వచ్చా
- ఓ దినపత్రికపై పరువు నష్టం కేసులో కోర్టుకు మంత్రి లోకేష్ హాజరు
- తదుపరి విచారణ అక్టోబర్ 18కి వాయిదా



విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

ప్రజా కోర్టులో ఎన్డీయే కూటమికి బ్రహ్మాండమైన తీర్పు వచ్చిందని ఇక విశాఖ జిల్లా కోర్టులోనే తీర్పు రావాల్సి ఉందని విద్య ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు ప్రముఖ దినపత్రిక పై పరువునష్టం కేసులో క్రాస్ ఎగ్గామినేషన్ కోసం గురువారం విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో మంత్రి హాజరయ్యారు. తదుపరి విచారణకు కోర్టు అక్టోబర్ 18కి వాయిదా వేసింది. చినబాబు చిరుతిండి..25 లక్షలండి పేరుతో ప్రముఖ దినపత్రిక అసత్య కథనం ప్రచురించింది. దీంతో అవాస్తవాలతో తన ప్రతిష్టను ఉద్దేశపూర్వకంగా దిగజార్చారంటూ నారా లోకేష్ ఆ దినపత్రికపై 75 లక్షలకు పరువు నష్టం దావా వేశారు.

**టిడిపికి అధికారం కొత్తకాదు**

కోర్టు విచారణ అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ గతంలో వైకాపా ప్రభుత్వం వచ్చిన మొదటి ఆరు నెలల్లోనే నాపై ప్రముఖ దినపత్రిక విశాఖ ఎడిషన్‌లో అవాస్తవాలతో కూడిన కథనం ప్రచురించారు విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో తాను టీ ,కాఫీల కోసం రూ. 25 లక్షలు ఖర్చుచేశానని రాశారు. పత్రికలో పెట్టుబడులు మొత్తం వైఎస్ కుటుంబానివే,ఢిల్లీలో ఉన్న వీక్లీ మేగజైన్ కూడా అసత్యాలతో కూడిన కథనం ప్రచురించింది. దీనిపై ఆధారాలతో సహా ఇరువురికి – మిగతా 6లో






# ప్రఖ్యాత ఐటి కంపెనీలు

# ఏపికి రప్పిస్తా




- ఏపి ఐటి అసోసియేషన్ ప్రతినిధుల సమావేశంలో మంత్రి నారా లోకేష్

- 100 బిలియన్ల ఎకానమీగా విశాఖను అభివృద్ధి చేస్తాం
- గ్రీన్ ఛానల్ ద్వారా ఐటి పరిశ్రమలకు రాయితీలు
- ఐటిలో ఎంత ఎక్కువ ఉద్యోగాలిస్తే... అంత మెరుగైన ప్రోత్సాహకాలు

6లో

ఐదేళ్లలో ఒక్కసారి కూడా ప్రభుత్వ పెద్దలు..

# మా గోడు వినలేదు

- ముఖాముఖి సమావేశంలో మంత్రి లోకేష్‌కు ఐటి పరిశ్రమలదారుల విన్నపం

8లో



# సింగిల్ విండో పోర్టల్ ప్రారంభం

- వినాయకుని మండపాలకు అనుమతులు తప్పనిసరి
- రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత
- విశాఖ సర్క్యూట్ హౌస్‌లో మీడియా సమావేశం



9లో




వస్తువుల పునర్వినియోగం, వ్యర్థాల నిర్వహణతో...

# సుస్థిర అభివృద్ధి సాధ్యం

- జాతీయ స్థాయి వర్క్‌షాప్‌లో పాల్గొన్న జివిఎంసి కమిషనర్

6లో

## గిడుగుకు జాయింట్ కలెక్టర్ నివాళి



8లో

ఉపాధి హామీ విఆర్పీ

# ఆత్మహత్యాయత్నం



- కె.కోటపాడులో విఆర్పీలపై వేధింపులు
- ఎమ్మెల్యే పేరుతో దందా
- గత వైసిపి పాలనలో కూడా భారీగా వసూళ్లు
- ఇప్పుడు టిడిపిలో చేరి హవా
- గతంలో వైసిపి నుంచి బహిష్కరణ
- కొత్త ప్రభుత్వం సాకుతో ఉపాధి హామీ విఆర్పీలపై వేటుకు కుట్ర

6లో

# ఏయు సుస్థిరమైన, సురక్షితమైన క్యాంపస్ అడుగులు




8లో

## కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి



**కసింకోట ఆగస్టు, 29, ప్రభాతవార్త**

ఈనెల నాలుగో తేదీన మండలంలోని బయ్యవరం గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తి తన శరీరంపై పలు గాయాల తో రోడ్డుపై పడి ఉండడంతో స్థానిక విఆర్ఓ వృద్ధి పోలీసులకు సంవత్సరం అందించారు. కసింకోట పోలీసులు 108 వాహనం సహాయంతో చికిత్స నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. గాయాలతో ఉన్న వ్యక్తి అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో చికిత్సకు సహకరించకపోవడంతో అక్కడ వైద్యులు విశాఖపట్నం కె జి హెచ్ కి తరలించమని సూచించారు. అనకాపల్లి నుండి ఆ వ్యక్తిని విశాఖ కేజీహెచ్ కు చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 29వ తేదీ అనగా గురువారం చనిపోయినట్లు కసింకోట పోలీసులు తెలిపారు. మృతుడు ఆచూకీ తెలిపాలని 944079 6088, 86390097 13 నెంబర్లకు సంప్రదించాలని కసింకోట ఎస్సై ప్రసాదరావు తెలిపారు. సీఐ అల్లు స్వామి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేవీ అధికారుల హనీ ట్రాప్ కేసులో స్పీడ్ పెంచిన ఎన్.ఐ.ఏ



**విశాఖ క్రైమ్, ఆగస్టు, 29, ప్రభాతవార్త**

శత్రు దేశాలకు స్వదేశీ దేశ రహస్యాలను అందజేస్తున్నారనే ఫిర్యాదులతో నేవీ అధికారుల హనీ ట్రాప్ కేసులో ఎన్.ఐ.ఏ అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. దేశ వ్యాప్తంగా ఏడు రాష్ట్రాలలో 16 ప్రాంతాలలో ఈ మేరకు ఎన్.ఐ.ఏ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. భారత్ రక్షణ శాఖ సమాచారాన్ని పాకిస్తానీ ఐ.ఎస్.ఐ కి ఇక్కడ నేవీ అధికారులు అందిస్తున్నట్లు గుర్తించారు. దీంతో స్వదేశీ రక్షణ శాఖ సమాచారాన్ని అందించిన అనుమానితుల కోసం ఎన్.ఐ.ఏ విశాఖలో సోదాలు చేపట్టారు. పాకిస్తాన్ ఐ.ఎస్.ఐ నుంచి డబ్బులు అందుకున్న నేవల్ అధికారులపై ఎన్.ఐ.ఏ నిఘా ముమ్మరం చేసి సోదాలు చేశారు. ఎన్.ఐ.ఏ అధికారులు చేపట్టిన ఈ సోదాల్లో 22 సెల్ ఫోన్లు, కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. దేశంలోని గుజరాత్, కర్ణాటక, కేరళ, తెలంగాణ, ఉత్తరాది రాష్ట్రాల్లోని 16 ప్రాంతాల్లో ఎన్.ఐ.ఏ విస్తృతంగా తనిఖీలు చేశారు. ఇందులో భాగంగానే ఆంధ్ర ప్రదేశ్ లో కౌంటర్ ఇంటలిజెన్స్ సెల్ 2021న కేసు నమోదు చేసిన విషయం అప్పట్లో సంచలనం సృష్టించడమే కాక, దేశవ్యాప్తంగా నేవల్ విభాగంలో ని అధికారులను సిబ్బందిని పరుగులు పెట్టించింది. ఏది ఏమైనా దేశంలోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన నేవల్ శాఖ పరువు ఎన్ఐఏ కేసు నమోదుతో మంటగలుస్తుందని జనమెరిగిన సత్యం.

## పెద్ద శీతనపల్లి నుండి బిజెపిలోకి 76 కుటుంబాలు చేరిక



**చింతూరు, ఆగస్టు, 29, ప్రభాతవార్త**

చింతూరు మండలం లోని పెద్ద శీతనపల్లి గ్రామము నుండి 76 కుటుంబాలు వారు వైసిపి పార్టీ నుండి మూల నారాయణ, శ్యామల జోగారావు, మడివి కన్నయ్య, శ్యామల రామయ్య, మిడియం.సీతయ్య, మడివి భీమయ్య, మడివి . సుబ్బయ్య, మూల నారాయణ,శ్యామల జానకి , సోడే లక్ష్మయ్య తదితరులు నాయకత్వంలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, చింతూరు మండల అధ్యక్షులు డీవీఎస్ఎన్. రమణ రెడ్డి,కట్టం ముత్తయ్య ఆధ్వర్యంలో బిజెపి లో చేరారు.ఈ సందర్భంగా పెద్ద శీతన పల్లి గ్రామములో జరిగిన సమావేశంలో బిజెపి నాయకులు పాయం వెంకయ్య ప్రసంగించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పదవులు పోతాయని భయంతో వైసిపి అవినీతి పాత్రుల కోసం ప్రజల్ని మరొక్క సారి మోసం చేసేందుకు, ప్రజలు వైసీపీ పార్టీ కి భయపడవద్దని పేర్కొన్నారు.

## నింగికెగసిన చదువులమ్మ తల్లి, నిరుపేద గిరిజన ముద్దు బిడ్డ

## డి.ఎస్.సి అభ్యర్థి డెంగ్యూ బారినపడి పండా శేఖర్ మృతి

**ఉమ్మడివరం గ్రామంలో విషాదం**



**వి.ఆర్.పురం, ఆగస్టు, 29, ప్రభాతవార్త**

అతడు చదువుల తల్లి, నిరుపేద గిరిజన ముద్దు బిడ్డ. ఎలాగైనా కష్టపడి తాను ఉపాధ్యాయ ఉద్యోగం సాధించి, జీవితంలో స్థిర పడాలని కోటి ఆశలు పెట్టుకున్న అందమైన,ఆదర్శవంతమైన యువకుడు అతడు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డి.ఎస్.సి ప్రకటించడంతో, తాను కన్నకలలు సాకారం అయ్యే రోజు రానే వచ్చిందని, మురిసిపోయాడు. డి.ఎస్. సి శిక్షణ కొరకు అవనిగడ్డ ఇనిస్టిట్యూట్ లో చేరాడు. అక్కడ జ్వరం తగలటంతో, ఈ నెల 19.న స్వగ్రామం ఉమ్మడివరం గ్రామానికి తిరిగి వచ్చాడు. తల్లిదండ్రులు చికిత్స కోసం 20.వ తేదీన భద్రాచలం పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తమ కుమారుడిని తీసుకొని వెళ్ళారు. 3.రోజుల చికిత్స అనంతరం బాధితుడి పరిస్థితి విషమించడంతో, మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోని మరో కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతు,వారం రోజులపాటు మృత్యువుతో పోరాడిన పండా శేఖర్ (29) ఆయువాలన్ని పాడైపోయి,అలసిపోయి గురువారం తుదిశ్వాస విడిచాడు. శేఖర్ అకాల మరణంతో,అతని స్వగ్రామం ఉమ్మడివరం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

**ఫలించని మిత్రుల పోరాటం - తమ సహచరుడికి కన్నీటి నివాళి**

నిరుపేద వాడైన తమ మిత్రుడు డెంగ్యూ బారిన పడ్డాడనే సమాచారం తెలియటంతో, పాఠశాల దశనుండి, కళాశాల వరకు శేఖర్ తో కలిసి చదివి,వివిధ ఉద్యోగాల్లో స్థిరపడ్డ మిత్రులు ఒక్కటి సంఘటిత పోరాటం. చదువులమ్మ తల్లి, ముద్దు బిడ్డను కాపాడుకోవాలనే సంకల్పంతో, ఆతల్లి దండ్రులకు ఆర్థిక చేయూత అందించి, వారికి బాసటగా నిలిచారు. వారం రోజులపాటు మృత్యువుతో పోరాడి, కానరాని లోకాలకు వెళ్ళటంతో కుటుంబ సభ్యులు, బంధు,మిత్రులు శేఖర్ చివరి మజిలీలో పాల్గొని కన్నీటి పర్యంత మయ్యారు.

## పెదబోదుగల్లం హైస్కూలులో ఘనంగా గిడుగు జయంతి వేడుకలు



**నక్కపల్లి (గ్రామీణం), ఆగస్టు, 29, ప్రభాతవార్త**

మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో ప్రధానోపాధ్యాయుడు సి. హెచ్.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. హెచ్.ఎం.. సత్యనారాయణ మాట్లాడుతూ శిష్ట వ్యవహారిక భాషను రూపకల్పన చేయడానికి గిడుగు రామ్మూర్తి తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు దేశభాషలందు తెలుగులెస్స అనే శ్రీకృష్ణదేవరాయ లు మాటలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.అనంతరం విద్యార్థులకు పద్యపఠన పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.భద్రాచలం రావు, ఎ.ఎ.ఎల్.ఎన్.కుమార్, చిన్నారావు, కొండా రమేష్ బాబు తదితరులు హాజరయ్యారు

## నేటి "మీకోసం" రద్దు : ఘాట్ రోడ్ లో భారీ వాహనాలు నిషేధం

**పాడేరు, ఆగస్టు, 29, ప్రభాతవార్త**



: జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపధ్యంలో శుక్రవారం జరుగనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం) రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. అదేవిధంగా భారీ వర్షాల నేపధ్యంలో మూడు రోజులు పాటు ఘాట్ రోడ్లలో భారీ వాహనాల రాకపోకలు నిషేధించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. భారీ వాహన దారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని లేదా రాకపోకలు వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాల నేపధ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులు వారి వారి ప్రధాన కేంద్రాలలో అందుబాటులో ఉండాలని, ప్రత్యేక కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ప్రజలెవ్వరూ ఎట్టి పరిస్థితులలోనూ వాగులు, ప్రవాహాలు దాటరాదని కలెక్టర్ సూచించారు.

## గ్రంథాలయంలో తెలుగు భాషా దినోత్సవం



**నర్సీపట్నం ఆగస్టు, 29, ప్రభాతవార్త**

నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో తెలుగు భాషదినోత్సవం, జాతీయ క్రీడాదినోత్సవం గ్రంథాలయాధికారిణి పి.దమయంతి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (మెయిన్) తెలుగు ఉపాధ్యాయిని శ్యామలదేవి గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (మెయిన్) వ్యాయామ ఉ పాధ్యాయుడు శ్రీనివాస్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కేవి. సుబ్బారావు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శ్యామలదేవి, కేవి. సుబ్బారావు, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో పాఠకులు, యువత యువకులు పాల్గొన్నారు.

## గిడుగుకు జాయింట్ కలెక్టర్ నివాళులు

**అనకాపల్లి, ఆగస్టు, 29, ప్రభాతవార్త**



తెలుగు వ్యవహారిక బాషా ఉద్యమ పితామహుడు గిడుగు వేంకట రామమూర్తి జయంతి సందర్భంగా కలెక్టరేట్ వీసీ హాలులో గురువారం ఉదయం ఆయన చిత్ర పటానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి పూలమాలను వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రాంథికంలో ఉన్న తెలుగును వాడుక భాషకు తీసుకువచ్చి రచనలు చేయడం ద్వారా తెలుగు భాష సౌందర్యం ఇనుమడించిందని, ఇందుకు వ్యావహారిక భాషోద్యమ మూల పురుషుడు శ్రీ గిడుగు వేంకట రామమూర్తి చేసిన కృషి చిరస్మరణీయమని జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి, బి.దయానిధి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యాచకురాలు మృతి

**నక్కపల్లి, ఆగస్టు, 29, ప్రభాతవార్త**

ఎస్ రాయవరం మండలం అడ్డు రోడ్డు జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో ఒక యాచకురాలు గురువారం మృతి చెందినట్లు ఎస్సై విభూషణరావు తెలిపారు. స్థానికంగా ఉండే ఈమె లక్ష్మీ అని పిలుస్తారు. అనుమానాస్పదస్థితి పూర్తిస్థాయి వివరాలు తెలియాల్సివుందని అన్నారు. మృతదేహాన్ని నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ కి తరలించి ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## నక్కపల్లి సిఐని సత్కరించిన "మేరుగు"



**నక్కపల్లి, ఆగస్టు, 29, ప్రభాతవార్త**

నక్కపల్లి సిఐగా బాధ్యతలు చేపట్టిన కే కుమారు స్వామిని మండలంలోని పెద్ద తీనార్ల ఎంపిటీసీ సభ్యులు మేరుగు నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఆయనతోపాటు జనసేన పార్టీ నాయకులు మహేష్ ఉన్నారు.

## ఎన్ఎస్ఆర్ఐటీలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**ఆనందపురం, ఆగస్టు, 29, ప్రభాతవార్త**

మండలంలో లోని సొంత్యాం లో ఉన్ననడింపల్లి సత్యనారాయణ రాజు ఇంజినీరింగ్ కళాశాల లో గురువారం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత దేశం గర్వించదగ్గ మేటి క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ (హాకీ) జన్మదినాన్ని పురస్కరించుకొని క్రీడా దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాలలో ఆగస్టు 19 నుండి 28 వరకు క్రికెట్ , వాలీబాల్ , కబడ్డీ, కోకో , త్రోబాల్ , బాస్కెట్ బాల్, టెన్నికోయట్ పోటీలను నిర్వహించారు. ఈ ఈవెంట్లలో 78 జట్లుకు సంబంధించి 900 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధ్యాన్ చంద్ క్రీడలకు చేసిన సేవలను కళాశాల కార్యదర్శి ఎన్ . ప్రసాద్ రాజు కొనియాడారు. విశిష్ట అతిది గా విచ్చేసిన ప్రపంచ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ , అంతర్జాతీయ పర్వతారోహకులు, అన్మిష్ వర్మ వివిధ పోటీలలో గెలిచిన విధ్యార్ధులకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డా.ఎన్. ప్రసాదరాజు, డా. ఎస్. శంభు ప్రసాద్ ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులుఇతర ఆధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది, విధ్యార్ధులు పాల్గొన్నారు. **గుడిలోవలో..** మండలంలోని గుడిలోవ విజ్ఞాన్ విహార్ లో క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రపంచ మాస్టర్స్ అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొన్న కే.రాంబాబుని సత్కరించారు. పాఠ శాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా వేడుకలు



**ఆనందపురం, ఆగస్టు, 29, ప్రభాతవార్త**

తెలుగు భాష ఉత్సవాన్ని పురస్కరించుకుని గుడిలోవ విజ్ఞాన విహార్ లో గిడుగు రామ మూర్తి జయంతి సందర్భంగా వేడుకలు నిర్వహించారు. నన్నయ నుంచి నారాయణరెడ్డి వరకు అందరి కవుల చిత్ర ప్రదర్శన, పాఠశాలలో వున్న గ్రంధాలయంలో వున్న ప్రాచీన గ్రంధాలు, తెలుగు సాహిత్య పుస్తకాలు ప్రదర్శన లో పెట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పద్య పఠన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానాచార్యులు, ఉపాధ్యాయ సిబ్బంది ప్రధానం చేశారు. వందలాది విద్యార్థులు వీటిని తిలకించి తెలుగు భాష పట్ల తమ మక్కువ కనబరిచారు. ప్రతి సంవత్సరం ఈ వేడుకలు నిర్వహిస్తామని మాతృభాష తల్లి లాంటిదని నిర్వాహకులు తెలియజేసారు. పాఠశాల శైక్షనిక ప్రముఖ్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## గాయత్రి కళాశాలలో మాతృభాష దినోత్సవం



**ఆనందపురం, ఆగస్టు, 29, ప్రభాతవార్త**

ఆనందపురం గాయత్రి డిగ్రీ కళాశాలలో మాతృభాషా దినోత్సవాన్ని, జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని గురువారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి పంతులు, మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆనందపురం కూడలి వరకు ర్యాలీగా వెళ్లి తెలుగు భాష మాధుర్యాన్ని నినాదాలు ద్వారా విద్యార్థులు తెలియజేశారు. బెల్లాన రామకృష్ణ, ప్రధానాచార్యులు దుక్క అప్పలరాజు, అధ్యాపకులు సిహెచ్ సునీత, టి పద్మ,, సూర్యకుమారి, బి. సత్యనారాయణ, టి ఈశ్వరరావు, లక్ష్మణ ఏ, రాజు, అఖిల తదితరులు పాల్గొన్నారు.

## డుంబ్రిగుడలో పశువైద్య శిబిరం



**డుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 29, ప్రభాతవార్త**

డుంబ్రిగుడ రూరల్ ఆగస్టు29 ప్రభాత వార్త : మండలంలోని సోవ్వా మారుమూల పంచాయతీలో పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి రాజశ్రీ ఆధ్వర్యంలో గురువారం పోతంగి పంచాయతీ డుంబ్రిగుడ మండల కేంద్రంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 70 పశువులకు గాలికుంటు వ్యాధి టీకలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి రాజశ్రీ మాట్లాడుతూ వ్యాధి లక్షణాలు, వాటి వల్ల కలిగే నష్టాలు, టీకాలు వల్ల కలిగే లాభాలు గురించి వివరించారు. పూర్తి వివరాల కోసం వైద్యాధికారిని గాని లేదా పశువు సమర్ధాక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1922ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సిబ్బంది సుబ్బారావు, సంజీవ్,త్రినాధరావు, అప్పారావు,ఆనంద్ ,రైతులు పాల్గొన్నారు.

## సీతంలో 'సమాజంలో స్టార్ట్ ప్ ల పాత్ర ' అనే అంశంపై పోస్టర్ ప్రజెంటేషన్



**మాధవధార, ఆగస్టు, 29, ప్రభాతవార్త**

స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజినీరింగ్ కళాశాలలో ఇసిఇ విభాగం ఆధ్వర్యం లో "సమాజంలో స్టార్ట్ ప్ ల పాత్ర మరియు ఇన్నోవేషన్ అంబాసిడర్ల తో సహకారం కోసం మెంటర్షిప్ మద్దతు" అనే అంశంపై పోస్టర్ ప్రెజెంటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీన్,ఆర్ &% డా.వై.నరేంద్ర కుమార్ పాల్గొన్నారు.స్టార్ట్ అప్స్ ,ఇన్నోవేషన్ అంబాసిడర్ మధ్య అనుసంధానం చెయ్యటం ద్వారా సమాజ అభివృద్ధి జరుగుతుందని,తద్వారా దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి మార్గం సులభతరం అవుతుందని ఇది మన సమాజానికి యువతకు, ప్రతిభావంతులకు వెలకట్టలేని అవకాశాలను సృష్టిస్తుందని సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీతంకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి , ఇ .సి. ఇ విభాగాధిపతి డాక్టర్ టి. డి.వి.ఎ.నాయుడు , అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## నేడు నాలుగు పంచాయతీల్లో గ్రామాలకు విద్యుత్ అంతరాయం

**రాజవొమ్మంగి ఆగస్టు, 29, ప్రభాతవార్త**

శుక్రవారం బడదనాంపల్లి పీడర్ లో గల విద్యుత్ లైన్లపై చెట్టుకొమ్మలు తొలగింపు వలన బడదనాంపల్లి, కిర్రాబు, కొండపల్లి, శరభవరం పంచాయతీల్లో గల గ్రామాలకు ఉదయం 8గం. నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరా నిలుపుదల జరుగుతుందని ఏ. ఇ చినబాబు, సబ్ ఇంజనీర్ సురేష్ కుమార్ లు తెలిపారు. వినియోగదారులు జరుగుతున్న అంతరాయానికి సహకరించాలని కోరుతున్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం : జేసి డాక్టర్ అభిషేక్



**పాడేరు, ఆగస్టు, 29, ప్రభాతవార్త**

చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థులకు అవసరమని, క్రీడల వల్ల మానషిక ఉల్లాశంతో పాటు శారీరక ధారుఢ్యం మెరుగుపడుతుందని, ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని, జిల్లా సంయుక్త కలెక్టర్ డా. ఎం.జే. అభిషేక్ అన్నారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవం పురష్కరించుకుని తలారిసింగ్ ఇన్ డోర్ స్టేడియం లో నిర్వహించిన కార్యక్రమంలో జేసి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని అభిలషించారు. క్రీడాకారులకు మంచి గుర్తింపు లభి0చే విధంగా నిరంతర క్రమశిక్షణ ప్రాక్టీస్ కొనసాగించాలని, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా జేసి విద్యార్థినీ విధ్యార్థులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా క్రీడా ప్రాదికారిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు గురువారం సాయంత్రం డి.ఆర్.ఓ బి. పద్మావతి చేతులమీదుగా బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా క్రీడా ప్రాధికర సంస్థ అధికారి కే. జగన్మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## "జమాకాని నష్టపరిహార నిధులు - కూలేందుకు సిద్ధంగున్న ప్రహరీతో దిగులు"

**జాతీయ రహదారి గుత్తేదారుల నిర్వాకం - విద్యార్థుల పాలిట శాపం**



**గూడెం కొత్తవీధి, ఆగస్టు,29, ప్రభాతవార్త**

మండలంలో 516 జాతీయ రహదారుల నిర్మాణం విస్తీర్ణంలో భాగంగా రోజుకో సమస్య వెలుగుచూస్తుంది. రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించకుండా కాఫీ తోటలను ధ్వంసం చేశారనే వాదన మరవకముందే మరొక ఘటన వెలుగులోకొచ్చింది. నిధులు జమ చేయకుండా చాపరాతిపాలెం ఎంపీపీ పాఠశాల ప్రహరీ గోడ ఇరువైపులా మట్టిని పూర్తిగా తొలగించడంతో పాఠశాల ప్రహరీ గోడ కూలేందుకు సిద్ధంగా దర్శనమిస్తుంది. దీంతో పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి వస్తుందోనని విద్యార్థుల తల్లితండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. జాతీయ రహదారుల పుణ్యమా అంటూ విస్తీర్ణంలో భాగంగా నీటి సమస్యలు, వీధులలో తిరిగే రహదారులు పూర్తిగా ధ్వంసమై అనేక సమస్యలు ఉత్పన్నమవుతుండడంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. పాఠశాల సంబంధిత విషయమై నగదు జమ చేయలేదని ప్రహరీ గోడ పునర్నిర్మాణానికి చర్యలేదంటూ గుత్తేదారులను ప్రశ్నిస్తున్నారు. సంబంధిత జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు స్పందించి పెదవలస పంచాయితీ పరిధిలో జాతీయ రహదారి నిర్మాణంలో జరిగినటువంటి నష్టాలను గుర్తించి గుత్తేదారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## లోకేష్‌ను కలిసిన బుద్ధ



**అనకాపల్లి, ఆగస్టు, 29, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా విశాఖకు విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీష్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలిసి దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఎండనక, వాననక.. విద్యకై తప్పక ...!

**శిధిలావస్థ పాఠశాలలోనే తరగతులు...తల్లిదండ్రుల ఆందోళన.**



**కొయ్యూరు, ఆగస్టు, 29, ప్రభాతవార్త**

ఎండనకా, వాననకా. విద్య కై లెక్కచేయక, తప్పక భరిస్తూ, ఎప్పుడు కూలిపోతుందో తెలియని శిథిలావస్థ గల పాఠశాల భవనంలో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న అరుదైన సంఘటనిది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని, బూదరాళ్ల పంచాయతీ, అన్నవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల భవనం పైకప్పు రేకులు ఎగిరిపోవడంతో, విద్యార్థులు ఎండ, వాన లను భరించక తప్పడం లేదు. అయితే భవనం యొక్క గోడలు కూడా రేపో మాపో కూలిపోయే స్థితిలో ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని కోరుతున్నారు.

## ప్రశాంతంగా విద్యా కమిటీ ఎన్నిక..

**నక్కపల్లి, ఆగస్టు, 29, ప్రభాతవార్త**



మండలంలోని గోడిచెర్ల ఎలిమెంటరీ పాఠశాల విద్యా కమిటీ ఎన్నిక ప్రశాంతంగా గురువారం నిర్వహించారు. ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా ఈ పాఠశాల ఎన్నిక వాయిదా పడిన విషయం తెలిసినదే .!ఈ మేరకు ప్రధానోపాధ్యాయులు ఈ ఎన్నికలు నిర్వహించారు పాఠశాల చైర్మన్ గా లొండ జ్యోతి బాబు, ఉపాధ్యక్షులుగా సంచారపు జ్యోతి లు ఎన్నికయ్యారు. వీరితోపాటు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా సర్పంచ్ అల్లు పార్వతి ,భర్త వెంకటరమణ, ఎంపీటీసీ రాము తోపాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు వారిని అభినందించారు.

## జీకేవీదిలో పిఆర్‌టియు నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్ష కార్యదర్శులుగా ముర్ల వెంకటరమణ,కిల్లో వసంత కుమార్ ఏకగ్రీవం**



**గూడెం కొత్తవీధి, ఆగస్టు,29, ప్రభాతవార్త**

మండలంలో ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న పి ఆర్ టి యు అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు యు వి గిరి ఆధ్వర్యంలో రింతాడ జిపియుపి పాఠశాలలో నిర్వహించారు. పరిశీలకులు దాసు ఎన్నికల అధికారిగా మత్యలింగం వ్యవహరించారు. ఈ నూతన కార్యవర్గం ఎన్నికలో అధ్యక్షులుగా ముర్ల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా కిల్లో వసంత్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులుగా గబులంగి వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతామని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని అధ్యక్ష కార్యదర్శులన్నారు. అనంతరం నూతన కమిటీకి ఉపాధ్యాయులు శాలువతో సన్మానించారు.ఈ నూతన కార్యవర్గం ఎన్నికలో అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామరాజు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జై జై అందాము మన తెలుగు భాషకు ఎస్.ఆర్. పాఠశాల డి.జి.ఎమ్.మోహన్ రెడ్డి

**గాజువాక, ఆగస్టు, 29, ప్రభాతవార్త**



తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతిని ఘనంగా నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతం జింక్ మైదానం వద్ద నున్న ఎస్ ఆర్ డిజి పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో డి జి ఎం మోహనరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతిని ప్రతి యేటా ఆగస్టు 29 న తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం అనవాయితి అని అన్నారు. అనంతరం ఎస్.ఆర్. పాఠశాలలో సాంస్కృతిక కార్యకమాలు నిర్వహించారు. చిన్నారులు, బాల బాలికలు అచ్చ తెలుగు వేషధారణలో వచ్చి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశ్వని, ఇంచార్జి లావణ్యరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాష దినోత్సవం



**కసింకోట ఆగస్టు, 29, ప్రభాతవార్త**

మండలంలోని బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జివి రమణ ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగు ఉపాధ్యాయుడు రామానాయుడు మాట్లాడుతూ తెలుగు భాష యొక్క ఉన్నతను, విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అలాగే జాతీయ క్రీడా దినోత్సవం కూడా జరుపుకున్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు గిడుగు : -జేసి డా. అభిషేక్

**పాడేరు, ఆగస్టు, 29, ప్రభాతవార్త**



వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు గిడుగు రామమూర్తి అని జిల్లా సంయుక్త కలెక్టర్ అన్నారు. గురువారం రామమూర్తి జయంతి పురష్కరించుకొని కలెక్టరేట్ లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామమూర్తి చిత్రపటానికి సంయుక్త కలెక్టర్ డా.ఎం.జే, అభిషేక్ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జేసి మాట్లాడుతూ అతనికి దగ్గరలో ఉన్న అడవుల్లో ఉండే సవరల భాష నేర్చుకొని వాళ్ళకు చదువు చెప్పాలనే కోరికతో తెలుగు, సవరభాషలు రెండూ వచ్చిన ఒక సవర వ్యవహర్తను ఇంట్లోనే పెట్టుకొని సవర భాష నేర్చుకున్నాడు. సవరభాషలో పుస్తకాలు వ్రాసి, సొంతడబ్బుతో బళ్ళు పెట్టి, అధ్యాపకుల జీతాలు చెల్లించి, సవరలకు వాళ్ళ భాషలోనే చదువు చెప్పే ఏర్పాట్లు చేశాడు. ప్రభుత్వం ఈ కృషికి మెచ్చి 1913 లో "రావు బహదూర్" బిరుదు ఇచ్చారని జేసి గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి. పద్మావతి, కలెక్టరేట్ ఎఒ ఎం.వి. అప్పారావు, ఉప తహసిల్దార్ చిన్ని కృష్ణ, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్స్ రీడర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి



**గాజువాక, ఆగస్టు, 29, ప్రభాతవార్త**

విద్యుత్ మీటర్స్ రీడర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం పెదగంట్యాడ టౌన్ విద్యుత్ అధికారి దుర్గాప్రసాద్ కు గాజువాక జోన్ విద్యుత్ మీటర్స్ రీడర్ల ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మీటర్స్ రీడర్ల ప్రతినిధులు మాట్లాడుతూ మీటర్ రీడర్స్ కు ఎస్కో ఎకౌంటు కల్పించాలని రెండు మార్లు కాంట్రాక్టర్లకి ఏపీ ఇ పి డి సి ఎల్ ఎండి ఆదేశాలు జారీ చేసిన సంబంధిత కాంట్రాక్టర్స్ అమలు చేయడం లేదని,అలాగే మీటర్ రీడర్లు అందరికీ ఇ ఎస్ ఐ, పి ఎఫ్ అమలు చేయడంలేదని,9ప్లస్2 పనిదినాలు కూడా పెంచడం లేదని దీనివలన రీడర్స్కు అన్యాయం జరుగుతుందని, అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. తక్షణమే మీటర్ రీడర్స్ కు త్వరగా అస్కో అకౌంట్ కల్పించాలని,కాంట్రాక్టర్ ద్వారా సిమ్ములు,రీఛార్జ్ లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. లేనియెడల నిరసనగా 2024 సెప్టెంబర్ నెల బిల్లింగ్ కు సంబంధించి విద్యుత్ మీటర్ల రీడింగ్ తీయ్యకుండా ఆఫ్ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలియజేసారు. తాము విద్యుత్ డిపార్ట్మెంట్ వారికి వ్యతిరేకంగా కాకుండా కేవలం కాంట్రాక్టర్ ని దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమం చేయాలని అనుకుంటున్నామని,విద్యుత్అధికారులు సహకరించి,మద్దతుతెలపాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో ఎన్. శ్రీనివాసరావు, గుప్తా, ఖాన్ ,కొండలరావు,రవికుమార్ తదితరులు ఉన్నారు.

## ఏయూ సుస్థిరమైన , సురక్షితమైన క్యాంపస్ దిశగా సాహసోపేతమైన అడుగులు

**విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త**

సురక్షితమైన మరింత సుస్థిరమైన విద్యా వాతావరణాన్ని సృష్టించే దిశగా ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ గొట్టాపు శశిభూషణరావు నేతృత్వంలో వర్సిటీని ర్యాగింగ్ రహిత డ్రగ్ రహిత , ప్లాస్టిక్ గా మార్చడానికి ఒక మిషన్‌కు నాయకత్వం వహిస్తోంది ఉచిత క్యాంపస్ హెచ్ఆర్డి ఐటి ఎలక్ట్రానిక్స కమ్యూనికేషన్ మంత్రి నారా లోకేష్ దృష్టి నుంచి ప్రేరణ పొందిన ఈ ప్రచారం విద్యార్థులు సిబ్బందిలో భద్రత పరిశుభ్రత పర్యావరణ స్పృమ సంస్కృతిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

**మార్పుకు బహుముఖ విధానం**

ఈకార్యక్రమంలో అగ్రగామిగా ఉన్న ప్రొ.రావు ఈ లక్ష్యాలను విజయవంతంగా అమలు చేసేందుకు బహుముఖ విధానాన్ని అనుసరించారు. ఆరోగ్యకరమైన క్యాంపస్ వాతావరణన్ని నిర్వహించడం ప్రాముఖ్యతను నొక్కి చెప్పే శక్తివంతమైన పోస్టర్ ప్రభావవంతమైన బ్యానర్‌లు సెన్సిటైజేషన్ వర్క్‌షాప్‌లు అవగాహన కల్పించాలి

**ర్యాగింగ్-రహిత క్యాంపస్ గౌరవం చేరికలను పెంపొందించడం**

ర్యాగింగ్ చాలా కాలంగా విద్యాసంస్థల్లో పెనుముప్పుగా ఉంది ఏయూ తన క్యాంపస్ నుంచి ఈ పద్ధతిని నిర్మూలించాలని నిర్ణయించుకుంది. యాంటీ ర్యాగింగ్ వర్క్‌షాప్ లు నిర్వహించడం ద్వారా ప్రత్యేక హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేయడం ద్వారా కొత్త విద్యార్థులు స్వాగతిచబడతారని గౌరవించబడతారని నిర్ధారించడానికి చురుకుగా పని చేస్తోంది.

**డ్రగ్-ఫ్రీ క్యాంపస్ ఆరోగ్యం, శ్రేయస్సు పట్ల నిబద్ధత**

విద్యార్థులలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై పెరుగుతున్న ఆందోళనను కూడా ఈ ప్రచారం పరిష్కరిస్తుంది అవగాహన డ్రైవ్‌లుకౌన్సె లింగ్ సెషన్‌లు స్థానిక అధికారుల సహకారంతో ఏయూ తన క్యాంపస్‌ను డ్రగ్స్ రహితంగా ఉంచడానికి కట్టుబడి ఉంది.

**ప్లాస్టిక్ రహిత క్యాంపస్ సుస్థిరతలో ముందుండి**

ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించే దిశగాప్రపంచవ్యాప్త ఉద్యమానికి అనుగుణంగా ఏయూ క్యాంపస్‌లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికిఖచ్చితమైన చర్యలు తీసుకుంటోంది. పరిపాలన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడం వంటి చర్యలను అమలు చేసింది.

**క్లీన్ గ్రీన్, సస్టైనబుల్ క్యాంపస్ ఏ విజన్ ఫర్ ది ఫ్యూచర్**

ప్రొ.రావు దృష్టి తక్షణ సంస్కరణలకు మించి దీర్ఘకాలిక స్థిరత్వం వరక విస్తరించింది. విశ్వవిద్యాలయం చెట్ల పెంపకం డ్రైవ్‌లు, వ్యర్థాలను వేరుచేసి కార్యక్రమాలు పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగంతో సహా పలు హరిత కార్యక్రమాలను ప్రవేశపెట్టింది.

**ముందున్న రహదారి**

విద్యార్థులు, అధ్యాపకుల నుంచి స్పందన చాలా సానుకూలంగా ఉంది, చాలా మంది ఈకార్యక్రమంలో స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఈప్రయత్నాలను కొనసాగించడంలో ఏయూ ఇతరులు అనుసరించడానికి ఒక నమూనా క్యాంపస్‌గా అవుతుందని రావు అభిప్రాయపడ్డారు.ఇది ప్రారంభం మాత్రమేభవిష్యత్ తరాల విద్యా ర్థులు ముందుకు తీసుకెళ్లే వారసత్వాన్ని సృష్టించడం మా లక్ష్యం అని అన్నారు. యూనివర్సిటీ అడ్మిని స్ట్రేషన్ విద్యార్థులు, కమ్యూనిటీ సంయుక్త ప్రయత్నాలతో ఏయూభద్రత, సుస్థిరత, సమ్మిళితత మార్గదర్శిగా మారుతోంది.

## అయిదేళ్లలో ఒక్కసారి కూడా ప్రభుత్వ పెద్దలు మా గోడు వినలేదు

**మీరు మా వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకోవడం ఆనందంగా ఉంది -పన్నుల భారం తగ్గించి స్టాంప్ డ్యూటీ రీఎంబర్స్‌మెంట్ అందించండి -ముఖాముఖి సమావేశంలో మంత్రి లోకేష్**

**విశాఖపట్నం ఆగస్టు 29, ప్రభాతవార్త**

గత అయిదేళ్లగా మా సమస్యలు పట్టించుకున్న నాధుడే లేడు ఒక్కసారి కుడా ప్రభుత్వ పెద్దలు మా వద్దకు రాలేదని ఐటి పరిశ్రమదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ఐటి అసోసియేషన్ ఆధ్వర్యంన విశాఖ నోవాటెల్ హోటల్‌లో మంత్రి లోకేష్ గురువారం సాయంత్రం ముఖాముఖి సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఐటి పరిశ్రమదారులు మాట్లాడుతూ అయిదేళ్ల తర్వాత మా వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుంటున్నది మీరు మాత్రమే మాకు ఎంతో ఆనందంగా ఉందంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఐటి పరిశ్రమదారులు తమ సమస్యలను తెలియజేశారు. కొత్త ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నందున మరో 10లక్షల చదరపు అడుగులు అవసరం అవుతుంది. కాపులుప్పాడ లే అవుట్ ను అభివృద్ధి చేసిఐటి పరిశ్రమలకు కేటాయించాలి గత అయిదేళ్లలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయి. విపరీతంగా పను ్నల భారం మోపారు. రైల్వే జోన్‌ను సాధ్యమైనంతా త్వరగా ఏర్పాటు చేయాలి. ఎవిజిసి పాలసీ తెచ్చి గేమింగ్ యానిమేషన్ రంగాలను ప్రోత్సహించాలి డిజిటల్ ఇన్ ఫ్రా అభివృద్ధి చేసి డిజిటల్ ట్రాన్సఫర్మేషన్‌కు కృషిచేయాలి ఐటిలో తిరుపతిపై కూడా దృషి సారించాలి.యువతలో కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఎలనిటికల్ స్కిల్స్ పెంపుదలకు కృషి చేయాలి

**ఈడిబి ద్వారా ఐటి సమస్యలను పరిష్కారిస్తాం**

సమర్ధవంతలైన వ్యక్తులతో ఎపి ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ని ఏర్పాటు చేసయబోతున్నాం ఐటి పరిశ్రమదారులకు ఏ సమస్య వచ్చిన వారు వెంటనే సమస్యను పరిష్కరిస్తారని మంత్రి భరోసా ఇచ్చారు. రాయితీపై భూకేటియింపులపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం విద్యుత్, ఇతర పన్నుల భారాలపై సమీక్షించి ఉపశమనం కలిగిస్తాం. గతంలో టిసిఎల్ డిక్సన్ జోహో వంటి పరిశ్రమలను తెచ్చిన విధంగానే అక్కడకు రప్పిస్తాం రాష్ట్రంలో అతిపెద్ద టాక్స్ పేయిర్ అయిన అమర్‌రాజాను గత ప్రభుత్వం వేధించి ఇబ్బందులకు గురి చేసింది. పరిశ్రమదారుల్లో నమ్మకం పెంచేందుకు కృషిచేస్తాం తిరుపతిలో కొత్తగా ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు రాబోతున్నాయి. ఎంఎస్ఎంఇ రంగాన్ని కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి చెయాలని నిర్ణయించాం ఈరంగంలో ఏడాదికి 5లక్షల ఉద్యోగులు కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నాం అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ప్రభుత్వం లక్ష్యానికి ఐటి రంగ ప్రముఖులు సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో ఎపి ఐటి అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు శ్రీధర్ ప్రసాద్ ఇన్ఫోసిస్ ప్రతినిది సురేష్, ఐటి కంపెనీల ప్రతినిధులు కార్తీక్ కిరణ్, మల్లిక, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మరో ఇద్దరు విద్యార్థులకు లక్ష రూపాయల ఆర్థికసహాయం



పాడేరు, ఆగస్టు, 29, ప్రభాతవార్త

ఇటీవల విద్యార్థులు తీసుకున్న ఆహారం విషతుల్యమై ఆసుపత్రుల్లో చేరి డిశ్చార్జ్ అయిన మరో ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 50 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని డి.ఆర్.ఓ బి. పద్మావతి చెక్కుల రూపంలో అందజేశారు. ఈనెల 17వ తేదీన అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాస పట్నం గ్రామంలో ఒక అనాధ ఆశ్రమంలో తీసుకున్న ఆహారం విశతుల్యంగా మారి ముగ్గురు విద్యార్థులు చనిపోయిన విషయం. మిగిలిన విద్యార్థులందరూ వివిధ ఆస్పత్రుల్లో జాయిన్ అయిన విషయం కూడా విధితమే. మృతి చెందిన విద్యార్థుల కుటుంబీకులకు ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయలు చొప్పున ఎక్స్ గ్రేషియో అందించడం జరిగింది. అదేవిధంగా, తీవ్ర సమస్య ఎదుర్కొంటున్న 44 మందికి ప్రభుత్వం యాభై వేల రూపాయలు చొప్పున ఆర్థిక పరిహారాన్ని అందజేసింది. అందులో భాగంగా చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన మర్రి రంజిత్, కొర్ర సుశాంత్ కుటుంబ సభ్యులకు గురువారం డిఆర్ఓ తన చాంబర్ లో చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ, ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అనుమతులు లేని అనధికార వసతి గృహాలలో చేరవద్దని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులు, సంరక్షకులను కోరారు.

## సాంప్రదాయ కోలాటంపై ఉచిత శిక్షణ

రాజవొమ్మంగి ఆగస్టు, 29, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామంలో శ్రీ విజయ దుర్గ కొలాట భజన మండలి నిర్వాహకులు కొప్పిలి లక్ష్మి ఆధ్వర్యంలో సాంప్రదాయ కొలాటం పై ఉచిత శిక్షణ ను ఇస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధ్యాస సాహితి ప్రాజెక్టు లో శిక్షణ ను పొందటం జరిగిందని లక్ష్మి అన్నారు. గత నాలుగు సంవత్సరాలు గా జడ్డంగి పి. హెచ్.సి ఎదురుగా గల వారి నివాస ప్రాంతంలో శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. సాంప్రదాయ దుస్తులు ధరించి కొలాటం ను ఎలా ప్రదర్శించాలో నెలరోజులు పాటు ఒక్కో బ్యాచ్ కు శిక్షణ ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో కె.సత్యనారాయణ రెడ్డి, లక్ష్మి, బృందం పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో తెలుగు భాషా దినోత్సవం



రాజవొమ్మంగి ఆగస్టు, 29, ప్రభాతవార్త

రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం హెచ్.ఎం. డి.వి.గోపాలకృష్ణ అధ్యక్షత న తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవం కార్యక్రమాలు జరిగాయి. ముఖ్య అతిధి గా విచ్చేసిన మండల విద్యాధికారి కె.వి.వి.సత్యనారాయణ దొర మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు. దేశ భాషలను తెలుగు లెస్స అని అన్నారు. క్రీడలు వలన శరీర ఆరోగ్యంతో బాటు అనేక ఉద్యోగ అవకాశాల్లో క్రీడలకు ప్రాముఖ్యత ఉందన్నారు.. ఆటల పోటీలు, వ్యాసరచన, వకృత్వం పోటీల్లో విజేతలకు బహుమతులను యం. ఇ. ఓ అందించి అభినందించారు. ఈకార్య క్రమంలో హెచ్.ఎం. డి.వి.గోపాలకృష్ణ, యం. ఇ. ఓ కె.వి.వి.సత్యనారాయణ దొర, సి.ఆర్పీ డి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్ బాబు, రేష్మ, నాగరాజు, కొండబాబు, వెంకటరమణ, అప్పారావు, బొజ్జయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడల ర్యాంకింగ్స్‌లో కేథరిన్‌కు రెండవ స్థానం

భీమునిపట్నం ఆగస్టు, 29, ప్రభాతవార్త



జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని 2023-24 విద్యా సంవత్సరంలో స్కూల్ గేమ్స్ లో అత్యంత ప్రతిభ చూపిన ఐదు పాఠశాలలకు నేడు విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం లో జరిగిన కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్ శ్రీ ఎం.ఎన్. హరేంధీర ప్రసాద్ చేతుల మీదుగా క్రీడా ప్రతిభా పురస్కారాలను అందజేశారు. దీనిలో భాగంగా స్థానిక కేథరిన్ స్కూలుకు జిల్లా స్థాయిలో రెండవ స్థానం లభించిందని విద్యా సంస్థల అధినేత శ్రీ ఆలివర్ రాయి తెలియజేశారు ప్రభుత్వం వారు అందజేసిన క్రీడా ప్రోత్సాహ కార్యక్రమాన్ని బట్టి హర్షం వ్యక్తం చేశారు. ఫుట్బాల్, కరాటే, బేస్ బాల్, నెట్ బాల్, బుగ్బి, సాఫ్ట్ బాల్, కరాటే క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులను, సిబ్బందిని ప్రశంసించారు. మొదటి స్థానంలో జిల్లా హై స్కూల్, కనితి, గాజువాక మండలం (180 పాయింట్స్) రెండవ స్థానంలో కేథరిన్ స్కూల్ భీమునిపట్నం మండలం (161 పాయింట్స్) మూడో స్థానంలో జిల్లా పరిషత్ హై స్కూల్, రామవరం, ఆనందపురం మండలం (100 పాయింట్స్) నాలుగో స్థానంలో సన్ స్కూల్, భీమునిపట్నం మండలం (96 పాయింట్స్) ఐదవ స్థానంలో గ్లోబ్ స్కూల్, మధురవాడ, చిన్నగదిలి మండలం (74 పాయింట్స్) పాఠశాలల్లో విద్యార్థుల సమగ్రాభివృద్ధిలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయి అని గుర్తించి కేథరిన్ లో వాటికీ కావాల్సిన ప్రోత్సాహం మరియు వసతులు ఏర్పాటు చేసాం అని ఆలివర్ రాయి అన్నారు. మానసిక శ్రేయస్సును ప్రోత్సహించడానికి ఒత్తిడి, ఆందోళన, నిరాశను తగ్గించడంతోపాటు విద్యార్థులు శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడం, సమన్వయాన్ని అభివృద్ధి చేయడం,. స్థూలకాయాన్ని తగ్గించడంలో క్రీడలు సహాయ పడతాయని వ్యక్తం చేసారు. క్రీడలలో ప్రాధాన్యత ఇవ్వడం వలన క్రమశిక్షణ, బాధ్యత మరియు సమయ నిర్వహణ నైపుణ్యాలను కలిగిస్తాయి విద్యార్థులు ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం మరియు విజయాన్ని సాధించడంలో సహాయపడతాయి కనుక కేథరిన్ క్రీడలకు పెద్ద పీట వేస్తుంది అన్నారు. స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి సౌజన్య, స్పోర్ట్స్ hod శ్రీ అనిల్ , పి. ఈ. టి లు శ్రీ బాలు, రాజు కలెక్టర్ ద్వారా క్రీడా ప్రతిభా అవార్డును అందుకున్నారు.

## ప్రశాంతంగా గొడిచెర్ల హైస్కూల్ కమిటీ చైర్మన్ ఎన్నిక...



నక్కపల్లి, ఆగస్టు, 29, ప్రభాతవార్త

మండలంలోని గొడిచెర్ల ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవంగా గురువారం జరిగింది. కమిటీ చైర్మన్ గా రేఖ రమణ వైస్ చైర్మన్ గా మంతెన మహాలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్ రమణ వైస్ చైర్మన్ గా మంతెన మహాలక్ష్మి లను మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, టిడిపి జిల్లా నాయకులు నాగేశ్వర రాఘవులు, మాజీ సర్పంచ్ ప్రగడ జగదీష్ లు అభినందించారు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## రాష్ట్రంలో పడకేస్తున్న ప్రజారోగ్యం

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాష్ట్రమంతా పర్యటించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు



మాధవధార, ఆగస్టు, 29, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజారోగ్యం పడకేస్తున్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. పారిశుధ్య నిర్వహణ,దోమల నియంత్రణలో రాష్ట్ర యంత్రాంగం నిర్లక్ష్యంతో విష జ్వరాలు పంజా విసురుతున్నాయని అన్నారు.ప్రజారోగ్యంతో పాటుగా సామాన్యులు ఉపాధిని కూడా అవి దెబ్బతీస్తున్నాయి. కొన్నిచోట్ల ఇంటిల్లిపాదీ జ్వరాలు పాలవడంతో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి.గిరిజన ప్రాంతాలలో మలేరియా,మిగతా రాష్ట్రాలలో డెంగ్యూ,చికెన్ గునియా కోరలు చాస్తున్నాయి.వారం రోజులు నుంచి ట్రిపుల్ ఐటి నూజివీడులో 1000మంది విద్యార్థులు జ్వరాలు,వాంతులతో నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వసతులు కొరవడడంతో చాలా మంది అనివార్యంగా ప్రైవేట్ ఆసుపత్రులు ఆశ్రయిస్తున్నారు.దాంతో కుటుంబాలకు ఆర్థికంగా చితికిపోతున్నాయి.డెంగ్యూ పరీక్షల పేరుతో ప్రైవేట్ ల్యాబ్ లు ఇష్టానుసారంగా దండుకుంటున్నాయి. ఈ దోపిడీకి అడ్డు కట్టలేదంటే ప్రభుత్వం బాధ్యత.ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యసిబ్బంది నిత్యం అందుబాటులో ఉండేలా చూడాలి..జనావాసాల్లో చెత్త కుప్పలు యుద్ధ ప్రాతిపదికన తొలగించి,మురుగు నీటి కాలువలు శుభ్రం చేయాలి అప్పుడే విష జ్వరాల వ్యాప్తిని అడ్డుకోవడం వీలు అవుతుందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విష జ్వరాల వ్యాప్తిని అరికట్టేలా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరుతున్నట్లు తెలిపారు.

## మహిళా పోలీస్ స్టేషన్ ఏసీపీగా పెంటారావు బాధ్యతల స్వీకరణ



విశాఖ క్రైమ్, ఆగస్టు, 29, ప్రభాతవార్త

విశాఖ నగరంలోని మహిళా పోలీస్ స్టేషన్ ఏసీపీగా సీహెచ్ పెంటారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మొన్నటి వరకు ఇక్కడ ఏసీపీగా పని చేసిన సి హెచ్ వివేకానంద కు శ్రీకాకుళం డీఎస్పీగా బదిలీ కావడంతో 1991వ బ్యాచ్ కు చెందిన పెంటారావును ఇక్కడకు స్థానచలనం కలిగించి. పెంటారావు గతంలో విశాఖ సిటీ పోలీస్ శాఖలో పలు హోదాల్లో విధులు నిర్వహించారు. నేరవిభాగ జోన్-2 ఏసీపీగాను పని చేశారు. ఈ సందర్భంగా ఏసిపి పెంటారావు మాట్లాడుతూ మహిళలకు ఎలాంటి ఇబ్బందులెదురైనా పోలీసుల్ని ఆశ్రయించవచ్చని, పెండింగ్ కేసుల్ని త్వరితగతిన పరిష్కరించేందుకు సిబ్బంది సహకారంతో తనవంతు కృషి చేస్తానని అన్నారు. మహిళలు ఇంట, బయట ఎదుర్కొంటున్న సమస్యలకు మహిళా పోలీస్ స్టేషన్లో తక్షణ పరిష్కారం లభిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం, శారీరకదారుఢ్యం...!

మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం

కొయ్యూరు, ఆగస్టు, 29, ప్రభాతవార్త



క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం కలుగుతుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఆగస్టు 29న హాకీ క్రీడా మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా గురువారం మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. కృష్ణ మాట్లాడుతూ- క్రీడలు శరీర ధారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా కలుగజేస్తాయన్నారు అలాగే వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మహాలక్ష్మి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందిస్తాయన్నారు. ఫిజికల్ డైరెక్టర్ ఎల్. రమణమ్మ జాతీయ క్రీడా దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విద్యార్థులకు ప్రిన్సిపల్ డాక్టర్ బి.కృష్ణ చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి మంగమ్మ, బి.కుమారి, డాక్టర్ శ్రీవిద్య, డాక్టర్ రాజబాబు, డాక్టర్ పుష్ప, డాక్టర్ శ్రీనివాస్, పి వెంకటరమణ, బి శేఖర్, భువనేశ్వరి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**ఘనంగా తెలుగు భాషా దినోత్సవం :**

కాగా కాగా గురువారం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి. కృష్ణ వైస్ ప్రిన్సిపల్ మహాలక్ష్మి, అధ్యాపకులు శ్రీదేవి, మంగమ్మ, పుష్ప, కుమారి పాల్గొని తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను, మాతృభాష యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.

## ఒకరోజు ముందుగానే సామాజిక పెన్షన్లు...!

సెప్టెంబర్ నెల పెన్షన్లు రేపే పంపిణీ- వెల్ఫేర్ అసిస్టెంట్ రాజబాబు



కొయ్యూరు, ఆగస్టు, 29, ప్రభాతవార్త

సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ మేరకు ఈనెల 31 శనివారం సామాజిక పెన్షన్లు పంపిణీ చేయనున్నట్టు మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం వెల్ఫేర్ అసిస్టెంట్ రాజబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెలా 1వ తేదీన పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఈనెల 31వ తేదీన శనివారం పంపిణీ చేయాలని గురువారం ప్రభుత్వం ప్రకటన విడుదల చేసిందన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం కావడం, ఆ రోజు ఉద్యోగులకు సెలవు దినం కావడంతో ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఏ కారణం చేతనైనా 31వ తేదీన పెన్షన్లు అందకపోతే సెప్టెంబర్ 2వ తేదీన (సోమవారం) అందరికీ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు.

## ఉపాధ్యాయులకు బోధనేతర పనులు మినహాయించాలి: యుటిఎఫ్ డిమాండ్



పాడేరు, ఆగస్టు, 29, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు కు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని అల్లూరి జిల్లా యుటిఎఫ్ శాఖ కలిసి వినతి పత్రం అందజేశారు. ఉపాధ్యాయులను బోధ నేతర కార్యక్రమాలు మరియు సమాజంలో గురువు స్థాయిని దిగజార్చే లాంటి బాత్రుం ఫోటోలు తీయించడం వంటి పనులు ప్రభుత్వం విరమించుకోవాలని మరియు గూగుల్ సీట్ నింపడం వంటి బోధనేతర పనులు ఉపాధ్యాయుల నుంచి తప్పించాలని తెలియజేయడమైనది. అలాగే వర్క్ అడ్జస్ట్మెంట్ లో జరిగిన తప్పిదాలను సరిచేయాలని కోరడమైది. డీఈఓ ని కలిసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు, సహ అధ్యక్షులు చీకటి నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి పి.దేముడు , జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ కన్నయ్య, జి. సతీష్, ఈశ్వరరావు నాయుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థ భవనంలోనే విద్యా బోధన - ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 29, ప్రభాతవార్త



: మండలం గల సాగర పంచాయతీ టిక్కిలిబెడ్డ గ్రామంలో.ప్రభుత్వ పాఠశాల శిధిలవస్థకు చేరుకుంది. ఈ భవనంలోనే విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్య బోధన అందిస్తున్నారు. పాఠశాలలో సుమారు 25 మంది పైబడి విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామస్తులు గత వైసిపి ప్రభుత్వం హయాంలో నూతన పాఠశాల భవనంకు ప్రతిపాదన పెట్టాము కాని మంజూరు కాలేదు అని పేర్కొన్నారు.ఇప్పుడు నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం పాఠశా భవనం నిర్మించాలని కోరారు. పాఠశాల భవనం రేకుల పైనుంచి రంధ్రాలు ఏర్పడడంతో వర్షపు నీరు విద్యార్థుల పైన కారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నూతన పాఠశాల భవనం నిర్మించాలని ప్రధానోపాధ్యాయులు. గ్రామ ప్రజలు కోరారు

## కొప్పిశెట్టి పరామర్శ



నక్కపల్లి, ఆగస్టు, 29, ప్రభాతవార్త

నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో టిడిపి నాయకులు గూడిపయ్య పిల్లలు అనారోగ్యం ఉన్న విషయం తెలుసుకున్న టిడిపి మండల శాఖ అధ్యక్షులు వెంకటేష్ అక్కడకు చేరుకొని వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు కోరారు. వెంకటేష్ తో పాటు పరామర్శించిన వారిలో జగన్నాధపురం నానాజీ, బాబాయ్ హొటల్ వాసు ఉన్నారు.

## సవరభాషకు వ్యాకరణాన్ని అందించిన మహోన్నత వ్యక్తి గిడుగు రామ్మూర్తి

గాజువాక, ఆగస్టు, 29, ప్రభాతవార్త



గ్రాంధిక తెలుగు భాషను వ్యవహారిక భాషగా తీర్చిదిద్దిన గిడుగు రామ్మూర్తి పంతులు అభినందనీయులని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో గురువారం నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవం లో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ - సవర భాషకు వ్యాకరణాన్ని అందించిన మహోన్నత వ్యక్తి గిడుగు రామ్మూర్తి అని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ మాట్లాడుతూ- గిరిజన ప్రాంతాలలో గిడుగు రామ్మూర్తి పంతులు విరివిగా పర్యటించి, వారి భాషను నేర్చుకొని ఆంగ్లంలో దానికి నిఘంటువును తయారు చేశారని అన్నారు. గొప్ప చరిత్రకారుడు,భాషా శాస్త్రవేత్త అయిన గిడుగు రామ్మూర్తి ఆంధ్రులు గర్వించదగ్గ వ్యక్తి అని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి మాట్లాడుతూ- గిడుగు రామ్మూర్తి పంతులుగారు చేసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. నేటి యువత, విద్యార్థులు ఆయన గురించి తెలుసుకోవాలని అన్నారు. అంతకుముందు గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూల మాలలు వేసి అంతా నివాళి అర్పించారు. సమావేశంలో స్కూలు విద్యార్థులు, స్థానిక యువత, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## 31న పింఛన్లు పంపిణీ

అనకాపల్లి, ఆగస్టు, 29, ప్రభాతవార్త

ప్రతి నెల ఒకటో తేదీన "పేదల సేవలో" కార్యక్రమం క్రింద పంపిణీ చేసే "ఎన్టీఆర్ భరోసా పెన్షన్" లను ఒకరోజు ముందుగానే ఈనెల 31వ తేదీ (శనివారం) ఉదయం 6-00 గంటల నుండి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడానికి అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శచీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే ఈనెల 31వ తేదీనే పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ విషయాన్ని పింఛను దారులు గమనించి ఈ నెల 31వ తేదీన ఇంటి వద్దనే ఉండి పించన్లు పొందాలని, ఏదైనా కారణం చేత ఆరోజు పింఛన్ పొందని వారు సెప్టెంబర్ 2వ తేదీ (సోమవారం)పింఛన్ పొందడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

## హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

మెస్ చార్జ్ లు నెలకు రూ. 2500 పెంచి మంచి పౌష్టికాహారం అందించాలి:



రిలే నిరాహార దీక్ష విజయవంతం:

పాడేరు, ఆగస్టు, 29, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ గిరిజన, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల27,28,29 రాష్ట్ర వ్యాప్త రిలే నిరాహార దీక్షలకు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు నిచ్చారు. ఇందులో భాగంగా గురువారం పాడేరులో ఐ టి డి ఎ వద్ద ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె రాజశేఖర్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను విజయవంతం చేశారు. ఈ దీక్ష కార్యక్రమానికి ఏ ఐ ఎస్ ఎఫ్ మజీ నాయకులు రాజుబాబు, అమర్ ప్రారంభించారు. ఈ దీక్షకు ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఫణింద్ర కుమార్ పాల్గొని విద్యార్థిని,విద్యార్థులతో మాట్లాడుతూ గిరిజన సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులకు పెండింగ్లో ఉన్నటువంటి మెస్, కాస్మోటిక్, ట్రాంకు పెట్టెలు, మరియు ఖాళీగా ఉన్న కుక్, కామాటి, వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలన్నారు, హాస్టల్ కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు , అదేవిధంగా జిల్లాలో కూడా 29వ తేది రిలే నిరసన దీక్షను చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి గిరిజన హాస్టల్స్ లో మెడికల్ సిబ్బందిని నియమించి న్యాయం చేయాలన్నారు. రాష్ట్రప్రభుత్వం హాస్టల్లో చదువుతున్నటు వంటి విద్యార్థులకు రోజుకి 33 రూపాయలు మాత్రమే ఇస్తున్నరన్నారు. అన్న క్యాంటీన్లో ఒక వ్యక్తికి రోజుకి 90 రూపాయలు ఖర్చు పెడుతోంది ప్రభుత్వం అన్నారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు. శిదిల వ్యవస్థ లో ఉన్నా భవనాలు కూల్చి నూతన భవనాలు నిర్మించాలి. పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో నోట్ బుక్స్ సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు వి. కృష్ణరావు, పి. చిన్నాబాబు. మంజుల, శిరీష, జి. తనీష్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేపు మండలానికి ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు

కొయ్యూరు, ఆగస్టు, 29, ప్రభాతవార్త



ఈనెల 31 శనివారం పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మండలానికి విచ్చేయనున్నట్టు ఎంపీపీ బడుగు రమేష్, జడ్పీటీసీ వారా నూకరాజు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తొలిసారి మండలానికి విచ్చేయుచున్న పాడేరు శాసనసభ్యులు విశ్వేశ్వర రాజుకు మండల పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికేందుకు తరలిరావాలని వారు ఈ ప్రకటనలో కోరారు.

## పోలీస్‌శాఖ యువత కోసం వినూత్న రీతిలో ఒక కొత్త ప్రయోగం




లుక్, ఎక్స్ ప్లోర్,నేచూర్,షో కేష్

పాడేరు, ఆగస్టు, 29, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పోలీస్ శాఖ జిల్లాలోని యువతను ప్రోత్సహించి, యువతలోని నైపుణ్యాన్ని వెలికి తీసి, వారిని ఆకట్టుకునే దిశగా, వినూత్న రీతిలో ఒక కొత్త ప్రయోగం లుక్, ఎక్స్ ప్లోర్,నేచూర్,షో కేష్ పేరిట ఒక కొత్త ఫోటో గ్రాఫి కాంటెస్ట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అందులో భాగంగా యువత ప్రకృతికి మనిషికి మధ్య ఉన్న సంబంధాన్ని, అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న ప్రకృతి సోయగాలు, గిరిజన సంప్రదాయాలు మరియు వారి జీవన స్థితి, జిల్లా లో జరిగే అభివృది, అగచాట్లు, మీ చుట్టూ జరిగే మంచి చెడు కార్యక్రమాలు గురించి, అల్లూరి జిల్లా ప్రత్యేకతను తెలిపే చిత్రాలను చిత్రీకరించి పోలీసు శాఖ ఇచ్చిన Instagram (@asrdistpolice.100), X (@asrpolice100) లింకులకు షేర్ చేయమని మరియు ఈ ప్రొఫైల్ ని ట్యాగ్ చేయమని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ కోరారు.ఇలా షేర్ చేసిన చిత్రాలలో ఒక మంచి చిత్రాన్ని ప్రతినెల మొదటి వారంలో ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా అమిత్ బర్ధర్ పెర్కొన్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

చింతూరు, ఆగస్టు, 29, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రధానచార్యులు డా. కె. రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొలుత గిడుగు రామ్మూర్తి పంతుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి తెలుగు శాఖధిపతి కె. శ్రీదేవి మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు గారి జయంతి నే ఎందుకు తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకుంటారో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగు భాష పట్ల పాశ్చాత్యులు ఎనలేని సేవ చేశారని, మన జాతీయ స్థాయిలో కూడా తెలుగునకు ప్రాధాన్యం ఇస్తున్నారని, కావున అమృతం వంటి అమ్మ భాషను మరవకూడదని తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముల్లిశేఖర్ మాట్లాడుతూ మనసుకు హత్తుకొనే భావం మన తెలుగు భాషలో ఉందని, పరభాష వ్యామోహంతో తల్లి భాషను మరవ వద్దని తెలియజేశారు. ఈ సందర్భంగా కవి నూనె రమేష్ మాట్లాడుతూ "తెలుగు అంటే"అనే కవితను చదివి, అమ్మ భాషను మరిచిపోతే జరిగే పరిణామాలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థినీ,విద్యార్థులకు వ్యాసరచన , పద్య పఠనం పోటీలు నిర్వహించి, ఆ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.వై. పద్మ, ఆర్.సిహెచ్. నాగేశ్వరరావు, కె. శకుంతల, కె. శైలజ, ఎస్. అప్పనమ్మ, కె. శ్రీలక్ష్మి, సి.హెచ్. రాజాబాబు, ఆర్. మౌనిక, జి. సాయికుమార్, తదితర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



నక్కపల్లి, ఆగస్టు, 29, ప్రభాతవార్త

నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శివయ్య ఈ కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు. క్రీడా దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో ఏర్పాటు చేసిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఇది ఇలా ఉండగా మండలంలోని అన్ని పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఆయా తెలుగు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పిడి కె.దుర్గారావు తెలుగు లెక్చరర్ గణేష్,ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగల్‌విండో పోర్టల్ ప్రారంభం

గతంలో ఉన్న విఘ్నాలు తొలగింపు - సింగిల్ విండొతో మంటపాలకు అనుమతులు

రాష్ట్ర హెంమంత్రి వంగలపూడి అనిత





విశాఖ క్రైమ్, ఆగస్టు, 29, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినాయక చవితి పండుగ సందర్భంగా కానుక ఇచ్చిందని ఏపి హెంమంత్రి వంగలపూడి అనిత అన్నారు.. వినాయక మండపాలు ఏర్పాటు చేయు ప్రజల కోసం ప్రత్యేకంగా ఒక సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకుని వచ్చామని సర్క్యూట్ హౌస్ లో ఏర్పాటు చేసిన మీడీయా సమావేశంలో ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇంతకు ముందు వినాయక మండపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక శాఖ, పురపాలక శాఖ, విద్యుత్ శాఖ మరియు పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర (ఎన్.ఓ.సి)పత్రం తీసుకోవలసి ఉండేదన్నారు. దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగవలసి వచ్చేదనీ, ప్రజల వెసులుబాటు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం రూపొందించిందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలు 7995095800 మొబైల్ నంబర్ కు వాట్సాప్ ద్వారా హాయ్ అని సందేశం పంపిస్తే చాలు, నిరభ్యంతర పత్రం కోసం అనుసరించవలసిన ప్రక్రియ మొత్తం వాట్సాప్ ద్వారా ప్రజల యొక్క మొబైల్ ఫోన్ కు వస్తుందన్నారు. ఆ తరువాత ప్రజలు %స్త్రుఖఅవంస్త్రభ్-ఖజ.అవ్% అనే వెబ్సైట్ నందు గణేష్ మండపం ఏర్పాటు చేయదలచిన కమిటి సభ్యుల వివరాలు, మండపం ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ పోలీసు స్టేషన్ పరిధి లోకి వస్తుంది! విగ్రహం ఎత్తు, మంటపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ఠ ఏ రోజు జరుగుతుంది! నిమజ్జనం ఎక్కడ ఏ సమయం లో చేస్తారు! ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు! వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్.హెచ్.ఓ ఇంస్పెక్టర్ కి వెళ్తుంది. ఎస్.హెచ్.ఓ ఆధ్వర్యంలో పురపాలక శాఖ, అగ్ని మాపక శాఖ, విద్యుత్ శాఖల యొక్క సిబ్బంది ఒక బృందంగా ఏర్పడి మంటపం ఏర్పాటు చేయు ప్రదేశమును సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సానుకూలంగా ఉంటే క్యూ.ఆర్ కోడ్ తో కూడిన నిరభ్యంతర పత్రం జారీ చేస్తారన్నారు. అనుమతికి అవసరం అయిన రుసుము వివరాలు తెలియచేస్తారన్నారు. ప్రజలు వారికి దగ్గరలో ఉన్న మీసేవ కేంద్రము నందు తగిన రుసుమును చెల్లించి ఆ రసీదును వెబ్సైట్ లో అప్లోడ్ చేసినయెడల ఎస్.హెచ్.ఓ వాటిని పరిశీలించి వెంటనే నిరభ్యంతర పత్రమును జారీ చేస్తారన్నారు. ఈ నిరభ్యంతర పత్రాన్ని ప్రింట్ తీసి గణేష్ మంటపంలో ఉంచితే పోలీసులు సందర్శన సమయములో క్యూ.ఆర్ కోడ్ ని స్కాన్ చేసి తనిఖీ అనుమతులు చేస్తారన్నారు...ప్రజలు మంటప నిర్వాహకులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా తగిన మార్గదర్శకాలు రూపొందించామని ప్రభుత్వం అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకున్నామన్నారు..ఈ సమావేశంలో విశాఖ సీపీ శంఖబ్రత,జాయింట్ సిపి ఫకీరప్ప పాల్గొన్నారు..

## హుకుంపేట పిహెచ్‌సీ

### సందర్శించినజోనల్ మలేరియా అధికారి డాక్టర్ శాంతి ప్రభ

పాడేరు, ఆగస్టు, 29, ప్రభాతవార్త



విశాఖపట్నం జోనల్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ శాంతి ప్రభ గురువారం అల్లూరి జిల్లా హుకుంపేట పి.హెచ్ సీ సందర్శించారు. గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ ఆశ్రమ పాఠశాల, హుకుంపేటను విజిట్ చేసి విద్యార్థుల ఆరోగ్యం మరియు జ్వరాల పట్ల ఆరా తీసారు. అడ్డుమండ గ్రామంలో మలేరియా పాజిటివ్ కేసు ఇంటి వద్దకు వెళ్లి అందుతున్న ట్రీట్మెంట్ గురించి అడిగి తెలుసుకున్నారు. సెకెండ్ రౌండ్ స్ప్రేయింగ్ జరుగుతున్న వివరాలను గురించి ఆరా తీసారు.మలేరియా జ్వరాల పట్ల వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు మలేరియా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని మలేరియా స్ప్రేయింగ్ ముందుగా నిర్ణయించుకున్న ప్రణాళికా ప్రకారం ఉండాలని జోనల్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ శాంతి ప్రభ ఆదేశించారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం... ద్యాన్ చంద్ జన్మదిన వేడుకలు..





నక్కపల్లి, ఆగస్టు, 29, ప్రభాతవార్త

నక్కపల్లి మండల కేంద్రం లో ఉన్న ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా బిఎస్ హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, కార్యదర్శి కొల్నాటి, తాతాజీ, కోచ్ రాంబాబు, జాతీయ క్రీడాకారుడు రామచంద్ర రావు ల ఆధ్వర్యంలో హాకీ మాంత్రికుడు మేజర్ ద్యాన్ చంద్ 119 వ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముందుగా ద్యాన్ చంద్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు, క్రీడాకారులు, నాయకులు సమక్షంలో కేక్ కట్ చేశారు.అనంతరం ఇటీవల జాతీయ స్థాయి లో హాకీ టోర్నమెంట్ లో గెలిపొందిన హాకీ క్రీడాకారులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు. నాయకులు మాట్లాడుతూ భారత దేశానికీ హాకీ క్రీడకు ద్యాన్ చంద్ చేసిన సేవలును కొనియాడారు. భారత దేశానికీ ఓలింపిక్స్ లో మూడు సార్లు స్వర్ణం తెచ్చిన ఘనత ద్యాన్ చంద్ కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ సర్పంచ్ వీసం రాజు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీ, జనసేన మండల అధ్యక్షులు నానిబాబు,హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రాణి లలిత,ఉపాధ్యాయులు తోడపు వెంకట రమణ, టి.సుంద్రరావుచౌదరి. ఎస్.వి.ఏస్ లక్ష్మి,రజిత్, ముద్దా శ్రీనివాసరావు, రవి, పినపోతుల శ్రీను, రామకృష్ణ, శివాజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

పాడేరు, ఆగస్టు, 29, ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా విభాగము మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ముందుగా హాకీ పితామహుడు మేజర్ ధ్యాన్చుంద్ ఫోటోకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టబ్బాయి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 29వ తేదీన మేజర్ ధ్యాన్చుంద్ పుట్టినరోజున జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటామని అలాగే విద్యార్థిని విద్యార్థులు క్రీడల పై ఆసక్తి పెంచుకోవాలని మరియు క్రీడల వలన మానసికమైన ఉల్లాసము ఏకాగ్రతను పెంచేందుకు దోహద పడతాయన్నారు. ప్రతి ఒక్కరూ రోజులో ఒక గంట శారీరక అలసటతో కూడిన వ్యాయామం చేయాలని సూచించారు. ఇటీవల హర్యానాలో జరిగిన కుస్తీ పోటీలలో ప్రతిభ కనబరిచిన సెకండ్ బిఏ విద్యార్థులు రమణ రాజులకు కాంస్యం మెడల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడా విభాగపతి కే ప్రసాద్ నాయుడు , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తుఫాను కారణంగా అధికారులను అప్రమత్తం చేసిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం, ఆగస్టు, 29, ప్రభాతవార్త

నగరంలో తుఫాను కారణంగా భారీ వర్షాలు పడుతున్న దృష్ట్యా నగర ప్రజలకు ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ అధికారులను ఆదేశిస్తూ, పలు విభాగాధిపతులను అప్రమత్తం చేస్తు ఉత్తర్వులు జారీ చేయడమైనదని గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు విశాఖలో విస్తృతంగా పడుతున్న దృష్ట్యా నగర ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా విభాగాదిపతులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నగరంలో ప్రస్తుతం భారీ వర్షాలు పడుతున్నందున జీవీఎంసీ అడిషనల్ కమిషనర్-1 పర్యవేక్షణలో జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సిటీ ఆపరేషన్ సెంటర్లో 24 గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంజినీరింగ్ విభాగాదిపతులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది సమన్వయం తో కొండవాలు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, నిరంతరం తాగునీటికి అంతరాయం కలుగకుండా చూడాలని, ఓవర్ హెడ్ ట్యాంకులు, సర్వీస్ రిజర్వాయర్లలో గరిష్ట స్థాయిలో నీటి నిలువలు ఉంచుకోవాలని, నీటి వనరుల వద్ద క్లోరినేషన్ నిర్వహించడం, గెడ్డలు, కాలువలు లలో వ్యర్ధాలు నిల్వ లేకుండా చూడాలని, అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా ముందస్తుగా మ్యాన్ హోల్ పై మూతలు సరిచేయాలని ఆదేశించారు. ప్రజారోగ్యవిభాగాధికారులు కాలువలు శుభ్రం చేసేందుకు తగిన పనిముట్లను సిద్ధం చేసుకోవాలని, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది సమన్వయం తో కాలువలు, గెడ్డలు, కల్వర్టులలో వ్యర్ధాలు తొలగింపు, ఏ.ఎమ్.ఓ.హెచ్ లు 24 గంటలు పారిశుద్ధ్య సిబ్బంది విధులను పర్యవేక్షించాలని, అంటూ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలని ఆదేశించారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు శిధిలవ్యవస్థలో ఉన్న పురాతన ప్రభుత్వ, ప్రైవేట్ భవనాలలో నివశిస్తున్నవారిని గుర్తించి వారి కొరకు యు.సి.డి విభాగం సమన్వయం తో తాత్కాలిక ఆశ్రయాలను, పునరావాస కేంద్రాలను, అనుకూల భవనాలను గుర్తించాలన్నారు. యు.సి.డి అధికారులు, పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకొని పునరావాస కేంద్రాలను ఏర్పాటు, అలాగే కమ్యూనిటీ హాలు, కళ్యాణ మండపాలను గుర్తించి జోనల్ కమిషనర్ల సహకారం తో విపత్తులు సంభవించినప్పుడు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించాలని, మురికివాడలోని ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ మహిళా సంఘాలతో సమావేశాలను ఏర్పాటు చేయాలన్నారు. మొక్కల విభాగపు అధికారులు చెట్లు కూలిన వెంటనే పవర్ రంపాలతో సిద్ధంగా ఉండి వెంటనే చెట్లు తొలగింపుకు సిద్ధంగా ఉండాలన్నారు. జోనల్ కమిషనర్లు నిరంతరం సంసిద్ధంగా ఉండి వార్డుల వారీగా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసుకొని 3 షిఫ్ట్ లలో నిరంతర పర్యవేక్షణలో ఉండాలన్నారు. అలాగే పునరావాస కేంద్రాల వద్ద బాధితులకు ఆహారము, నీరు ఏర్పాటుకు నివాస సంక్షేమ సంఘాల వారి సహకారం తీసుకోవాలన్నారు. సిటీ ఆపరేషన్స్ సెంటర్ లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే అధికారులకు తెలియపరిచి తక్షణ చర్యలు తీసుకునేందుకు జోనల్ కమిషనర్లు యు.ఎన్.డి.పి సిబ్బంది సమన్వయంతో సహాయక చర్యలలో నిశితంగా పర్యవేక్షించాలని విభాగాధిపతులకు కమీషనరు విధులను కేటాయిస్తూ రక్షణ చర్యలకు సంసిద్ధం కావాలని ఆదేశించారు. నగర ప్రజలు సహాయక చర్యలు కొరకు జివిఎంసి ప్రధాన కార్యలయం నందు 29.08.2024 నుండి 31.08.2024 వరకు 24 గంటలు కంట్రోల్ రూమును ఏర్పాటు చేయడమైనదని కమీషనరు తెలిపారు.

## ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిహెచ్ సంతృప్తి



నక్కపల్లి, ఆగస్టు, 29, ప్రభాతవార్త

నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిని జిల్లా కోఆర్డినేటర్ పి. శ్రీనివాసరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన ఆయన చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. ఆ సమయంలో రోగులకు ప్రతిరోజు పంపిణీ చేస్తున్న భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి సూపరెంట్ డాక్టర్ శిరీష అన్ని విషయాలు వివరించారు. సంతృప్తి చెందిన డి సి హెచ్ రోగుల పట్ల ప్రతి ఒక్కరు ప్రేమ పూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రాష్ట్రంలో ఆసుపత్రికి మంచి పేరు ఉందని ఆ పేరు నిలబెట్టేవారిగా ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు. వీరితో పాటు పలువురు వైద్యులు ఫార్మసిస్టు ఇమామ్ తదితరులు ఉన్నారు.



## దేశ భాషలందు తెలుగులెస్స : ఎమ్మెల్యే విజయ్‌చంద్ర



పార్వతీపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త :

దేశ భాషల్లో తెలుగు ఎంతో తీయనైనదని ఎంతో మంది కవులు మహాభావులు పేర్కొన్న గొప్ప భాష తెలుగు అని దానిని ప్రతి ఒక్కరూ అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేసి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో తెలుగు బాషకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. మాతృభాషలో బోదన జరిగితే పిల్లలకు పట్టు సాధించే అవకాశం ఉందని పోటీ పరీక్షలను రాణించగలరని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మనుగడ కోసం ఆంగ్ల బాష నేర్చు కోవడం అవసరమని కానీ మాతృబాషను గౌరవించాల్సిన అవసరం ఉందని అన్నారు. మాతృబాషలో పట్టు సారించి గొప్పవారు అయిన ఎంతో మంది వ్యక్తులు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు ఆటో డ్రైవర్లు సహకరించాలి : సిఐ



రామభద్రపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ట్రాఫిక్ నియంత్రణకు ఆటో డ్రైవర్లు సహకరించాలని రూరల్ సిఐ నారాయణరావు కోరారు. స్థానిక మూడు రోడ్ల జంక్షన్ వద్ద బుధవారం వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇక్కడ ఆర్టీసీ కాంప్లెక్స్ అంతర్జాతీ కూరగాయల మార్కెట్ ఒకే దగ్గర ఉండటం వల్ల ట్రాఫిక్ నింత్రనకు ఇబ్బంది ఉందని ఆటోలో నిర్దేశిత పార్కింగ్ ఆటోలు ఉంచి సహకరించాలన్నారు. అలాగే ఆటోలో ప్రయాణీకులు పరిమితి మేరకే ప్రయాణాలు చేయించాలన్నారు. అన్ని దృవపత్రాలు, ఫిట్నెస్ లైసెన్స్ వంటి వెంట ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాకులు వివిధ గ్రామ ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు, క్రీడా దినోత్సవాలు



గజపతినగరం, ఆగస్టు 29 ప్రభాతవార్త :

మండలంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గురువారం జాతీయ, క్రీడా దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలల్లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులు తెలుగు భాష గొప్పతనాన్ని చాటిచెప్పే పాటలకు ప్రదర్శనలుచేశారు. గిడుగు వెంకట రామ్మూర్తి వేషధారణలో నీరజ,అలాగే విద్యార్దులు పద్య పఠనంతో ఆకట్టుకున్నారు. అలాగే క్రీడలకు సంబంధించి పలు విషయాలను విద్యార్ధులకు తెలియజేస్తూ హాకీ పితామహుడు ధ్యాన్‌చంద్ గొప్పతనాన్ని విద్యార్దులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సిహెచ్.రమేష్‌కుమార్ మాట్లాడుతూ అమ్మ బాష అయిన తెలుగుబాషను మరువకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్దులు పాల్గొన్నారు.

## చైర్‌పర్సన్‌కు సమాచారం లేకుండా కార్యక్రమాలా?



మక్కువ, ఆగస్టు 29 ప్రభాతవార్త :

మండలంలోని ములక్కాయ వలస మోడల్ స్కూల్‌లో గురువారం మాతృభాష క్రీడా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రత్నకుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. అయితే ఇటీవలే ఎస్‌ఎంసి ఎన్నికల్లో చైర్‌పర్సన్‌గా ఎన్నుకోబడిన శిష్టు భారతికి కనీస సమాచారం కూడా ఇవ్వకపోవడం సర్వత్రా విమర్శలకు దారితీస్తుంది.

## క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టిన జనసేన నాయకులు



బొబ్బిలి, ఆగస్టు 29 ప్రభాతవార్త :

బొబ్బిలి నియోగకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి గిరడ అప్పలస్వామి ఆధ్వయంలో జనసేన పార్టీ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాన్ పుట్టిన రోజు సందర్బంగా కోరాడ వీదిలో క్లీన్‌అండ్ గ్రీన్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు మనోజ్‌కుమార్, రౌతు రామమూర్తి నాయుడు, పువ్వలశ్రీనివాసరావు, మాజీకౌన్సిలర్లు సుంకరిసాయి రమేస్ రఘు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం కావాలి

**ద్రోణాచార్య అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు - సెంచూరియన్‌లో ఘనంగా క్రీడా దినోత్సవం**



నెల్లిమర్ల,ఆగస్టు 29 ప్రభాతవార్త :

ఒలింపిక్ క్రీడలో రాణించాలంటే కింది స్థాయి నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం మరింత ఎక్కువ ఉండాలని ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో వైస్ చాన్స లర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్దులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రమశిక్షణతో కృషిచేస్తే మనం ఆశించిన లక్ష్యాన్ని చేరుకోగలమని అన్నారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి మాట్లాడుతూ విద్యార్దులు వృదాగా మొబైళ్లతో కాలయాపన చేయకుండా క్రీడల్లో పాల్గొంటే శారీరక, మానసిక దారుఢ్యం మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. ఈ సందర్బంగా డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ మాట్లాడుతూ పద్మభూషణ్ మేజర్ ధ్యాన్‌చంద్ ప్రపంచంలోనే అత్యుత్తమ హాకీ క్రీడాకారుడని ఒలింపిక్స్‌లో వరుసగా మూడు సార్లు బంగారు పతకాలు సాధించిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. అనంతరం వివిధ క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్దులకు వెంకటేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ సన్నిడియోల్, డీన్ విజయ్‌బాబు, డీన్ పుష్పలత, అసిస్టెంట్ స్పోర్ట్స్ డైరెక్టర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



కురుపాం, ఆగస్టు 29 ప్రభాతవార్త :

కురుపాంలో పలు పాఠశాలల్లో తెలుగు భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం తెలుగుభాష దినోత్సవం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తోట శంకరరావు జ్యోతి వెలిగించి తెలుగుతల్లి, గిడుగు రామ్మూర్తి పంతులు, మేజర్ ద్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు పలు నృత్యగాన ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అలాగే ఏపి మోడల్ స్కూల్ కురుపాం పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి.రామలక్ష్మి జ్యోతి వెలిగించి తెలుగు తల్లి, గిడుగు రామ్మూర్తి పంతులు, మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు పలు నృత్యగాన ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గోవిందరాజులు, హెచ్.డబుల్‌ఓ సూర్యనారాయణ ఘనంగా వేడుకలు నిర్వహించారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



శృంగవరపుకోట, ఆగస్టు 29 ప్రభాతవార్త :

తెలుగు భాషా కోవిదులు గిడుగు వెంకట రామూర్తి 102వ జంతి అలాగే భారత హాకీ క్రీడాకారుడు పద్య భూషణ్ మేజర్ ద్యాన్‌చంద్ 119వ జయంతి సందర్భంగా మండలంలోని భవానీనగర్ డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్లో కరస్పాండెంట్ డాక్టర్ వరలక్ష్మి సూచనలు మేరకు ప్రిన్సిపాల్‌పై జానకి దేవి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వేడకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు మాతృబాష అయిన తెలుగు ప్రాసస్త్యాన్ని అందరికీ వివరించారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులు ప్రసంగిస్తూ తెలుగు భాష ఉన్నతికి గిడుగు వెంకట రామూర్తి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల నృత్య, నాటిక గేయాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిడుగు వెంకట రామమూర్తికి ఘనంగా నివాళులు



బాడంగి, ఆగస్టు 29 ప్రభాతవార్త :

గ్రంథాలయంలో తెలుగు భాషా దినోత్సవం వేడుక స్థానిక గ్రంథాలయ అధికారి ఆర్.దుర్గా ప్రసాద్, పాఠకులు, విఆ్యర్థులు పూల మాలతో అలంకరించి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాల అధికారి ఆర్.దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి 1863 ఆగస్టు 29లో జన్మించారన్నారు. నేటికి 161 సంత్సరాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు



గరుగుబిల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త :

గరుగుబిల్లి, బలిజిపేట పోలీస్టేషన్లను ఎస్పీ ఎస్.వి. మాదవ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా పోలీస్‌స్టేషన్‌లోని రిజిష్టర్ కేంద్రం, రికార్డు రూమ్, కంప్యూటర్ రూమ్ ప్రాపర్టీ భద్ర పరిచే రూమ్‌లను పోలీస్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పు ముఖ్యమైన రికార్డుల నిర్వహణ క్షుణ్ణంగా పరిశీలించి రికార్డు నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. సిబ్బంది కేటాయించిన విధులు, పనితీరున ఆరా తీశారు. అదేవిధంగా స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సిసి కెమెరా పనితీరుపై అడిగి తెలుసుకున్నారు.

## పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు నాడు పలు సేవా కార్యక్రమాలు



మక్కువ, ఆగస్టు 29 ప్రభాతవార్త :

జనసేన అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ రెండవ తేదీన మక్కువ మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సాలూరు నియోజకవర్గ సమన్వయకర్త గేదెల రిషివర్ధన్ తెలిపారని మండల ఉపాధ్యక్షుడు వెంపడాపు సుగుణేశ్వరరావు తెలిపారు. సెప్టెంబర్ 2న మక్కువలో ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహణ ఉదయం 10 గంటలకు చినబోగిలి జంక్షన నుంచి ఇండియన్ పెట్రోల్ బంకు వరకు బైకు ర్యాలీ ఒంటి గంటకు కేకు కటింగ్ మద్యాహ్నం 12 గంటల నుంచి 1500 మందికి ఉచిత భోజనం పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. భోజన కార్యక్రమం అనంతరం మద్యాహ్నం ఒంటి గంటలకు మండల కేంద్రంలో పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసిన అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మక్కువ మండలంలో ఉన్న జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు అంతా పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఉపాధ్యక్షులు కోరారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- భోగాపురం రూరల్ సిఐ రామకృష్ణ**



నెల్లిమర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త :

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ అన్నారు. స్థానిక సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెల్లిమర్ల ఎస్ఐ డి.రామగణేష్ ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సిఐ రామకృష్ణ విద్యార్దులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్దులు మత్తు పదార్థాల వినియోగానికి, అమ్మకాలకు, కొనుగోళ్లకు, రవాణాకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్దులు కళాశాల దశ కీలకమని అన్నారు. విద్యపై దృష్టి సారించి ఉన్నత స్థితికి చేరుకునేందుకుకృషిచేయాలని అన్నారు. మత్తు పదార్థాల జోలికి వెళ్తే చట్టపరంగా శిక్షలు తప్పవని అన్నారు. గంజాయి తదితర మత్తు పదార్థాల సమాచారం ఉంటే తమ పోలీసులకు గాని, కళాశాల ప్రిన్సిపాల్‌కు గాని తెలియజేయాలని సూచించారు. ఆండ్రాయిడ్ ఫోన్‌ల ద్వారా వచ్చే అపరచిత వ్యక్తుల మెసేజ్‌లకు స్పందించవద్దని, బ్యాంకు అక్కౌంట్ల వివరాలు గాని, ఓటిపిలుగాని చెప్పరాదన్నారు. ఈ విషయంలో విద్యార్దులు అప్రమత్తంగా ఉండాలని సిఐ రామకృష్ణ సూచించారు. కేంద్ర ప్రభుత్వం తాజాగా రూపొందించిన కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. లైసెన్స్‌లు లేకుండా ద్విచక్రవాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదని అన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కూడా కేసులు తప్పవని ఈ విషయాన్ని విద్యార్దులు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి.రామగణేష్, కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ పిఓ లెంక సంధ్య, అధ్యాపకులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## వినాయక ఆలయం ప్రారంభించిన ఎమ్మెల్యే



బొబ్బిలి, ఆగస్టు 29 ప్రభాతవార్త :

బొబ్బిలికోట తూర్పుదేవిడీ ఎదురుగా నూతనంగా నిర్మించిన వినాయకులని విగ్రహంను ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు ప్రారంభించారు. ఈ మందిరం ప్రారంభించి అనంతరం విశ్వ బ్రాహ్మణ పురోహితులు చింతాడ కృష్ణ ఆచారిని ఎమ్మెల్యే చేతులు మీదుగా ఘణంగా సన్మానించారు. ఈ వినాయక ఆలయం నిర్మించిన ఇద్దుం సర్వేసు కొవెల నిర్మించినందకు ఆయన కొనియాడారు.

## వైకాపాను వీడి టీడీపీలోకి సర్పంచ్, ఎంపీటీసీలు



బలిజిపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :

మండలంలోని వెంగాపురం గ్రామంలో గురువారం వైఎస్సార్‌సిపి వీడి తెలుగుదేశం పార్టీలోకి పార్వతీపురం నియోజకవర్గ కూటమి శాసనసభ్యులు బోనెల విజయ్‌చంద్ర ఆధ్వర్యంలో వెంగాపురం సర్పంచ్ గులిపిలి అమ్మడమ్మ, ఎంపిటిసి గుపలి మురళి పది మంఇ వార్డు సభ్యులు సుమారు 300 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ మా నన్న స్వర్గీయ గులిపలి అప్పలనాఉడు తెలుగుదేశం పార్టీ అంటే ఎనలేని అభిమానమిన ఆ పార్టీకి ఈ గ్రామ ప్రజలకు ఎంతో కృషి చేశారన్నారు. అలాగే నేను కూడా ఎలాంటి సమస్య వచ్చిన మీ వెంట ఉంటానని భరోసా కల్పించారు.

## క్రీడా ప్రతిభను వెలికి తీయాలి : ఎమ్మెల్యే బోనెల



పార్వతీపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారుల్లో ఇమిడి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి వెలికి తీయాలని ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర అన్నారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ప్రారంభించారు. ముందుగా భారత హాకీ క్రీడాకారుడు ద్యాన్ చంద్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఆట ప్రదర్శనతో భారతదేశానికి అపారమైన కీర్తిని ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న క్రీడాకరుడు మేజర్ ధ్యాన్ చంద్ అని కొనియాడారు. విద్యతో పాటు క్రీడా నైపుణ్యాన్ని చాటిఆటల్లో రాణించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం వత్తిడిని జయించేందుకు దోహపడతాయని తెలిపారు. క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా స్వాకరించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. అనంతరం నిర్వహించిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో కురుపాం నియోజకవర్గ ప్రథమ స్థానం, సాలూరు ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ, ఎస్.జి.ఎస్.సెక్రటరీ డి.టి గాంధీ, పిఒటిల సంఘం అధ్యక్షుడు ఎం.రామకృష్ణ, కార్యదర్శి ఎం.మురళికృష్ణ, విడిఎస్ఎస్ కె.తిరుపతిరావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కౌముది గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

శృంగవరపుకోట, ఆగస్టు 29 ప్రభాతవార్త :

స్థానిక కౌముది గ్లోబల్ స్కూల్లో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శాంతి మోహంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులలో తెలుగు భాషా ప్రాధాన్యతను గుర్తించడానికి, వారి మాతృభాషపై గౌరవాన్ని ప్రేమను పెంపొందించడానికి ఒక మంచి వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు కవితలు, పాటలు, నాటికలు ప్రదర్శించి, బాషపై తమకున్న అభిమానం, శ్రద్దను ప్రదర్శించారు. అనంతరం పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు శాంతి మహంతి మాట్లాడుతూ తెలుగు భాష దినోత్సవం వంటి కార్యక్రమాలు మన పిల్లలకు వారి బాషాపై గౌరవాన్ని పంచుతాయని తెలుగు భాషకు ఉనన గొప్పతనాన్ని వారు తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా, క్రీడా దినోత్సవ వేడుకలు



గరివిడి, ఆగస్టు 29 ప్రభాతవార్త :

మండలంలోని తాటిగూడ ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగుభాషా దినోత్సవ వేడుకలు క్రీడా దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలుగు పితామహుడు గిడుగు రామమూర్తి జయంతి, హాకీ క్రీడాకారులు ధ్యాన్‌చంద్ జయంతి కార్యక్రమాలు వేడుకగా నిర్వహించారు. గిడుగు, ధ్యాన్ చంద్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి జయంతి నివాళులు అర్పించారు. గిడుగు, ద్యాన్ చంద్‌ల ప్రతిభ ఆయా దినోత్సవాల ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను తిలకించిన పాఠశాల యాజమాన్య కమిటీ ప్రతినిధులు ముగ్దులై విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ సత్యశ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గంట్యాడ సన్యాసిరావు, యడ్ల పద్మ, జ్యోతిశ్రీ, బి.శ్రీకాంత్, ఎల్.వి జగన్నాథరావు, శ్రీలత, శంకరరావు, గోపినాద్, రాంబాబు, సంతోష్ పాల్గొన్నారు. విద్యార్థులు జ్ఞాపికలను బహూకరించారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## ప్రజా సేవలో అగ్రగామిగా దేశం పార్టీ : ఎమ్మెల్యే



చీపురుపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త :

ప్రజాసేవలో తెలుగుదేశంపార్టీ అగ్రగామిగా నిలిచిందని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు అన్నారు. చీపురుపల్లి టౌన్ మెయిన్ రోడ్డులో బజాజ్ షోరూమ్ ఎదురుగా తెలుగుదేశంపార్టీ నూతన కార్యాలయాన్ని చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకట్రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ ప్రజాసేవలో అగ్రగామిగా నిలిచిందన్నారు. చీపురుపల్లి పట్టణంలో తెలుగుదేశంపార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం ద్వారా కార్యకర్తలు ప్రజలకు మరింత చేరువగా ఉంటామన్నారు. తెలుగుదేశంపార్టీ సీఎం చంద్రబాబునాయుడు ఎల్లప్పుడూ ప్రజలకోసమే పని చేస్తారన్నారు. ఈ కొత్త కార్యాలయం కార్యకర్తలకు ప్రజలకు మరింత సమీపంగా ఉండేందుకు సహయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కె.త్రిమూర్తుల రాజు, మాజీ విప్ గద్దేబాబూరావు, టీడీపీ పార్ట కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు, జనసేన చీపురుపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు, దన్నాన రామచంద్రుడు, రౌతు కామునాయుడు, గివిడి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన రాష్ట్ర మంత్రి సంధ్యారాణి



సాలూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త :

కేంద్ర మహిళ శిశుశాఖ మంత్రి అన్నపూర్ణాదేవి గురువారం ఉదయం రాష్ట్ర మంత్రి గుమిడి సంద్యారాణి డిలీల్లో మర్యాద పూర్వకంగా కలిశారు. తిరుపతి వెంకటేశ్వరస్వామి బొమ్మను కేంద్రమంత్రికి బహూకరించారు. అనంతరం ఏపిలో ఉన్న అంగన్వాడీ సెంటర్స్‌ల అభివృద్ధి కోసం అడుగగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 20 కోట్లు నిధులు మంజూరు చేస్తూ కొన్ని ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించారు. నిధులు మంజూరు చేసిన కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవికి మంత్రి సంద్యారాణి కృతజ్ఞతలు తెలిపారు. మహిళ శిశు సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్యకుమార్ కూడా పాల్గొన్నారు.

## పోర్ట్ సిటీలో ఘనంగా తెలుగుభాషా దినోత్సవం




విజయనగరం, ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి :

స్థానిక పోర్ట్‌సిటీ స్కూల్‌లో గిడుగు వెంకటర రామమూర్తి జన్మదిన సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం, ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా క్రీడా దినోత్సవాను ఘనంగా జరిపారు. ఈ నెల 23 నుంచి 29 తెలుగు భాషా వారోత్సవాలు జరిగాయి. ఈ తెలుగు బాషా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, తదితర పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన కె.వి.పి రాజు, తెలుగుభాష గొప్పతనంపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన చంటి, ప్రిన్సిపాల్ డాక్టర్ రోయినాఖాన్, డైరెక్టరు మదు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



మెరకముడిదాం, ఆగస్టు 29 ప్రభాతవార్త :

మండలంలో పలు పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషా దినోత్సవంతో పాటు గురువారం ప్రముఖ క్రీడాకారుడు జ్ఞానచంద్ పుట్టిన రోజు సందర్భంగా క్రీడా దినోత్సవాన్ని కూడా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కొత్త కర్ర ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ సంఘం యూనియన్ నాయకులు బి.టి.ఎ జిల్లా కార్యదర్శి టి.వి.వి.ఎల్.నరసింహం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క విదాథ్థి మాతృభాష అయినటువంటి తెలుగులో చదవడం, రాయడం నేర్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా గోపన్నవలస గ్రేడ్ వన్ తెలుగు పండిట్‌గా విధులు నిర్వహిస్తున్నటువంటి మరడాన సత్యారావు మాస్టారును ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. తెలుగు పండిట్‌గా పలుమార్లు ఉద్యోగాలు డిఎస్సీలో సంపాదించి అందరికీ ఆదర్శ ప్రాయంగా నిలవడమే కాకుండా తెలుగు బాషపై మంచి పట్టు సాదించి డిఎస్సీ విద్యార్థులకు శెలవు రోజుల్లో ఉచిత తెలుగు కోచింగ్ నిర్వహించి ఈ ప్రాంత విద్యార్థులకు ఉచితంగా సేవలందిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సత్యారావు మాస్టారు మాట్లాడుతూ నిరంతరం శ్రమ పట్టుదల, కృషి ఉండటమే కాకుండా ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పల్లేడ రమేష్, విజినిగిరి శంకరరావు పాల్గొన్నారు.

## విశాఖలో ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్‌బాబుకు సత్కారం



నెల్లిమర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త :

విశాఖపట్నంలో వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు)కు ఘన సత్కారం జరిగింది. అనాథలైన వృద్దులకు, అనాథ పిల్లలకు, అంగ వికలాంగులకు, పేద విద్యార్దులకు, పలు స్వచ్ఛంద సేవా సంస్థలకు వసుధ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెంకట రామ రాజు తలపెట్టిన ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమానికి ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పేద విద్యార్దులకు, అనాథ వృద్దులకు డాక్టర్ సురేష్‌బాబు చేతుల మీదుగా చెక్కులనుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు వసుధ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వెంకట రామరాజును, సేవా కార్యక్రమాల నిర్వాహకుల సేవలను కొనియాడారు. వసుధ పౌండేషన్ సేవలు ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట రామరాజుతో పాటు వసుధ ఫౌండేషన్ ప్రతినిధులు, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల క్షత్రియ సేవా సమితి సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధులు సోకకుండా వ్యాక్సిన్

మెరకముడిదాం, ఆగస్టు 29 ప్రభాతవార్త :

మండలంలోని జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గురువారం గాదిల మర్రివలస గ్రామంలో పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్యాధికారిణి డాక్టర్ సి.హెచ్. హైమావతి తెలియజేశారు. ఈ వ్యాధి వల్ల పాడి పశువుల కాళ్లు గిట్టల్లో పుండ్లు, నాలుక మీద పుండ్లు అవ్వటం వల్ల సరిగా నడవలేక పోవడం, నోటి నుంచి అదిక చొంగ రావడం తద్వారా మేత సరిగా మేయకపోవడం వ్ల నీరసం ఏర్పడి తద్వారా పాల ఉత్పత్తి తగ్గటం ఎద్దులో పని చేసే సామర్థ్యం గణనీయంగా తగ్గిపోవడమే కాకుండా పాలు తాగే దూడల్లో మరణాు సంభవించడం తద్వారా రైతులకు తీవ్రమైన ఆర్థిక నష్టం కూడా కుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా చిన్నప్పలనాయుడు, మండల పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ డైట్‌లో ఘనంగా తెలుగుభాషా, క్రీడా దినోత్సవ వేడుకలు



నెల్లిమర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త :

ఇక్కడి వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాలలో గురువారం తెలుగు భాషానవతాళికుడు గిడుగు రామ్మూర్తి పంతులు 161వ జయంతి వేడుకలు, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నల్లా తిరుపతినాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు తెలుగు భాష గొప్పతనాన్ని నలుదిశలా వ్యాపింపజేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో అనేక పురస్కారాలు పొందిన ప్రముఖ రచయిత గంటేడ గౌరునాయుడు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కాగా సిరికి స్వామినాయుడు విశిష్ట అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగు భాష ఔన్నత్యానికి గిడుగు రామ్మూర్తి పంతులుచేసిన కృషిని అతిధులు వివరించారు. అలాగే మూడు సార్లు ఒలింపిక్ పోటీల్లో హాకీలో దేశానికి బంగారు పతకాలు అందించిన గొప్ప క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ విశిష్టత గురించి విద్యార్దులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాడుదుమా స్వేచ్ఛా గీతం నృత్యరూపకం, భువన విజయం సాంస్కృతిక కార్యక్రమం, పలువురు కవులు వేషధారణ, తెలుగుతల్లి వేషధారణ, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో ఛాత్రోపాధ్యాయులు అలరించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె.రామకృష్ణారావు, డి.ఈశ్వరరావు, ఎల్.రామకృష్ణారావు, అధ్యాపకులు, విద్యార్దులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

## ఘనంగా గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలు



ఆముదాలవలస, ఆగస్టు 29 ప్రభాతవార్త :

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా వ్యవహారిక ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి సందర్భంగా ఆయన స్వగ్రామం సరుబుజ్జిలి మండలం పర్వతాలపేటలో జనసేన పార్టీ శ్రేణులు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, ఆముదాలవలస నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు హాజరై గిడుగు రామ్మూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ ఆధునిక తెలుగు సాహిత్యానికి వైతాళికులని చెప్పదగ్గ ముగ్గురిలో వీరేశలింగం, గురజాడలతో పాటు గిడుగు రామ్మూర్తి కూడా ఒకరని కొనియాడారు. ఆయన కృషితో తెలుగు భాషకే గాక, సవర భాషను సైతం అందరికీ అర్థమయ్యేందుకు నిఘంటువును రచించారని తెలిపారు. ఇంతటి ఘనతను కలిగిన రామ్మూర్తికి ప్రపంచ వ్యాప్తంగా గౌరవం దక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకునేలా అధిష్టానంతో చర్చించి ప్రభుత్వం ద్వారా గ్రామంలో కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అనంతరం పేడాడ రామ్మోహన్ మాట్లాడుతూ గ్రాంధికభాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకు వచ్చి నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్ని, విలువలను తెలియజెప్పిన మహానీయుడు గిడుగు రామ్మూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నందివాడ గోవింద్, జనసేన నాయకులు వీరగొట్టపు బాలమురళి, భూపతి అర్జున్, కీర్తి సుశీల, అప్పలరాజు, జగదీష్ మరియు సరుబుజ్జిలి మండల నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు లక్ష్మణరావుకు అరుదైన గుర్తింపు



వీరఘట్టం, ఆగస్టు 29 ప్రభాతవార్త :

వీరఘట్టం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పని చేస్తోన్న గిరడ లక్ష్మణరావు కాగితపు ఇటుకలు పర్యావరణ నేస్తాలు అనే అంశంపై రాసిన ఆర్టికల్ జర్నల్ ఆఫ్ ఎమర్జింగ్ అండ్ ఇన్నోవేటివ్ టెక్నాలజికల్ రీసెర్చ్ అనే మాసాంత జర్నల్ ఆగస్టు సంచికలో ప్రచురితం అయినట్లు జర్నల్ చీఫ్ ఎడిటర్ నుంచి కన్ఫర్మేషన్ లెటర్ గురువారం అందుకున్నారు. ఇటుకలు కాల్చడం వలన వచ్చే కాలుష్యంపై పరిశోధన చేసిన ప్రత్యామ్నాయ మార్గాల కోసం చేసిన అన్వేషణలో పేపర్ వేస్టేజ్ నుంచి తక్కువ పాళ్లలో సిమెంట్ మరియు ఇతర గ్రేడియంట్స్ కలిపి ఇటుకలను చేయడం జరిగింది. సాధారణ మట్టి ఇటుకలకు ఉండే అన్ని లక్షణాలు వీటిలో ఉండి నాణ్యతా పరీక్షలలో కూడా సత్ఫలితాలను ఇచ్చాయని లక్ష్మణరావు తెలియజేశారు. పై జర్నల్ యూనివర్శి ఈటి గ్రాంట్స్ కమిషనర్ (యుజిసి) మరియు ఇంటర్నేషనల్ స్టాండర్డ్ సీరియల్ నెంబర్ (ఐఎస్ఎస్ఎన్) గుర్తింపు పొందినట్లు ఆయన తెలిపారు.

## కమిషనర్ కుర్చీపై కర్చీఫ్..!

రాజాం, ఆగస్టు 29 ప్రభాతవార్త :

రాజాం పురపాలక సంఘం కమిషనర్ కుర్చీపై పైవీరులు కన్ను పడింది. ఈ కుర్చీపై భలే గిరాకీ ఉంది. పురపాలక సంఘంలో ఏ ప్రతి పని కావాలన్నా ఏ అభివృద్ధి జరగాలన్న వీటి అన్నింటికి ఒకరే కమిషనరే బిగ్‌బాస్. దీనికి ప్రధాన కారణం ఇక్కడ చాలా ఏళ్లుగా పాలకవర్గం లేకపోవడమే. ప్రస్తుతం రాష్ట్రంలో కమిషనర్లను బదిలీలు జరుగుతున్న తరుణంలో ఇక్కడ పని చేస్తున్న కమిషనర్‌కు బదిలీవేటు లేనప్పటికీ, ఈ స్థానానికి వేరే వ్యక్తి రావడానికి శత విధాలుగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ముందు పనిచేసిన కమిషనర్లను బదిలీలు చేసే క్రమంలో కొత్త పురపాలక కమిషనర్లు రానున్నారు. రాజాం కమిషనర్‌పై బదిలీ వేటు లేనప్పటికీ ఈ కుర్చీపై ఓ అధికారి కర్చీఫ్ వేసినట్లు భోగట్టా.

## సవరగోవిందపురం గ్రామంలో గ్రామ సభ



కంచిలి, ఆగస్టు 28 ప్రభాతవార్త :

మండలం కుంబరినౌగాం గ్రామపంచాయతీ పరిధిలో గల సవరగోవిందపురం గ్రామంలో పిఎం జెఎఎన్ఎంఎఎన్ (ప్రధానమంత్రి జంజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్) కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామ సభ నిర్వహించి ఆదివాసీ గ్రామాలకు మౌళిక సదుపాయాలు కల్పనకు మరియు వారి యొక్క జీవన ప్రగతి మెరుగుపర్చుటకు ఈ గ్రామసభలు దోహదపడతాయని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శివరామప్రసాద్, ఈఓ (పిఆర్అండ్ఆర్‌డి) ఈ.రాంబాబు, ఏ.అప్పారావు ఏఈ(హౌసింగ్), జి.ధనుంజయ, ఏపీఓ (యంజియన్ ఆర్‌జిఎస్), జన్ని హరిబందు సర్పంచ్, కుంబరినౌగాం పంచాయతీ కార్యదర్శి, విఆర్వో, సచివాలయం ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాడ వాడలా ఘనంగా ఉట్ల సంబరం వేడుకలు



ఇచ్ఛాపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త :

శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు పురస్కరించుకుని ఉట్ల సంబరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెల్లుపడ కాలనీ కాకతీయ యాదవ సంఘం ఆధ్వర్యంలో వాడ వాడలా ఉట్ల సంబరం నిర్వహించారు. డబ్బురివీధి, కాళీ మాత గుడి, జ్ఞానభారతి పాఠశాల తదితర ప్రాంతాల్లో ఉట్ల సంబరం వేడుకలు నిర్వహించారు. జనసేన నాయకులు దాసరి రాజు ఈ ఉట్ల సంబరం వేడుకల్లో పాల్గొన్నారు. గరుక్మంతుడుపై శ్రీకృష్ణుడు ఉన్న దేవతామూర్తులను పట్టణమంతా తిరువీధి నిర్వహించి ఉట్ల సంబరం నిర్వహించారు.

## వీరఘట్టం పంచాయతీ ఈఓగా రవి



వీరఘట్టం, ఆగస్టు 29 ప్రభాతవార్త :

వీరఘట్టం మేజర్ పంచాయతీ ఈఓగా ఎం.రవి గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన పదోన్నతిపై నౌపడ నుంచి వీరఘట్టంకు బదిలీపై వచ్చారు. ఇంత వరకు ఇక్కడ ఇన్‌చార్జ్ ఈఓగా పనిచేసిన రాము కత్తులకవిటి గ్రామపంచాయతీకి తిరిగి వెళ్లారు.

## జలుమూరు ఎస్ఐ గాద అశోక్‌బాబు



జలుమూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త :

జలుమూరు ఎస్సైగా అశోక్‌బాబు గురువారం ఉదయం బాధ్యతలను చేపట్టారు. గతంలో ఇతను నరసన్నపేట ఎస్సైగా విధులు నిర్వహించారు. ఇక్కడ పని చేసిన ఎస్సై మధుసూధనరావుకు విశాఖపట్నం బదిలీపై వెళ్లారు. మండల పరిధిలో శాంతిభద్రతలు పరిరక్షణలో తన వంతు విధులను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని ఎస్సై అశోక్‌బాబు పేర్కొన్నారు.

## పలు పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



సంతకవిటి, ఆగస్టు 29 ప్రభాతవార్త :

మండలంలో పలు పాఠశాలల్లో గురువారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు మరియు క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కొండగూడెం, మామిడి పల్లి పాఠశాలల్లో తెలుగు భాష దినోత్సవ సందర్భంగా విద్యార్థులు గిడుగు రామ్మూర్తి వేషధారణ వేయడం జరిగింది. అలాగే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు పెట్టి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండగూడెం పాఠశాల హెచ్ఎం సహోపాధ్యాయులు జిఎంఆర్ వాలంటీర్ సంజీవరావు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## దంత కళాశాల పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





కొత్తూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త :

మండంలోని అతిపెద్ద రెండో కూడలి మెట్టూరులో మండల మాజీ సహకార సంస్థ (పీఏసీఎస్) అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం శ్రీసాయి దంత కళాశాల మరియు పరిశోధనా సంస్థ, ప్రజారోగ్య దంత వైద్యుడు డాక్టర్ ఒలివా మార్గానెట్, డా.సుష్మ ప్రియ, డాక్టర్ లోకేష్, డాక్టర్ తరుణ్‌సాయి, డాక్టర్ సింధుచౌదరి, డాక్టర్ శిరీష, డాక్టర్ వాసవి పర్యవేక్షణలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి హాజరైన సుమారు 150 మంది రోగులకు ఉచిత దంత వైద్యాన్ని అందించారు. అలాగే ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వీటితో పాటు దంత రోగులకు పేస్ట్, బ్రష్ పంపిణీ చేశారు. అలాగే చికిత్స అవసరమయ్యే రోగులకు రిఫరల్ కార్డ్స్ అందజేశారు. కార్డులు అందజేసి ఆ కార్డు మీద 20శాతం రాయితీ ఇవ్వబడుతుందని తెలియజేశారు. ఆసుపత్రికి వచ్చి చికిత్స చేయించుకోవాలనుకుంటే దంత రోగులకు ఫ్రీ బస్సు సౌకర్యం కూడా అందజేస్తామని తెలిపారు. ఈ దంత వైద్య శిబిరం నిర్వహించిన డాక్టర్ చింతాడ అరవింద్ మరియు దంత వైద్య నిపుణులు 80 ఓపీలు చూడడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ల బృందానికి చింతాడ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఘనంగా జాతీయ క్రీడా, తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



ఇచ్ఛాపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త :

జాతీయ క్రీడ దినోత్సవం మరియు తెలుగు భాష దినోత్సవ వేడుకలు అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తి ఆధ్వర్యంలో హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కేసీపూరి, సురేఖ, పద్మజ, తదితరులు పాల్గొన్నారు. జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో క్రీడా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పీఈటీలు కైలాస్ పండా, డి.రాములను ఘనంగా సన్మానించారు. తెలుగు భాష దినోత్సవం సందర్భంగా రావి జయకృష్ణ, తెలుగు ఉపాధ్యాయులు పద్మిని, గీత, వనజ, లల్లీలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్ఎం రషీదాసుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీంఖాన్ తదితరులు పాల్గొన్నారు. స్వర్ణభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్కూల్ చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ చాట్ల సుజాత, ధనలక్ష్మి, విజయలక్ష్మి, జాని, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. రత్తకన్న ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ రాబిన్‌కుమార్ పాడి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, లోకేష్, శివకుమార్, సీతయ్మ, సంతోష్‌కుమార్, దుర్యోధన, నాగేశ్వరరావు, బృందావనం, దేవరాజు, ఈశ్వరరావు, త్రిపాఠి, మోహనరావు, నిత్యానంద పట్నాయక్, రాధ, తదితరులు పాల్గొన్నారు. పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వై.లత ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తెలుగు అక్షరమాల ఆకృతిలో కూర్చుని అలరించారు. పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ వైకుంఠరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రామకృష్ణ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి.. ఒకరికి గాయాలు



కోటబొమ్మాళి, ఆగస్టు 29 ప్రభాతవార్త :

మండలం జర్జంగి, చల్లపేట రహదారిలో గంగుపేట గ్రామ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇదే మండలం యలమంచిలి గ్రామానికి చెందిన బెండి వరహాలు అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే వరహాలుతో పాటు అదే గ్రామానికి చెందిన మామిడివలస మల్లేశ్వరరావులు కలిసి గురువారం నారాయణవలస పశువుల సంతకు పశువుల వ్యాపారం కోసం వెళ్లారు. వారు తిరుగు ప్రయాణంలో గంగుపేట సమీపానికి వచ్చేసరికి ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి పక్కన ఉన్న ఒక నీటి కుంటలో పడడంతో వరహాలు మృతి చెందాడు. మల్లేశ్వరరావు కొంత దూరం తుళ్లిపడగా గాయాలతో బయటపడ్డాడు. ఈ మేరకు సీఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా తెలుగుభాష, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



రేగిడి, ఆగస్టు 29 ప్రభాతవార్త :

వ్యవహారిక భాషకు పట్టం కట్టిన గిడుగు రామమూర్తి పంతులు క్రీడారంగానికి వన్నె తెచ్చిన ధ్యాన్‌చంద్‌లు ఆదర్శప్రాయులని లింగాలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.కృష్ణారావు, తెలుగు ఉపాధ్యాయుడు పి.రవికుమార్‌లు అన్నారు. వీరిద్దరి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాలర్పించిన అనంతరం జరిగిన కార్యక్రమానికి హెచ్ఎం కృష్ణారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హెచ్ఎం కృష్ణారావు తెలుగు ఉపాధ్యాయుడు రవికుమార్ ప్రత్యేక ప్రసంగాలు చేసి గిడుగు సేవలను వివరించారు. వ్యాయామ ఉపాధ్యాయులు ధ్యాన్‌చంద్ నిరంతర కృషిని గూర్చి ప్రసంగించారు. ఈ సందర్భాలను పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు వేసిన పలు వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



ఆముదాలవలస, ఆగస్టు 29 ప్రభాతవార్త :

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) శ్రీకాకుళంలో వ్యాయామ విద్యావిభాగం ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఈ దశలోనే క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కళాశాల వ్యాయామ విభాగాధిపతి బర్రి మోహనరావు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు అనేక మంది జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందారని గుర్తు చేశారు. జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని కళాశాలలో నిర్వహించిన వివిధ క్రీడల్లో విజేతలైన అధ్యాపకులకు, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.వి.సత్యనారాయణ, అధ్యాపకులు జ్యోతికుమార్, ఎన్‌సిసి కెప్టెన్ పోలినాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్ పాత్రో కెమిస్ట్రీ విభాగ అధిపతి ఆదినారాయణ, అర్థశాస్త్ర విభాగాధిపతి సిహెచ్‌రామమూర్తి, శశిభూషణరావు, రమణ, ఢిల్లేశ్వరరావు, మోహనరావు, రాజశేఖర్, ప్రదీప్, నారాయణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ తేదీల్లో స్వల్ప మార్పు

కంచిలి, ఆగస్టు 29 ప్రభాతవార్త :

ఎన్టీఆర్ భరోసా (సామాజిక భద్రత పెన్షన్లు) పెన్షన్లు పంపిణీ సెప్టెంబర్ నెలకు సంబంధించి సెప్టెంబర్ 1 ఆదివారం కావడంతో పంపిణీ తేదీల్లో మార్పు చేసి ఈ నెల 31, సెప్టెంబర్ 2వ తేదీలో పంపిణీ కార్యక్రమం చేపట్ట వల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసి యున్నారు. కావున పెన్షన్‌దారులు పింఛన్ల పంపిణీ తేదీల్లో మార్పును గమనించి ఆగస్టు 31, సెప్టెంబర్ 2వ తేదీల్లో మీ గ్రామాల్లో అందుబాటులో ఉండి పెన్షన్‌ను అందుకోవల్సిందిగా కంచిలి ఎంపీడీఓ పత్రికాముఖంగా తెలియజేశారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



జలుమూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త :

స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో లింగాలవలస జెడ్పీహెచ్ స్కూల్‌లో గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాష దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు బమ్మిడి మాధవరావు, ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయులు ఇప్పిలి వేణుగోపాలరావు, ఉంగటి సూర్యనారాయణ, ఉపాధ్యాయులు, జల్లు రమణమూర్తి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఘనంగా గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలు





కాశీబుగ్గ, ఆగస్టు 29 ప్రభాతవార్త :

పలాస మండలంలోని బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గిడుగు రామ్మూర్తి పంతులు మరియు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో అలరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.రమణారావు అధ్యక్షతన జరగగా వ్యాయామ ఉపాధ్యాయుడు చెల్లూరు పద్మలోచనం,తెలుగు ఉపాధ్యాయులు ఈశ్వరరావు, రజనికుమారి, లక్ష్మీభాయి మరియు ఉపాధ్యాయ సిబ్బంది ఈశ్వరరావు, మధుబాబు, రమేష్, కొయ్యల శ్రీనివాసరావు, జనార్ధనరావు, పద్మ, చంద్రశేఖర్, యామిని మోహర్ సుధ, కిషోర్, అరుణకుమారి, కృష్ణవేణి, చిన్నారావు, విష్ణాచారి, రవితేజ, కోటేశ్వరరావు, తులసిరాణి తదితరులు పాల్గొన్నారు.

## సన్ మొబిలిటీ తో వీర వాహన భారతదేశం మొట్టమొదటి మొడ్యులర్ బ్యాటరీ స్వాపింగ్ టెక్నాలజీతో భారీ వాణిజ్య వాహనాల శ్రేణిని ప్రవేశపెడుతుంది

టెక్కలి ఆగస్ట్ 29, ప్రభాత వార్త :

సన్ మొబిలిటీ ఎలెక్ట్రిక్ వాహనాలకు(ఈవి)లకు అగ్రశక్తి మౌలిక సదుపాయాలను అందించడంలో నాయకుడిగా ఉంది మరియు అది ప్రపంచంలో మొట్టమొదటి మొడ్యులర్ బ్యాటరీని మార్చే టెక్నాలజీని భారీ వాణిజ్య వాహనాలకు(హెచ్‌ఈవి) లకు అందించి చరిత్ర ని సృష్టించింది. ఈ సంస్థ బెంగుళూరు ఆధారిత వీర వాహన భాగస్వామ్యంతో ఒక అగ్ర తయారీదారునిగా నిలిచింది మరియు భారత దేశపు మొట్టమొదటి 10.5 మెటర్ల బ్యాటరీ ని మార్చే బస్సులను నగరంలో ప్రవేశపెట్టింది మరియు ప్రవాస్ 4.0 త్రోవ లో మొఫాజిల్స్ ని అందిస్తుంది మరియు అది ఒక బస్ అండ్ కార్ ఆపరేటర్స్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బీఓసీఐ) నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో వీరవాహనానికి చెందిన అన్ని వాహనాలకు ఇదే టెక్నాలజీతో ప్రవేశపెట్టింది.

శ్రీకాకుళం వార్త



## ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు







సంతబొమ్మాళి, ఆగస్టు 29 ప్రభాతవార్త :

సంతబొమ్మాళి మండలంలోని దండుగోపాల పురం, బోరుభద్ర ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగు భాష దినోత్సవం వేడుకలు జరిగాయి. హెచ్ఎం రామకృష్ణ, ఇన్‌చార్జ్ హెచ్ఎం కె.వీర భద్రరావు ఆధ్వర్యంలో మొదట గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి అదే విధంగా జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలంకృతులు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో తెలుగు భాష దినోత్సవం యొక్క ప్రాధాన్యతను తెలుగు ఉపాధ్యాయులు వివరించారు. మొదట్లో గ్రాంధికంగా ఉండి తెలుగు సాహిత్యం, గ్రంథాలు పండితులకు మాత్రమే అందుబాటులో ఉండేవి. దీనిని గమనించిన గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాషను పామరుల వరకు తీసుకు వెళ్లడానికి వ్యవహారిక భాష ఉద్యమం ప్రారంభించి తెలుగు ప్రాభవానికి విశేషంగా కృసి సల్పినందుకు అతని జయంతిని తెలుగు భాష దినోత్సవంగా మన రాష్ట్రంలో జరుపుకుంటున్నామని వివరించారు. ఈ సందర్భంగా బోరుభద్రలో తెలుగుభాష గొప్పతనం వివరిస్తూ విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. శతక పద్యాలు, తెలుగుపాటల పోటీ, వక్తృత్వము, వ్యాసరచనలలో విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిడుగు రామ్మూర్తికి ఘనంగా నివాళులు



కోటబొమ్మాళి, ఆగస్టు 29 ప్రభాతవార్త :

మండలంలో గల దంత ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవ వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి ఎల్.వి.ప్రతాప్, ప్రధానోపాధ్యాయులు గొండు నారాయణరావులు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి అదే విధంగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు భాష దినోత్సవం ప్రాధాన్యతను తెలుగు ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శతక పద్యాలు, తెలుగు పాటల పోటీ, వక్తృత్వం, వ్యాసరచనలలో విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయ కర్త పూడి జనార్ధనరావు, ఉపాధ్యాయులు ఆనందరావు, మన్మథరావు, నిర్మల, రామారావు, వేణుగోపాలరావు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో తెలుగుభాష, క్రీడా దినోత్సవ వేడుకలు







పాతపట్నం, ఆగస్టు 29 ప్రభాతవార్త :

పాతపట్నం గ్రామంలో స్థానిక ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవంలను ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా తెలుగు తల్లి, గిడుగు రామమూర్తి పంతులు, మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు ప్రిన్సిపాల్ కె.విరత్న కుమారి, ఉపాధ్యాయులు పుష్పాలంకరణ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ రత్న కుమారి మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనం, క్రీడల యొక్క ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే క్రీడా దినోత్సవం సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు లోకేష్ పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మన మాతృభాష తెలుగు భాష చాలా గొప్పదని అది దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణ దేవరాయులు పలుకులను గుర్తు చేసుకున్నారు. వ్యాయామం, క్రీడలు జీవితంలో ఒక భాగమని ప్రతి ఒక్కరికీ శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, నిలకడగా ఉండాలంటే ఖచ్చితంగా ప్రతి విద్యార్థి క్రీడలను కూడా తమ దైనందిన జీవితంలో ఒక భాగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు బి.మురళి వందన గీతంతో ముగించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్పోర్ట్స్‌డే ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.హేమసుందరరావు, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.హేమసుందరరావు, తెలుగు అధ్యాపకులు ఎస్.కృష్ణారావు, ఇతర అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో బయటపడిన అక్రమాలు

### - టెక్నికల్ అసిస్టెంట్ సస్పెండ్ - ఉపాధి ఏపీఓకు షోకాజ్ నోటీసు

వీరఘట్టం, ఆగస్టు 29 ప్రభాతవార్త :

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నీటి యాజమాన్య ప్రాజెక్టు డైరెక్టర్ రామచంద్రరావు ఆధ్వర్యంలో సామాజిక ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 1-4-2023 నుంచి 31-03-2024 వరకు 825 రకాల వివిధ ఉపాధి పనులకు సంబంధించి వేతన రూపంలో కూలీలకు రూ.16.99 కోట్ల పైచిలుకు వేతనాలు చెల్లించడం జరిగిందని, మెటీరియల్ కింద రూ.19.4 లక్షలు పైచిలుకు బిల్లును చెల్లించినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ 31 పనులకు సంబంధించి రూ.కోటి 93 లక్షలు, మెటీరియల్ కింద 45 వేల రూపాయలు చెల్లించినట్లు తెలిపారు. ఐటీడీఏ 13 పనులకు సంబంధించి రూ.కోటి 79 లక్షలు, ఎస్ఎస్ఏ సంబంధించి రెండు పనులకు రూ.1,52,000 ఆర్‌డబ్ల్యుఎస్ నాలుగు పనులకు సంబంధించి రూ.34 లక్షలు చెల్లించినట్లు ఆయన తెలిపారు. మొత్తం 875 పనులకు సంబంధించి వివిధ రూపాల్లో రూ.21 కోట్ల 28లక్షలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. పింఛన్లుకు సంబంధించి జనవరి నుంచి జూన్ వరకు పది వేల 109 మందికి గాను చనిపోయిన వారి బ్యాంకు ఖాతాకు రూ.1,14,000 జమ చేయడం గుర్తించమన్నారు. మండలంలోని 46 మంది డప్పు కళాకారులకు రూ.8లక్షల 25వేలు చెల్లించడం జరిగిందని వీరికి ఏ విధమైన గుర్తింపు కార్డులు లేవని తెలిపారు. మండలంలోని 20 మంది ఒంటరి మహిళలకు సంబంధించి 60వేల రూపాయల వరకు చెల్లించడం జరిగిందని వీరికి కూడా ఏ విధమైన గుర్తింపు కార్డులు లేవు పైగా భర్తలు, పిల్లలు ఉన్నారని తెలిపారు. అలాగే 24 మంది భర్తలు ఉన్నప్పటికీ లేనట్టుగా ధృవీకరించి రూ.72వేలు చెల్లించినట్లు తెలిపారు. 9 మంది చర్మకారులకు రూ.25వేల రూపాయలు చెల్లించడం జరిగిందని వీరికి ఏ విధమైన ధృవపత్రాలు లేవని తెలిపారు.

## ఈనెల ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ



ఆముదాలవలస, ఆగస్టు 29 ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రతినెలా అవ్వాతాతలకు ఒకటవ తేదీన అందిస్తున్న సామాజిక భద్రత పెన్షన్లను ఈ నెల 31వ తేదీ శనివారం పంపిణీ చేయడానికి నిర్ణయం తీసుకుని ఆదేశించినందున గ్రామాల్లో పెన్షన్‌దారులందరూ మీ పెన్షన్ పొందడానికి 31వ తేదీ శనివారం ఉదయం సిద్ధంగా ఉండాలని వెలుగు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఏపీఎం పైడి కూర్మారావు తెలిపారు. ఈ ముందు రోజు పెన్షన్ పంపిణీ జరగబోతుందని పెన్షన్ దారులందరికీ తెలియపర్చాలని సూచించారు. తాత్కాలికంగా చిన్నచిన్న పనుల మీద బంధువుల ఇంటికి, వైద్య సౌకర్యం నిమిత్తం సమీప పట్టణాలకు వలస వెళ్లిన వారందరికీ ఫోన్ ద్వారా ముందుగానే తెలియపర్చి 31వ తేదీ ఉదయాన్నే పెన్షన్ పొందేటట్లు చేయాలని వివరించారు. శనివారం శతశాతం పెన్షన్ పంపిణీకి అన్ని గ్రామాల్లో వెలుగు సిబ్బంది, గ్రామ సంఘం ప్రతినిధులు పెన్షన్ పంపిణీ అధికారులకు సహకరించాలని సూచించారు.

## దంతలో రెండు రోజులుగా కొనసాగుతున్న పింఛన్ల దర్యాప్తు

కోటబొమ్మాళి, ఆగస్టు 29 ప్రభాతవార్త :

ఇటీవల స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఉపాధిహామీ సామాజిక తనిఖీలకు సంబంధించిన ప్రజావేదికలో 320 పింఛన్లుకు గాను 72 వికలాంగ ఫింఛన్లు ఉన్నట్లు సంబంధిత జాబితాలో ఉందన్నారు. అయితే బుధవారం నిర్వహించిన దర్యాప్తులో కేవలం 22 మంది లబ్ధిదారులు మాత్రమే హాజరు కాగా మిగిలిన వారు హాజరు కాలేదు. గురువారం మళ్లీ వైద్య బృందంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్‌కుమార్ జిల్లా సదరన్ వైద్య బృందంతో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు డిసిహెచ్ఎస్, అసిస్టెంట్ డైరెక్టర్ డిజేబుల్ వెల్ఫేర్ కవిత, స్థానిక ఎంపీడీఓ కుప్పిలి ఫణీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

30-8pg10exHMNWJQEVT.qxd:30-8pg10exHMNWJQEVT.qxd 1/1/02 7:25 AM Page 1



## ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్ టోర్నీలో.. తొలి రౌండ్‌లోనే భారత్ షట్లర్ల ఓటమి

**ఢిల్లీ:** కొరియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో భాతర్ షట్లర్ల పోరాటం ముగిసింది. బరిలోకి దిగిన యువ షట్లర్లు అస్మిత చాలిహా, మాళవిక, ఆకర్షి కశ్యప్ తొలి రౌండ్‌లోనే పరాజయం పాలయ్యారు. సియోల్‌లో జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో ప్రపంచ 53వ ర్యాంకర్ భారత్‌కు చెందిన అస్మిత 8-21, 23-21తో 17 ర్యాంకర్ థాయ్‌లాండ్‌కు చెందిన పోన్‌పానీ చొచువాంగ్ చేతిలో ఓటమి చవిచూసింది. మరో మ్యాచ్‌లో ప్రపంచ 41వ ర్యాంకర్ భారత్ షట్లర్ మాళవిక 21-18, 15-21, 17-21తో ప్రపంచ 18వ ర్యాంకర్ డెన్మార్క్‌కు చెందిన లిన్ హోజ్‌మార్క్ చేతిలో పరాజయం చెందింది. ఇక మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్ ద్వయం అయుశ్ రాజ్ గుప్తా-శ్రుతి 7-21, 12-21తో కొరియాకు చెందిన కోసంగ్ హ్యాన్-ఇయోమ్ హ్యువోన్ జోడీ చేతిలో ఓడింది.

## టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకిగ్స్ టాప్ 10లో.. భారత్ నుండి 3 స్టార్ ప్లేయర్స్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టెస్టు బ్యాటింగ్ ర్యాకింగ్స్ విడుదలయ్యాయి. టాప్-10లో భారత్ నుండి ముగ్గురు స్టార్ ఆటగాళ్లకు స్థానం దక్కింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ గతంలో ఉన్న దాని కంటే ఒక స్థానం తగ్గి 751 రేటింగ్ పాయింట్లతో 6వ ర్యాంక్‌కు పడిపోయాడు. ఇక యశస్వి జైస్వాల్ గతం కంటే ఒక స్థానం మెరుగుపరచుకుని 740 రేటింగ్ పాయింట్లతో 7వ ర్యాంక్‌లోకి ఎగబాకాడు. కాగా విరాట్ కోహ్లీ రెండు స్థానాలు పురోగతి సాధించి 737 రేటింగ్ పాయింట్లతో తన టాప్ ర్యాంక్‌ను నిలబెట్టుకోగా, న్యూజిలాంట్‌కు చెందిన విలియమ్సన్ 859 రేటింగ్ పాయింట్లతో రెండో ర్యాంక్‌లోను, న్యూజిలాండ్‌కు చెందిన మిచెల్ 768 రేటింగ్ పాయింట్లతో 3వ ర్యాంక్‌లో ఉన్నాడు. కాగా ఇంగ్లండ్‌కు చెందిన మ్యారీ బ్రూక్ 3 స్థానాలు ఎగబాకి 4వ ర్యాంక్‌ను అందుకున్నాడు. పాకిస్తాన్ బ్యాటర్ బాబర్ అజమ్ 6 స్థానాలు పడిపోయి 9వ ర్యాంక్‌లోకి దిగిపోయాడు. టెస్టు బౌలింగ్ ర్యాకింగ్స్‌లో భారత్ స్పిన్నర్ అశివన్ 870 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఆస్ట్రేలియాకు చెందిన హాజల్ వుడ్, భారత్‌కు చెందిన బుమ్రా ఇరువురూ 847 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నారు.

## మహిళా రెజ్లర్ల లైంగిక వేధింపుల కేసులో.. బ్రిజ్ భూషణ్‌కు ఢిల్లీ హైకోర్టులో దక్కని ఊరట

ఢిల్లీ: రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరట దక్క లేదు. అతనిపై నమోదు అయిన కేసును కొట్టివేసేందుకు కోర్టు నిరాకరించింది. ఆరుగురు మహిళా రెజర్లు బ్రిజ్‌పై లైంగిక వేధింపుల ఫిర్యాదుపై కోర్టులో గురువారం విచారణ జరిగింది. కేసును ఎందుకు కొట్టి వేయాలన్న అంశంపై షార్ట్ నోట్ ఇవ్వాలని సింగ్ తరపున లాయర్‌ను ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. కాగా మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించినట్లు బ్రిజ్‌భూషణ్‌పై ఆరోపణల నేపథ్యంలో కేసులు ఉన్నాయి. ఈ కేసులను సవాల్‌చేస్తూ ఆయనకోర్టును ఆశ్రయించారు. దీనిపై జరిగిన విచారణలో బ్రిజ్ పై నమోదుఅయిన కేసును కొట్టివేయలేమని ఢిల్లీ హైకోర్టు జస్టిస్ నీనాబన్సల్ కృష్ణ స్పష్టం చేశారు.

## పారాలింపిక్స్‌లో తొలి రోజే భారత్‌కు నిరాశ

**ఢిల్లీ:** పారిస్ వేదికగా జరుగుతున్న పారాలింపిక్స్ తొలి రోజునే భారత్‌కు నిరాశ ఎదురైంది. బ్యాడ్మింటన్, తైక్వాండోలో భారత్ స్టార్లు ఓటమి పాలయ్యారు. తైక్వాండోలో పతకం గెలుస్తుందనుకున్న అరుణ తన్వర్ గాయంతో వెనుదిరిగింది. మహిళల 44-45 కిలోల విభాగంలో పోటీ పడిన అరుణ 16వ రౌండ్‌లోనే నిష్క్రమించింది. గురువారం జరిగిన తైక్వాండో 16వ రౌండ్‌లో అరుణ అత్యుత్తమ ఆటను కనపరచ లేకపోయింది. టర్కీకి చెందిన సురిచన్ ఎకిన్స్కి చేతిలో ఆమె 0-19తో ఘోరంగా ఓటమి పాలైంది. 5 నిముషాల పాటు సాగిన రౌండ్‌లో అరుణ తన ప్రత్యర్థికి ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. ఇదేఅదనుగా డిఫెన్స్‌లో అరుణబలహీనతను సొమ్ముచేసుకున్న సురిచన్‌తొమ్మిది సార్లు బాది కిక్స్‌తో కీలక పాయింట్లు సాధించింది. ఇక పారా షట్లర్ మన్‌దీప్ కౌర్ బాడ్మింటన్ తొలి రౌండ్‌లోనే చేతులెత్తేసింది. ఎన్నో అంచనాలతో పారిస్ వచ్చిన మన్‌దీప్ కౌర్ రెండో సీడ్, నైజీరియా ప్లేయర్ మరియమ్ ఎనియోల బొలాజీ చేతిలో ఓడింది. తొలి సెట్‌ను 8-21 భారీ తేడాతో చేజార్చుకున్న మన్‌దీప్, రెండో సెట్‌లో అసమానంగా పోరాడింది. కానీ వరల్డ్ నెంబర్ 2 బొలాజీ ధాటికి నిలువలేక చివరకు 8-21, 14-21తో మన్‌దీప్ పోరాడి ఓటమి చెందింది.

# వరల్డ్ కప్‌లో రాయల్ ఛాలెంజర్స్

## మహిళా టీమ్‌లో ఐదుగురికి ఛాన్స్

## టి20 టీమిండియాలో యువ సెన్సేషన్




**ఢిల్లీ:** గత కొంత కాలంగా అంతర్జాతీయ స్థాయిలో నిలకడగా రాణిస్తున్న భారత్ మహిళల క్రికెట్ జట్టు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టోర్నీల్లో మాత్రం స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతోంది. మెగా టోర్నీల్లో మంచి ఆరంభాలు లభించినా, చివరి దశకు వచ్చే సరికి ఒత్తిడిని తట్టులేక రిక్తహస్తాలతో వెనుదిరుగుతోంది. ఆ అడ్డంకిని అధిగమించి ముందడుగు వేసి ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించేందుకు భారత్ మహిళా జట్టును ప్రక్షాళన చేసి మరింత పటిష్టంగా తీర్చి దిద్దేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్టర్లు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే అక్టోబరు 3 నుండి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో జరగనున్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్-2024లో పాల్గొన్న భారత్ జట్టును ఎంపిక చేసింది. ఈ టీమ్‌లో మరోసారి హర్మన్‌న్ ప్రీత్ కౌర్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనుంది. ఈ భారత్ మహిళా జట్టు ఎంపికలో సెలక్టర్లు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకే అత్యధి ప్రాధాన్యత కల్పించారు. ఈ ఫ్రాంచైజీలోని 5 గురు ఆటగాళ్లను టీ 20 ప్రపంచ కప్‌కు ఎంపిక చేయడం విశేషం. ఈ టీమ్‌లో వైస్ కెప్టెన్‌గా ఎంపికైన స్మృతి మంధాన మహిళల ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తోంది. ఈ ఫ్రాంచైజీ తరపున ఇప్పటి వరకూ 18 మ్యాచ్‌లు ఆడింది. బ్యాటింగ్‌లో మంధాన 449 పరుగులు చేసింది. ఇందులో 2 అర్థ సెంచరీలు కూడా ఉన్నాయి. ఆమె కెప్టెన్సీలో రాయల్ ఛాలెంజర్స్ మహిళల ప్రీమియర్ లీగ్ టైటిట్‌ను గెలుచుకుంది. ఇప్పుడు ప్రపంచ కప్‌లో తన సత్తా చూపించేందుకు స్మృతి సిద్ధమైంది. అలాగే వరల్డ్ కప్‌కు వికెట్ కీపర్‌గా ఎంపిక చేసిన రిచా ఘోష్ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తరపున ఆడుతోంది.

ఉమెన్ ప్రీమియర్ లీగ్-2024లో రాయల్ ఛాలెంజర్స్ జట్టులో ఆమె పలు అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడింది. రిచా ఈ ఫ్రాంచైజీ తరపున ఇప్పటి వరకూ 18 మ్యాచ్‌లు ఆడింది. వాటిలో ఆమె 395 పరుగులు చేసింది.

మరో రాయల్ ఛాలెంజర్స్ ప్లేయర్ శ్రేయాంక పాటిల్ ప్రపంచ కప్ టీమ్‌లోకి తీసుకున్నారు. శ్రేయాంక అద్భుతమైన బౌలర్‌గా పేరుంది. మహిళల ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ తరపున ఆమె ఇప్పటి వరకూ 15 మ్యాచ్‌లు ఆడింది.

ఇందులో బౌలింగ్ చేస్తూ 19 వికెట్లు పడగొట్టింది. రాయల్ ఛాలెంజర్స్ తరపున ఆడుతున్న ఇంకో ఫాస్ట్ బౌలర్ రేణుకా సింగ్ కూడా టీ20 వరల్డ్ కప్‌లో స్థానం దక్కించుకుంది. ఇప్పటి వరకూ ఈ ఫ్రాంచైజీ తరపున 16 మ్యాచ్‌ల్లో పాల్గొంది. తన బౌలింగ్‌లో రేణుక 3 వికెట్లు పడగొట్టింది. ఇక ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఆశా శోభన రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు నుండి ఆడుతోంది. మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఆమె ఇప్పటి వరకూ 15 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో ఆశా బౌలింగ్‌లో 17 వికెట్లు పడగొట్టింది. ఇప్పుడు ఆమెను టీ20 ప్రపంచ కప్ కోసం భారత్ మహిళల జట్టులో ఎంపిక చేశారు.

# బుచ్చిబాబు టోర్నీలో నిరాశపరచిన భారత్ స్టార్స్

## తొలి ఇన్నింగ్స్‌లో 141 పరుగులకే ముంబై పరిమితం




**ఢిల్లీ:** బుచ్చిబాబు టోర్నీలో టీమిండియా స్టార్లు శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్ తీవ్ర నిరాశపరిచారు. తమిళనాడు క్రికెట్ అసోసియేషన్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబైకి ప్రాతినిధ్యం వహించిన ఈ ఇద్దరు బ్యాటర్లు తక్కువ స్కోర్లకే ఔటయ్యారు. ముంబై ఇన్నింగ్స్‌లో 3 బంతుల్లో 2 పరుగులు చేసి ఘోరంగా వైఫల్యం చెందిన శ్రేయస్ తమిళనాడు బౌలర్ సాయి కిశోర్ చేతిలో ఔట్ కాగా, సూర్యకుమార్ యాదవ్ 38 బంతుల్లో 3 ఫక్షర్లు, ఒక సిక్సర్ సాయంతో 30 పరుగులు చేసి అజిత్ రామ్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ఫలితంగా ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసింది. దివ్యాన్ష్ సక్సెనా 61 పరుగులతో హాఫ్ సెంచరీతో రాణించి నాటౌట్‌గా నిలవగా, మిగిలిన బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. అంతకు ముందు తమిళనాడు 117.3 ఓవర్లలో 379 పరుగులకు ఆలౌట్ అయింది. ప్రదోష్ 65 పరుగులు, ఇంద్రజిత్ 61 పరుగులు, భూపతి 82 పరుగులు చేయగా, ముంబై బౌలర్ హిమాన్షు 81 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. కాగా బుచ్చిబాబు టోర్నీలో సత్తా చాటి బంగ్లాదేశ్ సిరీస్‌కు ముందు బారత్ సెలక్టర్లను ఆకర్షించాలని శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్ అనుకున్నారు. అయితే వారి ఆశలు అడియాశలయ్యాయి. సాయి కిషోర్, అజిత్ రామ్ వారి ఆశలపై నీళ్లు చల్లారు. వీరిద్దరూ మిగిలిన టీమిండియా ఆటగాళ్లతో కలిసి సెప్టెంబరు నెలలో జరిగే దులీప్ ట్రోఫీలో మరోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ టోర్నీలో రాణిస్తే బంగ్లాదేశ్‌తో సిరీస్‌కు టీమిండియాలో చోటు దక్కడం దాదాపుగా ఖయమనే చెప్పాలి. అయితేఈ టోర్నీలో సత్తా చాటడం అంత ఈజీ కాదు. జాతీయ జట్టుకు ఆడిన ఆటగాళ్ల అంతా ఈ టోర్నీలో పాల్గొంటున్నారు. దీంతో ఇక్కడ పరుగులు సాధించడం కష్టమవుతుంది. వచ్చే నాలుగు నెలల్లో భారత్ 10 టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుండటంతో శ్రేయస్, సూర్యకుమార్ లాంటి చాలా మంది క్రికెటర్లు రెడ్ బాల్ క్రికెట్‌పై దృష్టి పెట్టారు. టీమిండియా చోటే లక్ష్యంగా వీరంతా పావులు కదుపుతుండటం గమనార్హం.

# అంబానీని దాటేసిన అదానీ

## హురూన్ జాబితాలో నంబర్‌వన్ స్థానంలో గౌతమ్ అదానీ



**ముంబయి, ఆగస్టు 29:** ఆదానిగ్రూప్ ఛైర్మన్ గౌతమ్ ఆదాని భారత అపరకుబేరుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేష్ అంబానీని దాటేసి తొలిస్థానం దక్కించుకున్నారు. ఈ మేరకు హురూన్ ఇండియా రిచ్‌లిస్ట్‌ను వెలువరించింది. గత ఐదేళ్లుగా దేశంలో బిలియనీర్లు పెరుగుతున్నారని నివేదిక పేర్కొంది. దేశంలో మొత్తం 334 మంది బిలియనీర్లు ఉన్నారని, ఏడాదిలో 29శాతం పెరుగుదల నమోదయిందని తెలిపింది. అదే సమయంలో చైనాలో వీరి సంఖ్య 25శాతం మేర తగ్గిందని పేర్కొంది. జులై 31నాటి గణాంకాలను ఆధారంగాచేసుకుని ఈ నివేదికను రూపొందించింది. హురూన్ ఇండియా వెల్లడించిన జాబితాలో 11.61 లక్షలకోట్ల సంపదతో ఆదాని అగ్రస్థానంలో నిలిచారు. గత ఏడాదిలో ఆయన సంపద ఏకంగా 95శాతంపెరిగినట్లు తేలింది. రూ.10.14 లక్షలకోట్లతో అంబాని రెండోస్థానంలో నిలిచారు. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ అధినేత శివనాడార్ ఆయన కుటుంబం రూ.3.14 లక్షలకోట్లతో మూడోస్థానంలోఎ నిలిచింది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ అధినేత సైరస్ పూనావాలా సన ఫార్మా అధినేత దిలీప్ సంఘ్వీ నాలుగైదు స్థానాలు దక్కించుకున్నారు. కుమార మంగళం బిర్లా, గోపిచంద్‌హిందూజా, రాధాకృష్ణ దమాని, అజీమ్‌ప్రేమ్‌జీ, నీరజ్ బజాజ్ టాప్‌పది జాబితాల్లో నిలిచారు. బాలివుడ్ నటుడు షారూక్‌ఖాన్ 7300 కోట్లతో ఈజాబితాలో చేరారు. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ వాటాలు, సొంత ప్రొడక్షన్ రెడ్‌చిల్లీస్‌తో కీలకభూమిక పోషించాయని నివేదిక తెలిపింది. సినీప్రముఖుల విషయంలో జుహీ చావ్లా హృతిక్‌రోషన్ అమితాబ్ కరణ్‌జోహార్ టాప్-5లో నిలిచారు. 21 ఏళ్లకైవల్య వోహ్రా అతిపిన్న వయసులో బిలియనీర్ హోదాతో జాబితాలోనిలిచాడు. మరో సహ వనయవస్థాపకుడు అదిత్‌పలిచా 22 ఏళ్లకే హురూన్‌జాబితాలో నిలిచారు.




# స్వల్ప లాభాలతోనే ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, ఆగస్టు 29:** ఈక్విటీ మార్కెట్లు వారాంతానికి వచ్చేసరికి స్వల్పలాభాలతోనే ముగిసాయి. ట్రేడింగ్ అనిశ్చితంగా సాగింది. ఆగస్టునెల ఎఫ్అండ్ఓ సిరీస్ కాలపరిమితి ముగింపు కూడా మార్కెట్లపై ప్రభావంచూపింది. నిఫ్టీ 25,150 మార్క్‌వద్ద స్థిరపడగా చివరి నిమిషంలో 24,998.50 వద్ద ముగిసాయి. ఆయిల్ అండ్ గ్యాస్, ఎఫ్ఎంసిజి, ఆటో షేర్లు దూకుడుగా సాగితే మెటల్ ఫార్మా, మీడియా స్టాక్స్‌మాత్రం క్షీణించాయి. ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 349.05 పాయింట్లుపెరిగి 82,134.61 పాయింట్లవద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచీ 99.60 పాయింట్లు పెరిగి 25,151.95 పాయింట్లు వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ నిఫ్టీలు ఇంట్రాడేలో ఆల్‌టైమ్ రికార్డుస్థాయికి వెళ్లాయి. ఇక బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.27శాతం క్షీణిస్తే స్మాల్‌క్యాప్ సూచీ కూడా 0.72శాతం క్షీణించింది. మారెనకట్లపరంగా బిఎస్ఇలో 1435 షేర్లు పెరిగాయి. 2510 షేర్లు క్షీణించాయి. 102 కంపెనీల షేర్లు స్థిరంగా కొనసాగాయి. ఇక ఐపిఒలపరంగాచూస్తే ఎకోస్ ఇండియా కంపెనీకి 10,59,37,172 బిడ్లు దాఖలయ్యాయి. 8.41 రెట్లు అధికంగా కొనుగోళ్లు జరిగినట్లు కంపెనీ ప్రకటించింది. ప్రీమియర్ ఎనర్జిస్ షేర్లుకూడా 2,83,98,21,798 బిడ్లు దాఖలయ్యాయి. ఊహించినదానికంటే63.61 రెట్లు దాఖలు కావడంతో కంపెనీకి రెట్టింపు రాబడులు వచ్చే అవకాశం ఉంది. ఇక నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్‌సూచీ 0.94శాతం, పెరిగింది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌షేర్లు 1.43శాతంగా ఉన్నాయి. టిసిఎస్ కంపెనీ షేర్లు 0.10శాతం దిగజారాయి. ప్రాక్టర్ అండ్‌గ్యాంబుల్ హైజీన్ అండ్ హెల్త్‌కేర్ సంస్థలు 2.42శాతం క్షీణించాయి. కంపెని నికరలాభాలు 81.06 కోట్లుగా నమోదుకావడమే ఇందుకు కీలకం. ఇక పేటిఎం షేర్లు 3.08శాతం ర్యాలీ తీసాయి. జిల్లెట్ ఇండియా కూడా 0.24శాతంపెరిగింది. కంపెనీ నికరలాభం 115.97 కోట్లుగా అంచనావేసింది. అలాగే సొనాటా సాఫ్ట్‌వేర్ కూడా 5.61శాతం పెరిగాయి. ఇక యూరోపియన్ మార్కెట్లపరంగా లాభాల్లోనే నడిచాయి. ఎన్విడా ఆర్థికఫలితాలు ఊతం ఇచ్చాయి. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా నడిచాయి. ఇన్వెస్టర్లు అమెరికా నిరుద్యోగ గణాంకాలు, ద్రవ్యోల్బణ గణాంకాలపై ఎక్కువ దృష్టిపెట్టారు. జర్మనీ, స్పెయిన్‌లలో కూడా ద్రవ్యోల్బణ గణాంకాలుపైనే దృష్టిపెంచారు. అలాగే ఫెడ్ రిజర్వు కూడా చెప్పుకోదగిన విధంగా రేట్ కట్ ఉండవచ్చన్న అంచనాలు ఇన్వెస్టర్లను అప్రమత్తంగా వ్యవహరించేటట్లుచేసాయి. డౌజోన్స్ పారిశ్రామిక సగటు 244 పాయింట్లు పెరిగింది. నాస్‌డాక్ కాంపోజిట్ 1.12శాతం క్షీణించగా ఎస్అండ్‌పి 500 , డౌజోన్స్ పారిశ్రామిక సగటు కూడా స్వల్ప నష్టాల్లోనే ముగిసాయి. ఎన్విడియాస్ కంపెనీల షేర్లు8.5శాతం క్షీణించాయి. ఇదే ప్రభావం అన్ని మార్కెట్లపైనా చూపించింది.



## లక్షకోట్ల డాలర్ల టర్నోవర్ దాటేసిన వారెన్ బఫెట్

**వాషింగ్టన్, ఆగస్టు 29:** బిలియనీర్ వారెన్ బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్‌వే కంపెనీ రికార్డు సృష్టించింది. ఈ సంస్థమార్కెట్ విలువ బుధవారం ఒక లక్షకోట్ల డాలర్లను దాటేసింది. అమెరికాలో ఈమార్క్‌ను ఇప్పటివరకూ కేవలం టెక్ జెయింట్‌లు మాత్రమే దాటాయి. తాజాగా తొలిసారి ఒక ఇన్వెస్ట్‌మెంట్‌కంపెనీ ఈ మైలురాయిని అందుకోవడం విశేషం. బుధవారం న్యూయార్క్ స్టాక్ ఎక్ఛేంజిలో షేరుధర 3.96 డాలర్లుపెరిగి 464.59 డాలర్లకుచేరింది. అమెరికాలో ఇప్పటికే ట్రిలియన్‌డాలర్లు దాటిన కంపెనీల జాబితాలో యాపిల్, ఎన్‌వీడియా,మైక్రోసాఫ్ట్, ఆల్ఫాబెట్, అమెజాన్ మెటా వంటి టెక్ దిగ్గజాలున్నాయి. ఈ ఏడాది బెర్క్‌షైర్ హాత్‌వేలో వేగంగా వృద్ధిచెందింది. 2024లోనే 30శాతానికి షేరు విలువలు పెరిగాయి. ఇన్వెస్టర్ వారెన్ బఫెట్ సంస్థను వృద్ధిచేయడంలో కొన్ని దశాబ్దాలు శ్రమించాడు. తొలుత వస్త్రతయారీ పరిశ్రమగా ప్రారంభించి విభిన్నరంగాల్లోకి విస్తరించింది. 1965నుంచి ఏటా 20శాతం వృద్ధినమోదుచేసింది. ఎఉస్అండ్‌పి 500 రాబడితో పోలిస్తే ఈ సంస్థ రాబడి రెట్టింపు ఉంటుందని మార్కెట్ వర్గాలు చెపుతున్నాయి. సంస్థ నగదు నిల్వలు కూడా రెండో ద్వైమాసికానికి 276 బిలియన్ డాలర్లుగా ఉంది. యాపిల్‌లో స్టాక్‌ను విక్రయించడంవల్ల ఈ ఏడాది పెద్దమొత్తంలో నగదు రిజర్వులు సమకూర్చుకుంది.

## జియో క్లౌడ్‌స్టోరేజి సేవలు షురూ

### వెల్‌కమ్ ఆఫర్ 100 జిబి ఫ్రీ




**ముంబయి, ఆగస్టు 29:** జియో యూజర్లకు రిలయన్స్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ ఏడాది దీపావళినుంచి ఎఐక్లౌడ్ స్టోరేజి సేవలుప్రారంభిస్తున్నది. వెల్‌కమ్ ఆఫర్‌కింద జియో యూజర్లకు 100 జిబి ఉచిత స్టోరేజిని అందించనుంది. ఈ మేరకు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబాని కంపెనీ ఏజిఎంలో దీనిపై కీలకప్రకటన చేసారు. 47వ సాధారణ సమావేశం సందర్భంగా 35 లక్షలమంది వాటాదారులనుద్దేశించి ముకేష్ ప్రసంగించారు. డిజిటల్‌క ంటెంట్‌ను జియో యూజర్లుభద్రంగా దాచుకునేలా జియో క్లౌడ్‌స్టోరేజిని తెస్తున్నామన్నారు.100 జిబికంటే ఎక్కువ కావాలనుకునేవారికి అందుబాటుధరల్లోనే ఇస్తామని ఎఐ కొందరికిమాత్రమే అందే లగ్జరీగా మిగిలిపోకుండా చర్యలు తీసుకుంటామని, ఎఐసేవలు అందరికీ అందుబాటులోకి రావాలనిముకేష్ అంబాని అన్నారు. అలాగే కస్టమర్ల అవసరాలకోసం జియో ప్లాట్‌ఫామ్‌లో జియోబ్రెయిన్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. విద్య ఆసుపత్రి వ్యాపారం వ్యవసాయరంగాల్లో ఈసేవలుంటాయన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద డేటా మార్కెట్‌గా భారత్ నిలిచిందని అంబాని అన్నారు. మొత్తం 49 కోట్ల కస్టమర్లు ఉన్నారని నెలకు సగటున 30 జిబి డేటాను వాడుతున్నట్లు తెలిపారు. ప్రపంచ మొబైల్‌ట్రాఫిక్‌లో జియోవాటా 8శాతంగా ఉందన్నారు. 5జ4, 6జి టెక్నాలజీలో 350 పేటెంట్లను ఫైల్‌చేసినట్లు తెలిపారు.

# డాలర్ వర్సెస్ రూపాయి 83.87



**న్యూఢిల్లీ,ఆగస్టు 29:** డాలరుతో రూపాయి మారకం విలువలు 83.87రూపాయలుగా చెలామణి అయ్యాయి. అంతకుముందు ముగింపు కంటే 10 పైసలు గరిష్టంగా నిలిచాయి. బుధవారం రూపాయి నాలుగు పైలు క్షీణించి 83.97గా నిలిచింది. రూపాయి మారకం ట్రేడిగ్‌లో 84 వరకూ వెళ్లింది. ఆ తర్వాత 83.75వద్దకు వచ్చింది. సానుకూల ట్రేడింగ్‌లో డాలరుకు రూపాయి 84 నుంచి 83.70 ఆమధ్యలో నడుస్తున్నదని ఎల్‌కేపి సెక్యూరిటీస్ వైస్‌ప్రెసిడెంట్ జతీన్ త్రివేది పేర్కొన్నారు. డాలరుసూచీలో ఆరు కరెన్సీలత మారకం విలువల్లో 0.11శాతం పెరిగింది. ఇదిలా ఉంటే బ్రెంట్‌ముడిచమురు గ్లోబల్ బెంచ్‌మార్క్‌లో 0.34శాతం క్షీణించి బ్యారెల్‌కు 78.38గా నడిచింది. దేశీయ ఈక్విటీ మార్కెట్‌పరంగాచూస్తే సెన్సెక్స్ 349.05 పాయింట్లుపెరిగితే నిఫ్టీ 99.60 పాయింట్లుపెరిగింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు అమ్మకాలకే మొగ్గుచూపించారు. 1347.53 కోట్ల విలువైనషేర్లను విక్రయించినట్లు మార్కెట్ నియంత్రణ సంస్థ డేటాను బట్టి తెలుస్తోంది.

## వొడాఫోన్ ఐడియాకు జిఎస్టీ నోటీసులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** వొడాఫోన్ ఐడియా కంపెనీ 15.19 కోట్లరూపాయలు జిఎస్టీని చెల్లించాలని పాట్నాలోని జిఎస్టీ కార్యాలయం ప్రకటించింది. 1.51 కోట్ల జరిమానాతోపాటు మొత్తం 15.10 కోట్ల రూపాయలు చెల్లించాలని ఆదేశాలు జారీచేసింది. కంపెనీ నిబంధనలకు విరుద్ధంగా ఇన్‌పుట్‌ట్యాక్స్‌క్రెడిట్‌ను వినియోగించుకుందని కానీ ఐటిసికి అర్హత లేదని 2020, 2021 ఆర్థికసంవత్సరాల్లో ఐటిసి వినియోగించుకున్నట్లు స్టాక్ ఎక్ఛేంజిలకు నివేదిక ఇచ్చింది. అయితే కంపెనీ మాత్రం ఈ ఉత్తర్వులతో ఏకీభవించడంలేదని చట్టపరమైన న్యాయపరంగా ముందుకువెళతామని ప్రకటించింది. సిజిఎస్‌టి జాయింట్‌కమిషనర్ ఉత్తర్వులప్రకారం సిజిఎస్‌టి చట్టంప్రకారం రూ.15,19,20,351 జరిమానా రూ.1,51,92,035లతో సహా చెల్లించాలని నోటీసులు ఇచ్చింది. కంపెనీ ఈనెల 28వ తేదీనే నోటీసు అందుకుంది. అనర్హత ఉన్నప్పటికీ ఐటిసి క్రెడిట్‌ను పొందిందని సిజిఎస్‌టి జాయింట్‌కమిషనర్‌పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.